ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 24.05.2027 | సంపుటి :12 సంచిక : 304 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## కొనసాగుతున్న వడ్డింపులు

వరుసగా మూడోసారి పెట్రో ధరల మోత

- పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్‌పై 91 పైసల పెంపు

న్యూఢిల్లీ(జనంసాక్షి):పెట్రోల్ డీజిల్ ధరలు వరుసగా మూడోసారి పెరిగాయి. శనివారం పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ పై కేంద్ర ప్రభుత్వం 91 పైసలు పెంచింది. 10 రోజుల్లో ధరలు పెంచటం ఇది మూడోసారి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు విషయంలో ఆయిల్ కంపెనీలు మిగతా 2లో..

## దేశంలోనే తొలి ఏఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్

ఆవిష్కరించిన సీపీ సజ్జనార్



2లో..

## రూపాయి క్షీణత మా చేతుల్లో లేదు

అనేక అంతర్జాతీయ అంశాలు, మార్కెట్‌లపై ఆధారపడి ఉంటుంది : పీయూష్ గోయల్

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఎక్స్ఛేంజీ రేట్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం ఉండదని వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. రూపాయి విలువ అనేక అంతర్జాతీయ అంశాలు, మార్కెట్‌లపై ఆధారపడి మిగతా 2లో..



## అమానవీయ చర్యలను సహించబోం

పదేళ్ల బాలిక హత్యోదంతంలో స్పందించిన సీఎం విజయ్

చెన్నై(జనంసాక్షి):కోయంబత్తూర్‌లోని దుకాణానికి వెళ్లి అదృశ్యమైన 10 ఏళ్ల బాలిక దారుణ హత్యకు గురైన ఘటన తమిళనాట కలకలం రేపింది. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే కార్తీక్, మోహన్ రాజ్ అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటనను తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి అమానవీయ చర్యలను సమాజం ఎన్నటికీ అంగీకరించబోదన్నారు. ఈ కేసులో త్వరిత మిగతా 9లో..






## ఇకపై జూనియర్ కాలేజీల్లోనూ

# మధ్యాహ్న భోజనం

- గోదావరి పుష్కరాలకు రూ. వెయ్యి కోట్లు
- రెండోవిడతలో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు

- జూన్ 1నుంచి పంపిణీ ప్రారంభం
- నియోజకవర్గానికి 2 వేల చొప్పున కేటాయింపు
- పాత ఇందిరమ్మ ఇళ్ల పూర్తికి నిధులు కేటాయింపు
- కేబినెట్ నిర్ణయాలను వివరించిన మంత్రి పొంగులేటి
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు
- మీడియా సమావేశంలో వివరాలు ప్రకటించిన
- మంత్రులు పొంగులేటి, వాకిటి శ్రీహరి, అడ్లూరి





మంత్రివర్గ సమావేశ నిర్ణయాలను మీడియా సమావేశంలో వెల్లడిస్తున్న మంత్రులు పొంగులేటి, వాకిటి శ్రీహరి, అడ్లూరి

హైదరాబాద్(జనంసాక్షి):వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో.. సంబంధిత పనులకు రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తూ తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని నిర్ణయించింది. అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది. కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరుకు అంగీకారం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ శనివారం భేటీ అయ్యింది. రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలి చర్చించింది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల్లోనూ విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు మిగతా 2లో..

## యాదాద్రిలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు

2లో..



## వడదెబ్బ మృతుల కుటుంబాలకు పరిహారం

### దేశవ్యాప్తంగా భానుడి భగభగలు

- బయటకు రావాలంటేనే బెంబేలు
- తెలంగాణలో మండుటెండలు
- కొత్తగూడెంలో అత్యధికంగా 47 డిగ్రీలు నమోదు

న్యూఢిల్లీ,హైదరాబాద్(జనంసాక్షి): దేశంలో భానుడు తన ఉగ్రరూపం చూపిస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది గంటల నుంచే ఎండలు భగభగ మండుతున్నాయి. జనం ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టాలంటే భయంతో మిగతా 2లో..



### రూ.4 లక్షల చొప్పున అందజేత

హీట్‌వేవ్‌పై అందరూ అప్రమత్తంగా ఉండాల్సిందే..

తెలంగాణ ఎండల తీవ్రతపై ప్రభుత్వం అలర్ట్

పరిస్థితిపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్‌పై హై అలర్ట్ ప్రకటించినట్లు తెలంగాణ రెవెన్యూ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తీవ్ర ఉష్ణోగ్రతలపై మంత్రి పొంగులేటి సచివాలయంలో శనివారం అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. వడగాల్పులతో 7 జిల్లాల్లో 16 మంది మృతిచెందారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నష్టపరిహారం ఇస్తున్నామని స్పష్టం చేశారు. వచ్చే మూడు రోజులు మరింత తీవ్రంగా హీట్ వేవ్ ఉండనుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల ప్రాణ రక్షణే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని తెలిపారు. వడగాల్పులతో ఒక్క ప్రాణం కూడా కోల్పోకూడదని మిగతా 2లో..

## అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా

# బీఆర్ఎస్ కుట్రలు

ఆ పార్టీ అధికారంలోకి రావడం కల్ల • హరీశ్ పగటి కలలు కంటున్నాడు

- ఫ్యూచర్ సిటీపై బాధ్యాతారాహిత్య ప్రకటన
- మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు
- ఫ్యూచర్‌లేని పార్టీ 'ఫ్యూచర్ సిటీ' మాట్లాడటమేంటీ?
- ఇక్కడి గురించి అమెరికా వెళ్లి వ్యాఖ్యలు చేయడం సరికాదు
- హరీశ్ వ్యాఖ్యలపై పొంగులేటి కౌంటర్




హైదరాబాద్(జనంసాక్షి):ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయమని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా? వద్దా? ఆయన చెప్పాలన్నారు. 'ఇలా చేస్తే పెట్టుబడులు రావు. పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందుకెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని మిగతా 2లో..



## అమెరికాకు భారత్ కీలక భాగస్వామి

భద్రత, వాణిజ్య,సాంకేతిక రంగాల్లో సహకారం

ప్రధాని మోడీతో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో చర్చలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాలలో అమెరికా-భారత్ సహకారాన్ని మరింతగా పెంపొందించే మార్గాలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. తమ దేశానికి భారత్ ఓ కీలక భాగస్వామి అన్నారు. అమెరికా- భారత్ మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడుతున్నాయని.. భారతీయ కంపెనీలు తమ దేశంలో 20 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న మార్కో రూబియో ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. వైట్‌హౌస్‌ను సందర్శించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరఫున ఆయన మోదీని ఆహ్వానించారు. సేవాతీర్థ్‌లో దాదాపు గంటకు పైగా ప్రధానితో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ముడి మిగతా 2లో..

## ఆ చిన్నారులందరూ

# ఏమవుతున్నారు?

దేశంలో పెరుగుతున్న పిల్లల అదృశ్యం కేసులపై సుప్రీం ఆందోళన


కిడ్నాప్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయండి • అన్ని రాష్ట్రాలకు ధర్మాసనం కీలక ఆదేశం



న్యూఢిల్లీ(జనంసాక్షి):దేశవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న చిన్నారుల అదృశ్యం కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 47,000 మంది చిన్నారుల ఆచూకీ లభించకుండా పోయిందని, ప్రతి ఏటా ఈ బ్యాక్‌లాగ్ పెరుగుతుండటంపై తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చింది. ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడానికి, అంతర్రాష్ట్ర మానవ అక్రమ రవాణా ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. చిన్నారుల అదృశ్యం కేసులను కేవలం 'మిస్సింగ్' కేసులుగా కాకుండా, అంతర్రాష్ట్ర ముఠాల కిడ్నాప్ కోణంలోనే దర్యాప్తు చేయాలని స్పష్టం మిగతా 9లో..

## గాలివాన బీభత్సం..

నాగర్‌కర్నూలు జిల్లా తాడూరు మండలంలో పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతి




2లో..

## పర్సంటేజీ ఇస్తేనే సినిమా ఆడుద్ది

- 'పెద్ది' సినిమా నుంచే మొదలు పెడదాం
- రెంటల్ సిస్టమ్ కాలం చెల్లిన విధానం
- తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. పెద్ది సినిమా విడుదల చేయాలంటే తమకు పర్సెంటేజ్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. ఇకపై ఏ సినిమా అయినా పర్సంటేజ్ కావాలని తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ తేల్చి చెప్పింది. శనివారం తెలంగాణ మిగతా 2లో..

# మళ్లీ యుద్ధభయం?

ఇరాన్‌పై దాడులకు అమెరికా సన్నద్ధం!

పశ్చిమాసియాలో సడలని ఉద్రిక్త పరిస్థితులు


తమ గగన తలాన్ని మూసేస్తూ ఇరాన్ ఆదేశాలు



టెహ్రాన్(జనంసాక్షి):పశ్చిమాసియాలో పరిస్థితులు ఎప్పటికప్పుడు మారిపోతున్నాయి. ఓవైపు చర్చలు కొనసాగుతుండగానే.. ఇరాన్‌పై మరోసారి దాడికి దిగేందుకు అమెరికా సన్నద్ధమవుతుందంటూ వార్తలు వెలువడ్డాయి. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ తన గగనతలాన్ని మూసివేసింది. దేశంలోని పశ్చిమ ప్రాంతం వైపున్న గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ఇరాన్ పౌర విమానయాన సంస్థ విమానయాన సిబ్బందికి నోటమ్ జారీ చేసింది. ఈనెల 25 వరకు అన్ని విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఈ నోటమ్ జారీ చేసే సమయంలో ఖతార్ ప్రభుత్వానికి చెందిన ఓ వీఐపీ విమానం ఇరాన్ గగనతలాన్ని దాటింది. ఆ విమానం శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చల కోసం టెహ్రాన్‌కు వచ్చిన ఖతార్ ప్రతినిధి బృందానికి చెందినదిగా తెలుస్తోంది. ఇక, అమెరికా- ఇరాన్ మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని, ఒప్పందానికి సంబంధించిన చాలా అంశాల్లో ఇరుదేశాల మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తోంది. దీంతో ఏ క్షణమైనా ఒప్పంద ప్రకటన వెలువడే అవకాశముంది. అదే సమయంలో ఈ దౌత్య ప్రయత్నాలు చివరి నిమిషంలో విఫలమైతే.. టెహ్రాన్‌పై మళ్లీ దాడులు చేసే విషయాన్ని అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ఇరాన్ కూడా తన గగనతలాన్ని మూసివేయడంతో.. పశ్చిమాసియాలో ఏ క్షణాన ఏం జరుగుతుందోననే భయాందోళనలు నెలకొన్నాయి. అమెరికా మరోసారి దాడులకు సిద్ధం అవుతోందన్న వార్తల నేపథ్యంలో ఇరాన్ ఇలా అప్రమత్తమైంది. ఈ పరిణామంతో గల్ఫ్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. యూఎస్ మరోసారి యుద్ధాన్ని ప్రారంభించిన పక్షంలో దీటుగా ఎదుర్కొనేందుకు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, మిగతా 2లో..

## గ్రీన్‌కార్డ్ నిబంధనలు అందరికీ వర్తించవు

వలసదారులు స్వదేశాలకు వెళ్లి మళ్లీ దరఖాస్తు విధానంపై అమెరికా వెనక్కి..




వాషింగ్టన్(జనంసాక్షి):అమెరికాలో నివసిస్తున్న తాత్కాలిక వలసదారులు శాశ్వత నివాసం పొందే హక్కు కోసం అగ్రరాజ్యం ప్రవేశపెట్టిన గ్రీన్‌కార్డ్ నిబంధనల్ని సడలించింది. ఈ నిబంధనల్లో కొన్ని మినహాయింపులు ఇస్తున్నట్టు ప్రకటించింది. తాజా సడలింపులతో భారతీయులకు ఉపశమనం లభించింది. అగ్రరాజ్యంలో తాత్కాలిక వీసాలపై నివసిస్తున్న భారతీయులు ఆందోళనను రేకెత్తించిన అనంతరం.. యునైటెడ్ స్టేట్స్ ఇమ్మిగ్రేషన్ అధికారులు ఇటీవల ప్రకటించిన గ్రీన్ కార్డ్ నిబంధనలను పాక్షికంగా సడలించారు. సవరించిన విధానం ప్రకారం.. వర్క్, స్టూడెంట్, పర్యాటక వీసాలపై ఉన్న దరఖాస్తుదారులు తమ స్వదేశాలకు వెళ్లి, అమెరికా రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ ద్వారా గ్రీన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే.. ఈ నిబంధనలు అందరికీ వర్తించవని యూఎస్‌సీఐఎస్ ప్రతినిధి జాక్ కహ్లర్ వెల్లడించారు. అమెరికా జాతీయ, ఆర్థిక ప్రయోజనాలే ప్రధానమనుకున్న వలసదారులకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఉంటుంది. గ్రీన్ కార్డ్ ఆశావహులు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా.. మా దేశానికి ప్రయోజనముందని భావిస్తే వాటిని పరిగణనలోకి తీసుకుంటాం. అలాంటప్పుడు వారు ప్రస్తుత నిబంధనల ప్రకారం కొనసాగేందుకు అనుమతిస్తాం. మిగిలినవారిని వారి మిగతా 9లో..

## నడిరోడ్డుపై న్యాయవాది దారుణహత్య

- మాటు వేసి.. కారుతో ఢీకొట్టి చంపిన దుండగులు
- హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్ పరిధిలో దారుణం

హైదరాబాద్(జనంసాక్షి):మాసబ్‌ట్యాంక్ పరిధిలో దారుణం జరిగింది. న్యాయవాదిని దుండగులు కారుతో ఢీకొట్టి హతమార్చిన ఘటన కలకలం రేపింది. శనివారం ఉదయం న్యాయవాది మిగతా 2లో..



రోడ్డుపై కారు ఎక్కుతున్న న్యాయవాదిని మరో కారుతో ఢీకొడుతున్న దుండగులు

# వరిగడ్డి మంటలకు రైతు దంపతులు బలి

- చేనులోనే భర్త సజీవదహనం
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ భార్య మృతి
- రేపాకపల్లెలో అలుముకున్న విషాదం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/రేగొండ, (జనంసాక్షి):** “పిల్లలందరినీ ఒక ఇంటివాళ్లను చేశా. ఇక నా బాధ్యత తీరిపోయింది” అని చెప్పుకునే వయసులో ఆ రైతుకు మృత్యువు పంట చేనులోనే ఎదురైంది. వరిగడ్డి తగలబెడితే భూమి పదునవుతుందని నమ్మి నిప్పు అంటించాడు. కానీ అదే మంటలు క్షణాల్లో అతని ప్రాణాలను చిదిమేశాయి. భర్తను కాపాడబోయి భార్య కూడా చికిత్స పొందుతూ కన్నుమూయడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాకపల్లె గ్రామం శోకసంద్రంలో మునిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.

రేపాకపల్లి గ్రామానికి చెందిన చాగర్ల చంద్రమౌళి(60), భాగ్య(55) దంపతులకు వ్యవసాయమే జీవనాధారం. ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకును కని పెంచి, ముగ్గురికీ పెళ్లిళ్లు చేసి బాధ్యతగా వ్యవహరించారు. భార్య భాగ్యతో కలిసి ఉంటూ పొలం పనులు చేసుకుంటున్నారు. శనివారం పొలంలో వరిగడ్డి తగలబెట్టేందుకు ఇద్దరూ చేనుకు వెళ్లారు. గడ్డికి నిప్పు పెట్టగానే ఒక్కసారిగా గాలికి మంటలు విస్తరించాయి. తప్పించుకునేలోపే చంద్రమౌళి మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే సజీవ దహనమయ్యాడు. కళ్లెదుటే భర్త మంటల్లో కాలిపోతుంటే భాగ్య గుండెలు బాదుకుంది. అతన్ని బయటకు లాగేందుకు వెళ్లి ఆమె కూడా తీవ్రంగా కాలిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. కేకలు విన్న చుట్టుపక్కల రైతులు పరుగున వచ్చి మంటలు ఆర్పి భాగ్యను హన్మకొండలోని అజరా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె కూడా శనివారం రాత్రి కన్నుమూసింది. “ఆయన చాలా మంచోడు. ఎవరికీ అపకారం తలపెట్టడు. పిల్లలందరినీ సెటిల్ చేసి, ఇక హాయిగా బతుకుదామనుకునే టైంలో ఇలా జరగడం దారుణం” అంటూ గ్రామస్థులు కన్నీరుమున్నీరవుతున్నారు. తల్లిదండ్రులిద్దరూ ఒకే ప్రమాదంలో మృతిచెందడాన్ని, కుటుంబ సభ్యులు జీర్ణించు కోలేకపోతున్నారు. కన్నీళ్ల పర్యంతమయ్యారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వా లు వరిగడ్డి తగలబెట్టవద్దని, యంత్రాలతో తొలగించాలని చెబుతున్నా, చిన్న రైతులకు అవి అందుబాటులో లేకపోవడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రమౌళి కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరుతున్నారు.

### ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కొని చనిపోయిన రైతు చంద్రమౌళి కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. సంఘటన స్థలాన్ని సందర్శించి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రైతులు పంట వ్యర్థాలను తలపెట్టకుండా భూమిలోనే కలిసిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని తద్వారా భూమి శక్తి మెరుగుపడుతుందని సలహా ఇచ్చారు. పంట వ్యర్థాలను తగలపెట్టడం వల్ల పర్యావరణం పాడే అవకాశం ఉందని తద్వారా రైతులు ప్రభుత్వాల సలహాలు పాటించాలని కోరారు.

# ఉద్యోగాల పేరుతో లక్షల్లో వసూళ్లు

- టెక్నోరీచ్ సంస్థ సీఈఓ లక్ష్మీకాంత్‌పై కేసు



**హైదరాబాద్, మే24 (జనంసాక్షి) :** టెక్నోరీచ్ సంస్థ సీఈఓ లక్ష్మీకాంత్ గౌడ్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఉద్యోగాల పేరుతో అభ్యర్థుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్టు లక్ష్మీకాంత్‌పై ఆరోపణలు వచ్చాయి. ట్రైనింగ్ పేరుతో ఒక్కొక్కరి వద్ద రూ.50 వేల నుంచి రూ.1.5 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది. మార్చిలో 80 నుంచి 90 మంది ఉద్యోగులను సంస్థ నియమించు కుంది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా లక్ష్మీకాంత్ వేధింపులకు పాల్పడినట్లు సమాచారం. ఆఫీస్ అద్దె చెల్లించకపోవడంతో గత నెల 25న కార్యాలయానికి తాళం పడింది. జీతాల కోసం ప్రశ్నించిన ఉద్యోగిని సీఈఓ దూషించడంతో పాటు బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. క్లబ్బులు, పబ్బులకు రావాలంటూ మహిళా ఉద్యోగినిపై ఒత్తిడి చేసినట్టు ఫిర్యాదు వచ్చింది. పెండింగ్ జీతాలు ఇవ్వాలంటే ఒక్కొక్కరు రూ.5 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు లక్ష్మీకాంత్ గౌడ్‌పై బెదిరింపులు, వేధింపులు, మోసం తదితర సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది.

# ఆదివాసీలతో జిల్లా ఎస్పీ అల్పాహారం

- 4 మారుమూల ఆదివాసి గ్రామాల సందర్శన



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** పోలీసులు ఉన్నదే ఆదివాసుల అభివృద్ధి కోసమని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మారుమూల ఆదివాసి ప్రాంతాల ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచడం, గ్రామీణ సమస్యలను తెలుసుకోవడం పోలీసుల బాధ్యత అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం గాదిగూడ మండలంలోని ఆయన మరేగావ్ గ్రామం, హీరాపూర్, పారస్వాడ-బి గ్రామపంచాయతీ పరిధి, గౌరీ గ్రామం, కొలామా గ్రామ తాండా ప్రాంతాల్లో ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యటించారు. గ్రామస్తులు సంప్రదాయ డప్పు వాయిద్యాల నడుమ జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గౌరీ గ్రామ ప్రజలతో కలిసి ఆదివాసీల అల్పాహారం చేసిన ఎస్పీ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో సమస్యలు, విద్య, ఉపాధి, రహదారి భద్రత, యువత భవిష్యత్ అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రజలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, గుట్కా, మద్యం, గుడుంబా వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువుతో పాటు ఉద్యోగాలపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను వినియోగించుకొని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు.

పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించాలని, విద్య ద్వారానే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాల్లో ప్రతి విద్యార్థి చదువుపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. మహిళల విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని గ్రామ పెద్దలకు సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. గ్రామాల్లో గొడవలు, అనవసర వివాదాలకు దూరంగా ఉండి ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. వర్షపు నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ విధానాలను గ్రామాల్లో అమలు చేయాలని కోరారు. గాదిగూడ ప్రాంతంలో యువత, విద్యార్థుల కోసం లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాల విద్యార్థులకు 250 పాఠ్య పుస్తకాలు, పెన్నులు, 4 గ్రామాల యువతకు 5 వాలీ బాల్ కిట్స్ అందజేయడం జరిగింది. అలాగే త్వరలో అగ్నివీర్ నియామకాల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, నార్నూర్ సీఐ అంజమ్మ, గాదిగూడ ఎస్ఐ రమ్య, గ్రామ సర్పంచ్ రాథోడ్ స్వాతి జగన్, మాజీ ఎంపీపీ గోవింద్ రావు, పటేల్ రాజు, గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 25 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు

- సోలార్ విద్యుత్ ప్లాంటును సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తాం
- మహిళా వారోత్సవాల నిర్వహణపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క సమీక్ష



**హైదరాబాద్, మే 23 (జనంసాక్షి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత, విద్యా పురోగతి, మహిళల జీవనోపాధి బలోపేతం వంటి అంశాలను ప్రధాన లక్ష్యాలుగా చేసుకుని ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మహిళా వారోత్సవాల నిర్వహణ, కార్యక్రమాల షెడ్యూల్, ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, కమిషనర్ దివ్యా దేవరాజన్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, శాఖ డైరెక్టర్ శృతి ఓజా తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా, సామాజికంగా మరింత శక్తివంతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ విద్యుత్ ప్లాంటును ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మహిళా సంఘాల ఆర్థిక శక్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. వారోత్సవాల్లో భాగంగా ప్రతి రోజుకు ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించినట్లు అధికారులు వివరించారు. ఈ నెల 25న, నిర్మాణం పూర్తి చేసుకున్న 100 గ్రామ మహిళా సంఘ భవనాలను ప్రారంభించనున్నారు. అదే రోజు రాష్ట్రంలోని 8 వేల గ్రామాల్లో మహిళా సంఘ భవనాల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా 82 అంగన్‌వాడీ కేంద్ర భవనాలను ప్రారంభిస్తారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుంది. జిల్లా స్థాయిలో లోన్ మేళాలు నిర్వహించనున్నారు. 26వ తేదీన మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న 553 ఆర్టీసీ బస్సులను ఫ్లాగ్ ఆఫ్ చేయనున్నారు. హైదరాబాద్‌లో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ను ప్రారంభించనున్నారు. “బాల్య వివాహం బతుకు ఆగం” పేరుతో బాల్య వివాహాల నిరోధానికి ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నారు. సామాజిక చైతన్య కార్యక్రమాలు, సోషల్ మొబిలైజేషన్ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. 27వ జిల్లా కేంద్రాల్లో మహిళా భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు, ఫోష్ చట్టంపై అవగాహన సదస్సులు, లోకల్ కమిటీలు (ఎల్‌సీలు), ఇంటర్నల్ కమిటీలు (ఐసీలు) కోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 28వ తేదీన బక్రీద్ పండుగ సందర్భంగా అధికారిక కార్యక్రమాలు నిర్వహించడం లేదని అధికారులు తెలిపారు. 29వ తేదీన మహిళా పారిశ్రామిక వేత్తల కోసం ప్రత్యేక ఇన్క్యుబేటర్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. మానవ అక్రమ రవాణా నిరోధక విధానాన్ని ఆవిష్కరించనున్నారు. జిల్లా స్థాయిలో మహిళా సంఘాల జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమాలు, మండల సమాఖ్యల్లో ప్రత్యేక సాధారణ సమావేశాలు నిర్వహించనున్నారు. 30వ తేదీన “అమ్మ మాట అంగన్‌వాడీ బాట” కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు యూనిఫార్మ్‌ల పంపిణీ, మహిళల్లో అక్షరాస్యత పెంపొందించేందుకు ఉద్దేశించిన “అమ్మకు అక్షరమాల” కార్యక్రమ విజయోత్సవాలు నిర్వహించనున్నారు. మహిళా వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో కొత్త ఆత్మ విశ్వాసాన్ని నింపేలా, మహిళా సాధికారతకు కొత్త దిశా నిర్దేశం చేసేలా నిర్వహించాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.

# కులగణన దేశానికే ఆదర్శం

**ప్రజా ప్రభుత్వానికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీసీ సంఘాల అభినందనలు**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** జనగణనలో భాగంగా బీసీ కులగణనను కూడా చేపట్టవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని, ఇది కులగణన వ్యతిరేకులకు చెంపపెట్టు లాంటిదని బీసీ సంఘాలు స్పష్టం చేశాయి. తెలంగాణలో కుల గణన కోసం అకుంఠిత దీక్షతో కృషి చేసిన డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను బీసీ సంఘాల ప్రతినిధులు కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ జేఏసీ నాయకుడు దేవరకొండ సైదులు ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా కేంద్ర ప్రభుత్వం తన మనసు మార్చుకుని, ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మొదటి విడత జనాభా గుర్తింపు ప్రక్రియలోనే ఓబీసీ కుటుంబాల లెక్కింపును కూడా చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కాలని, బీసీ సమాజం చేసిన సుదీర్ఘ పోరాటం, తెలంగాణ ప్రజా ప్రభుత్వ కృషి ఫలితంగానే ఈరోజు సుప్రీంకోర్టు నుండి అనుకూల తీర్పు వచ్చిందని వారు పేర్కొన్నారు. దేశంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక అసమానతలను సరిచేయడానికి కుల గణన ఎంతో అవసరమని, ప్రభుత్వాలు సరైన సంక్షేమ విధానాలను రూపొందించడానికి కులాల వారీగా లెక్కలుండాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేయడాన్ని తాము పూర్తిగా స్వాగతిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల సమగ్ర కుల గణనను చేపట్టడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని ప్రతినిధులు కొనియాడారు. వెనుకబడిన వర్గాలకు వారి జనాభా దామాషా ప్రకారం న్యాయం జరగాలంటే సమగ్ర కులగణన ఒక్కటే మార్గమని వారు స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రిగా భట్టి విక్రమార్క ఈ ప్రక్రియలో పోషించిన పాత్రను బీసీ సమాజం ఎప్పటికీ మరువలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో బీసీ నేతలు మంత్రి సమక్షంలో మిఠాయిలు పంచుకుని తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు, బీసీ సమాజ్ యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లూరి అర్జున్, బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్, రాష్ట్ర కార్యదర్శి బట్టు విజయరాజు తదితరులు పాల్గొన్నారు.


# బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం

- వివాదాస్పద ఫుట్‌బాల్ శిల్పం కూల్చివేత



**కోల్‌కతా, మే24 (జనంసాక్షి) :** కోల్‌కతాలోని ప్రఖ్యాత సాల్ట్ లేక్ స్టేడియం వీవీఐపీ గేటు వెలుపలనున్న వివాదాస్పద ఫుట్‌బాల్ శిల్పాన్ని శనివారం ఉదయం కూల్చివేశారు. పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫుట్‌బాల్ శిల్పం కూల్చివేత జరిగినట్టు అధికారులు తెలిపారు. సాల్ట్ లేక్‌లోని వివేకానంద యుబ భారతి క్రీరాంగణ్‌గా పేరున్న ఈ స్టేడియం పునరుద్ధరణ కార్యక్రమం 2017లో జరిగింది. ఆ సమయంలో ఫుట్‌బాల్ శిల్పాన్ని ఏర్పాటు చేశారు. నాటి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పర్యవేక్షణలో ఈ శిల్పం ఏర్పాటైంది. నడుము వరకూ ఉన్న కాళ్లు, దానిపై ఫుట్‌బాల్, బిశ్వబంగ్లా లోగోతో ఈ శిల్పం నిర్మించారు. అయితే ఈ నిర్మాణం కళాత్మకంగా లేదని, అసహ్యకరమైన ఆకృతిలో అర్థరహితంగా ఉందనే విమర్శలు రావడంతో దానిని తొలగించాలనే నిర్ణయం తీసుకున్నట్టు రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి నితీష్ ప్రమాణిక్ ఇటీవల ప్రకటించారు. ఆయన మే 17న స్టేడియంలో జరిగిన 'మోహన్ బగాన్ ఈస్ట్ బెంగాల్ డెర్బీ'కి హాజరయ్యారు. మ్యాచ్ అనంతరం ఫుట్‌బాల్ శిల్పం రూపకల్పనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆ శిల్పం పెట్టినప్పటి నుంచి గత పాలకుల పరిస్థితి తిరగబడిందని చాలామంది అభిప్రాయపడినట్టు చెప్పారు. ప్రజాపనుల శాఖ సీనియర్ అధికారులతో సంప్రదింపుల తర్వాతే ఫుట్‌బాల్ శిల్పాన్ని తొలగించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నట్టు క్రీడాశాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. పశ్చిమబెంగాల్‌లోని ఫుట్‌బాల్ ఫ్యాన్స్‌కు సాల్ట్ లేక్ స్టేడియంతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. సౌందర్యం, సాంస్కృతిక ప్రాధాన్యలు మేళవించి ఫుట్‌బాల్ క్రీడకు చెందిన ల్యాండ్‌మార్క్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని చెప్పారు. పాత శిల్పం స్థానే ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుని విగ్రహం ఏర్పాటు చేసేందుకు చర్చలు జరుగుతున్నాయని అన్నారు. పశ్చిమబెంగాల్ ఫుట్‌బాల్ వారసత్వం, యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచే సింబల్‌ను తామంతా కోరుకుంటున్నామని చెప్పారు.

# విద్యాభివృద్ధికి రహేజా గ్రూప్, రామ్‌కీ, యశోదా ఫౌండేషన్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలు, విద్యాభివృద్ధి కోసం రహేజా గ్రూప్, రామ్ కీ ఫౌండేషన్, యశోద ఫౌండేషన్ ముందుకు వచ్చాయి. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద నిధులు అందజేస్తున్నాయి. సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యా శాఖతో రహేజా గ్రూప్, రామ్ కీ ఫౌండేషన్, యశోద ఫౌండేషన్ ఒప్పందం చేసుకున్నాయి. సీఎం రేవంత్ రెడ్డికి రహేజా గ్రూప్ అధ్యక్షుడు నీల్ సి. రహేజా, రామ్ కీ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అల్లా దాక్షాయణి, యశోదా గ్రూప్ డైరెక్టర్ గోరుకంటి దేవేందర్ రావు ఒప్పంద పత్రాలను అందజేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు తరగతుల కొత్త ప్రాంగణానికి మొత్తం ఖర్చు లో 40% అంటే రూపాయలు 19.66 కోట్లు రాంకీ సంస్థ ఖర్చు చేయనున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జెడ్పీహెస్ ఉన్నతీకరణలో భాగంగా ప్రీ ప్రైమరీ నుంచి ఐదవ తరగతి, ఇంటర్ తరగతుల నిర్మాణం కోసం మొత్తం ఖర్చు లో 40% అంటే రూపాయలు 10.4 కోట్లు రాంకీ సంస్థ భరించనున్నాయి. రంగారెడ్డి జిల్లా కొండాపూర్ లో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు తరగతుల కోసం అవసరమైన 50.50 కోట్ల లను రహేజా గ్రూప్ భరించనుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ సుభాష్ నగర్ ఎంపీపీఎస్ లో ప్రీ ప్రైమరీ, 6వ, 7వ తరగతుల కోసం అవసరమైన 12.20 కోట్లను యశోదా హాస్పిటల్స్ భరించనుంది. కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ దేవసేన, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) ఛైర్మన్ సి శేఖర్ రెడ్డి, తెలంగాణ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీజీఈడబ్ల్యూఐడీసీ) ఎండీ గణపతి రెడ్డి పాల్గొన్నారు.

## జింఖానా కల్బ్ స్వాధీనానికి నోటీసులు

- రక్షణ శాఖ కు అప్పగించాలని ఆదేశం

**న్యూఢిల్లీ, మే24 (జనంసాక్షి) :** దేశంలోనే అతి పురాతన క్లబ్‌లలో ఒకటైన లూటియన్స్ ఢిల్లీలోని జింఖానా క్లబ్‌ను ప్రాంగణాన్ని జూన్ 5 లోగా సర్కార్ కు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం కోరింది. రక్షణ మౌలిక సదుపాయాలు బలోపేతం చేసేందుకు, ప్రజా భద్రతాప్రయోజనాల కోసం ఇంపీరియల్ ఢిల్లీ జింఖానా క్లబ్ లిమిటెడ్ ఆధీనంలో ఉన్న 27.3 ఎకరాల స్థలాన్ని రక్షణ శాఖకు అప్పగించాలని ఆదేశించింది. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ రోడ్‌లో ఉన్న ప్రాంగణాన్ని గతంలో సామాజిక ,క్రీడా క్లబ్‌ను నిర్వహించే నిర్దిష్ట ప్రయోజనం కోసం ఇంపీరియల్ ఢిల్లీ జింఖానా క్లబ్ లిమిటెడ్‌కు లీజుకు ఇచ్చినట్లు మే 22న జారీ చేసిన అధికారిక ఉత్తర్వులో పేర్కొంది. ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం.. జూన్ 5న ఆ ప్రాంగణాన్ని భూమి ,కార్యాలయ భవనాన్ని స్వాధీనం చేసుకోనుంది. ప్రభుత్వం తరపున ఆ శాఖ సాంకేతిక విభాగం స్వాధీనం చేసుకుంటుందని తెలిపింది. 1913లో ఢిల్లీ జింఖానా క్లబ్ ప్రారంభమైంది. లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధానమంత్రి నివాసానికి ఆనుకొని, లూటియన్స్ ఢిల్లీ నడిబొడ్డున ఉంది. అప్పట్లో దీనిని ఇంపీరియల్ ఢిల్లీ జింఖానా క్లబ్ అని పిలిచేవారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఇంపీరియల్ అనే పదాన్ని తొలగించారు.

## వడదెబ్బతో మత్స్యకారుడి మృతి



**జూలూరుపాడు, మే 23 (జనంసాక్షి) :** మండుతున్న ఎండల తీవ్రతకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలో ఒకరు బలయ్యారు. వడదెబ్బ బారిన పడి ఓ మత్స్యకారుడు ప్రాణాలు కోల్పోయాడు. కరివారిగూడెం గ్రామానికి చెందిన ధరావత్ నరసింహారావు (45) గత మూడు రోజుల క్రితం తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బకు గురయ్యాడు. జ్వరంతో పాటు వాంతులు, విరోచనాలు కావడంతో తీవ్ర అస్వస్థతకు లోనయ్యాడు. వైద్య చికిత్స అందించినా ఆరోగ్యం విషమించి మరణించాడు. ధరావత్ నరసింహారావు కొంతకాలంగా మత్స్యకారుడిగా జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ పోషణ నిమిత్తం ఆయన ప్రతిరోజు సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లేవాడు. అయితే.. మూడు రోజుల క్రితం తీవ్రమైన ఎండల కారణంగా నరసింహారావు వడదెబ్బకు గురయ్యాడు. జ్వరంతో పాటు వాంతులు, విరోచనాలు కావడంతో తీవ్ర అస్వస్థతకు లోనయ్యాడు. కుటుంబ సభ్యులు ఆయనను స్థానిక ఆర్ఎంపీ వైద్యుని వద్దకు తీసుకెళ్లి చికిత్స అందించారు. కానీ, శనివారం ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా విషమించడంతో నరసింహారావు తుదిశ్వాస విడిచాడు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కైన నరసింహారావు అకాల మరణంతో కుటుంబసభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. నరసింహారావు కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24 మే 2026

# ఆవు రాజకీయం బూమరాంగ్

సంపాదకీయం

**ఆవు అనే పదం వినగానే హిందువుల హృదయంలో భక్తి భావం పొంగుతుంది. అదే పదం రాజకీయ నాయకుని నోటి నుంచి వినిపిస్తే అది ఓటు బ్యాంకు లెక్కల గుర్తింపు. ఈ రెండు విషయాల మధ్య సంఘర్షణే నేటి భారత రాజకీయ వాస్తవం.**

బక్రీద్ సందర్భంగా ఆవు కుర్బానీ మానుకోవాలని దేశంలోని పలు ముస్లిం సంఘాలు, మత పెద్దలు పిలుపు ఇవ్వడం నిజంగా హర్షించదగ్గ పరిణామం. చట్టం వల్ల కాదు, బలవంతంగా కాదు, పక్కన ఉన్న హిందూ సోదరుని మనోభావాన్ని గౌరవించి తీసుకున్న నిర్ణయం సామాజిక పరిపక్వతకు నిదర్శనం. ఈ చొరవ రాజకీయ నాయకులకు కాదు, సాధారణ పౌరులకు చెందిన ఘనత. అయితే ఆవు రాజకీయం మాట్లాడే వారు ఒక్కసారి గణాంకాలు చూడాలి. భారతదేశం గత దశాబ్దంగా ప్రపంచంలో అతిపెద్ద బీఫ్ ఎగుమతిదారులలో ఒకటిగా నిలిచింది. యూపీఏ హయాంలో సుమారు 4.2 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ ఎగుమతులు ఎన్డీయే పాలనలో మరింత పెరిగాయి. ఇక్కడ ఒక సూక్ష్మత చెప్పాలి. భారత్ ఎగుమతి చేసే "బీఫ్" అధికంగా బఫెలో మాంసం అయినప్పటికీ, ఈ తేడాను రాజకీయంగా సాధారణ ప్రజలకు చెప్పరు. గోమాతను రక్షించాలని నినదించే పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఈ ఎగుమతులు ఆగాయా? ఆగలేదు. ఎందుకంటే ఆర్థిక ప్రయోజనం ముందు భావోద్వేగ రాజకీయం తలవంచుతుంది.

ఆవు కుర్బానీ ఆగిపోతే పశు పోషకులు ఎలా బతుకుతారు అని బెంగాల్ పశు వ్యాపారులు రోడ్డెక్కారు. ఇది కేవలం వ్యాపార ప్రశ్న కాదు. లక్షల మంది పేద రైతులు, పశుపోషకుల జీవనోపాధి ప్రశ్న. ఆవును రాజకీయ అస్త్రంగా వాడేవారు వీరి పొట్ట గురించి ఆలోచించారా? ముస్లిం సంఘాల నుంచే "ఆవును జాతీయ జంతువుగా ప్రకటించండి" అని డిమాండ్ రావడం అసాధారణమైన పరిణామం. ఇందులో రాజకీయ చాకచక్యం ఉన్నా, సామాజిక సంప్రీతి కోసం చొరవ తీసుకోవాలనే చిత్తశుద్ధి కూడా కనిపిస్తోంది. ఈ డిమాండ్‌పై రాజకీయ లాభనష్టాల లెక్కలు పక్కన పెట్టి జాతీయ స్థాయిలో నిజాయితీగా చర్చ జరగాలి. అదేవిధంగా గోమాత పేరున హింస రేపడం ఆపాలి. గేదె మాంసం ఎగుమతుల్లో కోట్లు సంపాదిస్తూ హిందువుల మనోభావాలతో ఆటలాడొద్దు. ముస్లిం సోదరులు చూపిన సామరస్య స్ఫూర్తికి హిందువులూ స్పందించాలి. ద్వేషం వదిలి, సంభాషణ పెంచాలి. ఆవు మనందరి తల్లి అయితే ఆమె పేరున విద్వేషం నేర్పడం మాతృద్రోహమే..!


# ఆకునూరి అంతే ..కాడెత్తేయడం కొత్తకాదు!



ఆవేశం మూడు అక్షరాల చిన్నమాటే కానీ వ్యక్తిత్వం కొల్పోతూ నమ్మిన వారిని నట్టేట ముంచే శక్తి దానికుంది. ముక్కు చూటిగా మాట్లాడే వారు మనకు రెగ్యులర్ గా కన్పిస్తుంటారు. కానీ ఆవేశం వల్ల తాను ఏమి కోల్పోతున్నా రన్నది మాత్రం బయటకు కనపడక పోయినా నేను జయించాలనే తాపత్రయం అతి భయంకరమైన మానసిక వైకల్యం చూస్తే భార్య నెత్తిన పెరుగన్నం బోర్లించేంత కోపం.. ఒక్కగానొక్క కొడుకును పొయ్యికట్టెతో విపుసపు చేసేంత కోపం అడ్డొచ్చిన తల్లినే తిట్టిపోసి తాంబూలాలిచ్చే సాను అనుకు చావండి అనేంత మంకు,అనాలోచిత ,దుందుడుకు కలగలిసిన ఆవేశం అతడిది ఆయనే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి కేసీఆర్ ప్రభుత్వంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా ఆకునూరి మురళి విధులు నిర్వహించారు. తర్వాత కేసీఆర్ ప్రభుత్వం.. అత్యంత అప్రాధాన్యమైన స్టేట్ ఆర్కివ్స్ సంచాలకుడి పోస్ట్‌కు బదిలీ చేసింది. ముక్కుసూటి మనిషిగా పేరున్న ఆకునూరి మురళి.. సామాజిక బాధ్యత గల మంచి వ్యక్తిగా కూడా పేరు తెచ్చుకున్నారు. అదే సమయంలో కొన్ని వివాదాస్పద విషయాల్లో తాను చెప్పాలను కున్నది నిర్మొహమాటంగా చెప్పడం వల్ల పలు సందర్భాల్లో ఆయన ఇబ్బందులు చిక్కుల్లో కూడా పడ్డారు.ఐఏఎస్ పోస్టుల్లో దళితుల పట్ల వివక్ష కొనసాగుతుందనే దానికి తానే నిదర్శనమని బాహాటంగా ప్రకటించారు. దేశంలో అన్ని రాష్ట్రాల మాట ఎలా ఉన్నా.. తెలంగాణలో మాత్రం ఇది ఎక్కువగానే ఉందంటూ మురళి ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం తనను పనిలేని శాఖలో పోస్టింగ్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తూ.. టీఆర్ఎస్ ప్రభుత్వంతో వచ్చిన విభేదాలతో ఇంకా పది నెలలు సర్వీస్ ఉండగానే ఐఏఎస్ పదవికి రాజీనామా చేశారు...మరో పది నెలల పదవీ కాలం ఉండగానే ఆకునూరి మురళి జూలై 27న స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖా స్తు చేయగా.. సెప్టెంబర్ 16న తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిం ది. ఇక మురళి గత కొంతకాలంగా కేసీఆర్ ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని పదునైన విమర్శలతో దాడి కొనసాగించారు. ట్విట్టర్‌తో పాటు ఎలక్ట్రానిక్ మీడియాలో కేసీఆర్ సర్కార్ వైఫల్యాలను ప్రశ్నిస్తూ విపక్షాలకు ఉప్పందించారు.

తెలంగాణ ప్రభుత్వం పక్కన పెట్టిన ఐఏఎస్ అధికారిని.. ఆంధ్రప్రదే శ్ అక్కున చేర్చుకుంది. అయితే విరమణ తర్వాత తనకు ఇష్టమైన విద్యారంగంలో సేవచేస్తానని కూడా ప్రకటించడం వల్ల, ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏరికోరి మరీ దగ్గరకు తీసుకున్నా రు. ఈ నేపథ్యంలోనే జగన్ ప్రభుత్వం .. ఆకునూరి మురళిలోని నిజాయితీని గుర్తించి, ఆయనకు ఇష్టమైన విద్యారంగం లోనే పోస్టింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆకునూరి మురళీకి ఏపీ పాఠశాల విద్య (మౌలిక వసతుల కల్పిన) సలహాదారుడిగా నియమిస్తూ జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి మానసపుత్రికల్లో ఒకటిగా ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు కార్యక్రమాన్ని చెబుతుంటారు. జగన్ ప్రభుత్వం విద్యా రంగంలో తెచ్చిన సంస్కరణల్లో ఇది కూడా ఒకటి. సౌకర్యాల లేమిలో కునారిల్లుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు పది రకాల సౌకర్యాలు (స్కూళ్లకు పక్కా భవనాలు, తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, బాలబాలికలు వేర్వేరుగా మరుగు దొడ్లు, డిజిటల్ పరికరాలు, క్రీడా మైదా నం, స్కూళ్ల చుట్టూ ప్రహరీ గోడ, విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు, పాఠశాలలకు చూడచక్కని రంగులు, తదితర) తదితరాల తో ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు కింద సమూలంగా మారుస్తున్న సంగతి తెలిసిందే. అయితే జగన్ ప్రభుత్వంలో కూడా మితిమీరిన రాజకీయ జోక్యం ఉంటోంద ని కలత చెందిన ఆయన రాజీనామా చేసినట్టు వదంతులు వచ్చాయి. గత మూడేళ్లుగా ఏపీ ప్రభుత్వంలో పాఠశాల విద్యాశాఖ సలహాదారుగా పనిచేయడం గొప్ప అనుభూతి అని.. సీఎం జగన్ పాఠశాల విద్యాశాఖ, ముఖ్యంగా నాడు-నేడుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తెలంగాణలో విద్య, వైద్యం పరిస్థితులు దారుణంగా ఉన్నాయని.. అక్కడి పరిస్థితి మెరుగుపర్చేందుకు తన సేవలు తెలంగాణలో అవసరం ఉందంటూ రెండోసారి మురళి 'కాడెత్తేసి' సీఎం జగన్‌కు రాసిన లేఖలో పేర్కొనడం గమనార్హం.

డాక్టర్ సంగని మల్లేశ్వర్
జర్నలిజం విభాగాధిపతి, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.
సెల్- 9866255355



ఈ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసి, దానికి చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా ప్రమాణాల మెరుగుదలపై నిరంతరం నిఖార్సయిన గళమెత్తే అధికారిగా ఆకునూరి మురళికి మంచి పేరుంది.రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, కీలక సంస్కరణలు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం అయితే ఆయన పదవీ కాలం ముగియడానికి ఇంకా నాలుగు నెలల సమయం ఉండగానే, ముందే ఈ నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు రాజకీయ, విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆకునూరి మురళి తన రాజీనామాకు గల స్పష్టమైన కారణాన్ని లేఖలో పేర్కొన్నప్పటికీ, రేవంత్ ప్రభుత్వం ఆయనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ముచేశారనే భావం అందరిలో ఉంది. గత ప్రభుత్వంలో ఎప్పుడు లేనటువంటి విద్య కమీషన్ ఏర్పాటుకు మురళి పై తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న గౌరవం మట్టిలో కల్పి కురుస మనస్వత్వాన్ని కనబర్చారు. ప్రజా పాలన వారోత్సవాల్లో సలహాలు ఇవ్వాల్సింది పోయి, రాజీనామా తెరమీదకు తెవడం అనాలోచిత ఆగ్రహ ప్రదర్శనకు ఆజ్యం పోసినా రనే భావం అందరిలో ఉంది.రాష్ట్రంలో విద్యా రంగం పురోగతి, చేపట్టాల్సిన మార్పులపై పలు కీలక సిఫార్సులతో కూడిన ఒక సమగ్ర నివేదికను రూపొందించి, ప్రభుత్వానికి సమర్పించే ప్రక్రియ పూర్తయిందని, అందుకే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన లేఖలో స్పష్టం చేశారు.ఆయన తప్పుకోవడం వెనుక కేవలం 'నివేదిక సమర్పణ – పని పూర్తి కావడం' మాత్రమే కారణమా? లేక ప్రభుత్వంతో ఏవైనా అంతర్గత భేదాభిప్రాయాలు లేదా సమీకరణాలు ఉన్నాయా? అన్న కోణంలో విశ్లేషణలు మొదలయ్యాయి.మురళి బాధ అంతా కూడా ప్రభుత్వ సలహాదారు కేశవరావు నేతృత్వంలో మరో కమిటీ ఏర్పాటు తో ప్రాధాన్యత తగ్గిందనే అభద్రతా భావంతో చేసిన రాజీనామా అని చెప్పక తప్పదు.

మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళికి గతంలో లేనప్పటికీ రాష్ట్రంలో విద్య రంగానికి ప్రాధాన్యత ఇచ్చి,సమూలంగా మార్పులు తెచ్చేందుకు విద్యా కమిషన్ ఏర్పాటు చేసి చైర్మన్‌గా రేవంత్ ప్రభుత్వం నియమించిం ది. మురళి చైర్మన్‌గా ఉన్న కాలంలో ఆయన విద్యా రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం ప్రభుత్వానికి తన పదవీకాలంలో తొమ్మిది నివేదికలు, 434 విలువైన సిఫార్సులు చేశారు. నివేదికలో టీచర్ల జీతాలు ఎక్కువ అంటూ తగ్గించాలని ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టినా .. తెలంగాణ ప్రభుత్వం స్పందించి క్లారిఫికేషన్ ఇవ్వడంతో సమసి పోయింది, అందరికి విద్యా అందించే ప్రణాళికలో భాగంగా నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెచ్చిన ఫీజు రియంబర్స్ మెంట్ ను ఎత్తివేయాలని, పాస్ మార్కులు 45శాతానికి తప్పనిసరి చేయాలనీ సూచించడం విద్యార్థి లోకానికి మండింది.అందరికి విద్య అందుబాటులోకి తెచ్చే విధంగా డ్రాపౌట్స్ ను అరికట్టేందుకు ఇంటర్మీడియట్ ను రద్దు చేసి సీబీఎస్ ఈ మాదిరిగా పాఠశాల విద్యలో ఇంటర్ విలీనం చేయాలనే ఆలోచనతో ముందుకు పోతున్న క్రమంలో పలు సాంకేతిక కారణాలతో ఈ విద్య సంవత్సరం సాధ్యం కాదని పాత పద్ధతిలో కొనసాగించడం మురళికి గిట్టలేదేమో కానీ, ప్రభుత్వం ఏడాది పాటు అవకాశం ఇస్తానే కదా? విలీనం చేయడం సాధ్యకాదని భావించింది.అటు వంటిది ప్రభుత్వానికి తలవంపు విధంగా రాజీనామా అస్త్రం ఉపయోగించడం అనాలోచి త నిర్ణయంగా భావించాలి. నాలుగు నెలలు అయితే గడువు ముగుస్తుందన్న జ్ఞానం లేకుండా అత్యంత కీలకమైన విద్యా కమిషన్ చైర్మన్ స్థానం ఇలా హఠాత్తుగా ఖాళీ అవ్వడంపై ఇటు విద్యా మేధావులు, అటు రాజకీయ వర్గాలు నిశితంగా గమనిస్తున్నాయి. తెలంగాణ విద్యాశాఖకు పట్టిన దరిద్రం పోయిందని, అటు ఉపాధ్యాయులు, ఇటు విద్యార్థులు సంబరాలు చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్లో విద్యావ్యవస్థను 'నాడు నేడు' పేరుతోసర్వనాశనం చేసి,చదువు చెప్పాల్సిన టీచర్లను కాంట్రాక్టర్లుగా మార్చిన మురళి పుణ్యమానే చంద్రబాబుకు అధికారం దక్కిందని అక్కడి ప్రజలు ట్రోల్ చేసారు.ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలియని, నిలకడ లేని వ్యక్తిగా ముద్ర పడి అపఖ్యాతి మూటకట్టుకున్నాడు, నిజంగానే అంతా ఇబ్బంది ఉంటే మాట వరసకైనా సీఎం గారితో మాట్లాడి మురళి నాలుగు నెలల పాటు కొనసాగితే ఆయన అందించిన సమగ్ర నివేదికకు అర్థం ఉండేది.

# రాష్ట్ర ఖజానా మద్యంతో గలగల... ప్రజారోగ్యం విలవిల!

**ఆదాయం కోసం మద్యం... ఆరోగ్యంపై మౌనం ఎంతవరకు?**

తెలంగాణ రాష్ట్ర ఖజానాకు మద్యం ఆదాయం ప్రధాన ఆధారంగా మారింది. ప్రతి ఏడాది వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి సమకూరుతున్నాయి. ఆదాయం పెరుగుతున్న కొద్దీ పాలకులు సంతోషిస్తున్నా, అదే సమయంలో ప్రజారోగ్యం క్షీణిస్తోంది. ఒకవైపు ప్రభుత్వ ఖజానా గలగలలాడుతుంటే, మరోవైపు ప్రజల జీవితాలు విలవిలలాడుతున్నాయన్న వాస్తవాన్ని విస్మరించలేం.

మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం రావడం ఆర్థిక పరంగా విజయంగా కనిపించవచ్చు. కానీ ఆ ఆదాయం వెనుక దాగి ఉన్న సామాజిక మూల్యం చాలా భారమైనది. మద్యానికి బానిసై కుటుంబాలు అప్పులపాలవుతున్నాయి. గృహహింసలు పెరుగుతున్నాయి. పిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయి. అనారోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడులు, రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. కష్టపడి సంపాదించిన డబ్బు కుటుంబ అవసరా లకు కాకుండా మద్యం దుకాణాలకు చేరుతోంది.

ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉంది. కానీ మద్యం ద్వారా వచ్చే ఆదాయం మీద అధికంగా ఆధారపడటం ఆ బాధ్యతకు విరుద్ధంగా కనిపిస్తోంది. మద్యం నియంత్రణపై సమీక్షల కంటే, అమ్మకాల పెరుగుదలపై లెక్కలు చూసే పరిస్థితి ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది. ఆదాయం కోసం ప్రజల బలహీ నతలను ఉపయోగించుకోవడం సంక్షేమ పాలన లక్షణం కాదు.



ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కల్తీ మద్యం, నాటుసారా కారణంగా ఎన్నో ప్రాణాలు పోతున్నాయి. మహిళలు, పిల్లలు ఎక్కువగా బాధపడుతున్నారు. వ్యసనం ఒక వ్యక్తిని కాదు, మొత్తం కుటుంబాన్ని కూలదోస్తోంది.

రాష్ట్రానికి ఆదాయం అవసరం. కానీ ప్రజల కన్నీళ్లపై నిలిచే ఆదాయం శాశ్వత అభివృద్ధికి దారి తీసదు. మద్యం ఆదాయంపై ఆధారపడే ధోరణిని తగ్గిస్తూ, ఉపాధి కల్పించే రంగాలను అభివృద్ధి చేయాలి. ఐటీ, పర్యాటకం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

అలాగే ప్రతి జిల్లాలో డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. పాఠశాల స్థాయి నుంచే మద్యం దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలి. మహిళా సంఘాలు, యువజన సంఘాలతో కలిసి వ్యసన నిర్మూలనకు సామాజిక ఉద్యమం చేపట్టాలి.

రాష్ట్ర ఖజానా నిండటం ఒక్కటే అభివృద్ధి కాదు. ప్రజల ఇళ్లలో ఆరోగ్యం, ఆనందం, భద్రత ఉండాలి. ప్రజారోగ్యాన్ని కాపాడుతూ, వ్యసన రహిత సమాజం వైపు అడుగులు వేయగలిగితేనే నిజమైన ప్రగతిశీల తెలంగాణ సాకారం అవుతుంది.

మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు
వరంగల్ 9573666650



# భారత్‌లో మీడియా స్వేచ్ఛ బలహీనపడుతుంది



రిపోర్టర్స్ వితౌట్ బార్డర్స్ (ఆర్ఎస్ఎఫ్) ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక 2026 ప్రకారం, భారతదేశం 180 దేశాలలో "157వ స్థానంలో " ఉంది. 2014లో సుమారు 140వ స్థానంలో ఉన్న భారత్ ఇప్పుడు "చాలా సీరియస్" పరిస్థితి కి దిగజారింది. ఇది కేవలం ఒక సంఖ్య కాదు. ఇది ప్రజాస్వామ్యం లోని నాలుగో స్తంభమైన మీడియా స్వాతంత్ర్యం మీద వ్యవస్థాగత ఒత్తిడిని స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. ప్రభుత్వ విమర్శకు లను "దేశద్రో హులు"గా ముద్రవేయబడుతు న్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడేవారు "దేశభక్తులు"గా ప్రశంసింపబడుతున్నారు. ఇది మీడియా స్వతంత్ర విధిని దెబ్బతీస్తోంది. ఒకప్పుడు అధికారాన్ని ప్రశ్నించడం మీడియా ధర్మమైతే, ఇప్పుడు అధికారమే మీడియాకు స్క్రిప్ట్ రాస్తున్నట్లు కనిపిస్తోంది.

**గణాంకాలు, వాస్తవాలు:**

రిపోర్టర్స్ వితౌట్ బార్డర్స్ (ఆర్ఎస్ఎఫ్) నివేదికల ప్రకారం, 2014 నుంచి భారతదేశంలో జర్నలిస్టులపై హింస, బెదిరింపులు గణనీయంగా పెరిగాయి. ఆర్ఎస్ఎఫ్ డేటా ప్రకారం "2014 నుంచి సుమారు 28 మంది జర్నలిస్టులు" హత్య చేయబడ్డారు. వీరిలో సగం మందికి పైగా పర్యావ రణం, భూమి స్వాధీనం, అక్రమ మైనింగ్ వంటి అంశాలపై రిపోర్టింగ్ చేస్తున్నప్పుడు చంపబడ్డారు. అన్ లాఫుల్ యాక్టివిటీస్ ప్రివెన్షన్ యాక్ట్ (యూఏపీఏ), దేశద్రోహ చట్టాలు వంటి కఠిన చట్టాలు జర్నలిస్టులపై ఎక్కువగా ఉపయోగించబడ్డాయి. 2014 నుంచి కనీసం 15 మంది జర్నలిస్టులపై యూఏపీఏ కేసులు నమోదయ్యాయని నివేదికలు చెబుతున్నాయి. న్యూస్‌క్లిక్ సంపాదకుడు ప్రబీర్ పుర్కాయస్థ, సిద్దిక్ కప్పన్ వంటి జర్నలిస్టులు యూఏపీఏ కింద దీర్ఘకాలం జైల్లో ఉండడం దీనికి స్పష్టమైన ఉదాహరణలు.

**దర్యాప్తు సంస్థలతో దాడులు:**

ఆదాయపు పన్ను (ఐటీ) దాడులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు సాధారణమయ్యాయి. బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ), దైనిక్ భాస్కర్, న్యూస్‌క్లిక్ వంటి సంస్థలపై దాడులు జరిగాయి. బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ)పై 2023లో ఆదాయపు పన్ను దాడులు "మోడీ ప్రశ్న" డాక్యుమెంటరీ వెలువడిన తర్వాత జరగడం ఆర్ఎస్ఎఫ్ నివేదికల్లో కూడా ప్రస్తావించబడింది.

**"గోదీ" మీడియా - లాప్‌డాగ్ సంస్కృతి:**

"గోదీ మీడియా" అనే పదం జర్నలిస్ట్ రవీష్ కుమార్ నుంచి వచ్చింది. ఇది ప్రభుత్వ ల్యాప్‌లో కూర్చుని అధికారానికి అనుకూలంగా ప్రచారం చేసే మీడియాను సూచిస్తుంది. రిపబ్లిక్ టీవీ, టైమ్స్ నౌ, జీ న్యూస్, ఆజ్ తక్ వంటి చానళ్లు ఈ లేబుల్‌కు గురవుతున్నాయి. ఆర్ఎస్ఎఫ్ నివేదికలు మీడియా యాజమాన్యం అధికంగా కేంద్రీకృతం అవుతున్నట్లు, ప్రభుత్వానికి సన్నిహితులైన కార్పొరేట్ గ్రూపుల చేతుల్లోకి వెళ్తున్నట్లు హెచ్చరించాయి. ఈ చానళ్లలో చర్చలు నిజాల కంటే నినాదాలు, ప్రచారం ఆధారంగా (గట్టిగా అరుస్తూ,కేకలు పెడుతూ ఎదుటివారికి సమాధానం చెప్పే అవకాశం లేకుండా ఏక పక్షంగా నడుస్తాయి.) విమర్శలను "యాంటీ-నేషనల్"గా చిత్రీకరించి ప్రచారం చేయడం ఈ ఛానళ్లలో సాధారణగా జరుగుతుంది. అందుకే విశ్వసనీయత కోల్పోయిన "గోదీ" మీడియా బద్నాం అయింది.అందుకే ఈ ఛానళ్లలో జరిగే తంతును మేధావి వర్గంలో పెద్ద సీరియస్ గా తీసుకోరు.

**మీడియాపై చట్టాలు.. ఒత్తిళ్లు:**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) హయాంలో సమాచార సాంకేతికత నిబంధనలు 2021, డేటా సంరక్షణ చట్టాలు వంటివి మీడియా ఇతర సామాజిక మాధ్యమాలపై ఎక్కువ నియంత్రణ తెచ్చాయి. "జాతీయ భద్రత" పేరుతో గొంతులు మూయబడుతున్నాయని ఆర్ఎస్ఎఫ్ నివేదికలు సూచిస్తున్నాయి. యూట్యూబ్ చానళ్లు, స్వతంత్ర జర్నలిస్టులపై ఒత్తిళ్లు పెరిగాయి. ట్వీట్ చేయడానికి ముందే కేసుల గురించి ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ప్రభుత్వ బలహీనతను సూచిస్తుంది. విమర్శలను భరించలేని ప్రభుత్వం తన స్థిరత్వాన్ని కోల్పోతుంది. మీడియా నిజాలు చెప్పలేకపోతే అది బానిసత్వానికి దారితీస్తుంది.

**నేటి యువతకు... రాబోయే తరాలకు సవాలు:**

నేటి యువతరం ఈ పరిస్థితిని జాగ్రత్తగా గమనించాలి. సామాజిక మాధ్యమాల యుగంలో బహుళ మూలాల నుంచి సమాచారం తీసుకోవడం అత్యంత ముఖ్యం. "గోదీ" మీడియా నినాదాలకు మాత్రమే పరిమితం కాకుండా, స్వతంత్ర వాయిసులు (ది వైర్, స్క్రోల్.ఇన్, ది కారవాన్ వంటివి)ను కూడా చదవాలి. ప్రశ్నించడం, విశ్లేషించడం – ఇవి ప్రజాస్వామ్యాన్ని కాపాడతాయి. అయితే, సమతుల్యత అవసరం. భారతదేశంలో ఇప్పటికీ వివిధ భాషల్లో వేలాది మీడియా సంస్థలు ఉన్నాయి. కొన్ని స్వతంత్రంగా పని చేస్తున్నాయి. ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్లు (ఉగ్రవాదం, నకిలీ వార్తలు) కూడా ఉన్నాయి. కానీ వాటిని సాకుగా చూపించి అసలైన నిజాయితీ కలిగిన మీడియా సంస్థల , జర్నలిస్టుల స్వేచ్ఛను అణచివేయడం సరికాదు.

చివరిగా మీడియా స్వేచ్ఛ లేని ప్రజాస్వామ్యం అసంపూర్ణం. ప్రశ్నించే గొంతులు బలపడాలి. యువత ఆలోచనాపరులుగా మారి, నిజాల కోసం కృషి చేయాలి. లేకపోతే ప్రజల భవిష్యత్తు మోకాళ్లపై పడిపోతుంది. 'ఇది కేవలం

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.



# హేళనలో పుట్టిన విప్లవం

**డిజిటల్ ప్రజాస్వామ్యానికి 'కాక్‌రోచ్ జనతా' గర్జన!**

ప్రజాస్వామ్యంలో ప్రజల స్వరం అణచివేయబడినప్పుడల్లా చరిత్ర ఒక కొత్త భాషను సృష్టిస్తుంది. ఒకప్పుడు ఆ భాష వీధి నినాదాలుదీ గా, ఉద్యమ గీతాలుగా, పత్రికా వ్యాసాలుగా వ్యక్తమైంది. ఇప్పుడు అదే భాష మీమ్స్‌గా, వైరల్ వీడియోలుగా, హ్యాష్‌ట్యాగ్‌లుగా మారింది. 2026 భారత రాజకీయ వేదికపై వెలుగులోకి వచ్చిన "కాక్‌రోచ్ జనతా" ఉద్యమం అలాంటి కొత్త భాషకు ప్రతీక. ఇది కేవలం ఒక సోషల్ మీడియా ట్రెండ్ కాదు; యువతలో పేరుకుపో యిన నిరాశ, నిరుద్యోగం, అవమానం, రాజకీయ విసుగుల సమ్మేళనం. హేళనకు గురైన ఒక తరం, అదే హేళనను ఆయుధం గా మలుచుకుని వ్యవస్థను ప్రశ్నిస్తున్న సంకేతం.

ప్రజలను, ముఖ్యంగా యువతను, "బొద్దింకలు"గా అభివర్ణించడం ఒక వ్యాఖ్య మాత్రమే కాదు; అది ఒక రాజకీయ సంస్కృతి ప్రతిబిం బం. ప్రజల బాధలను వినాల్సిన నాయకత్వం, వారి సమస్యలను అర్థం చేసుకోవాల్సిన పాలకులు, ఆ బాధలను చిన్నచూపు చూడడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. చరిత్ర చెబుతోంది–1789 ఫ్రెంచ్ విప్లవం ఆకలిని హేళన చేసిన రాజరికానికి వ్యతిరేకంగా పుట్టింది. 1917 రష్యా విప్లవం కార్మికుల బాధను నిర్లక్ష్యం చేసిన పాలకులను కూల్చింది. 2011 అరబ్ స్ప్రింగ్ యువత గొంతును అణచివేయా లన్న ప్రయత్నాలకు ప్రతిస్పందన. ఇప్పుడు భారతదేశంలో డిజిటల్ వేదికపై కనిపిస్తున్న "కాక్‌రోచ్ జనతా" కూడా అదే హెచ్చరికను మళ్లీ వినిపిస్తోంది.

ఈ ఉద్యమం వెనుక ప్రధాన శక్తి నిరుద్యోగం. డిగ్రీలు, పీజీలు, డాక్టరేట్లు పూర్తి చేసినా ఉద్యోగ హామీ లేకుండా వేలాది యువకులు నిరాశలో మగ్గుతున్నారు. పోటీ పరీక్షల నోటిఫికేషన్లు ఆలస్యం కావడం, పరీక్షల రద్దు, పేపర్ లీకులు, తాత్కాలిక ఉద్యోగాల పెరుగుదల–ఇవి యువతలో తీవ్ర అసహనాన్ని పెంచుతున్నాయి. ఒకప్పుడు రోడ్లపై నిరసనలు తెలపడం వారి మార్గమైతే, ఇప్పుడు సోషల్ మీడియా వారి యుద్ధభూమిగా మారింది. ఒక మీమ్, ఒక రీల్, ఒక వైరల్ పోస్టు–ఇవే ఇప్పుడు నిరసన ఆయుధాలు.

భారతదేశం ప్రపంచంలో అత్యధిక యువ జనాభా కలిగిన దేశం. దేశ ఓటర్లలో సగానికి పైగా యువతే. కానీ రాజకీయ వ్యవస్థ ఇప్పటికీ వారిని కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తోంది. వారి ఉద్యోగం, వారి జీవన నాణ్యత, వారి మానసిక ఆరోగ్యం, వారి భవిష్యత్తు గురించి స్పష్టమైన సమాధానాలు ఇవ్వడంలో విఫలమవు తోంది. ఈ నేపథ్యంలో "కాక్‌రోచ్ జనతా" ఒక డిజిటల్



తిరుగుబాటుగా అవతరించడం ఆశ్చర్యం కాదు.

ఇది ఎందుకు ప్రత్యేకమంటే–ఈ ఉద్యమానికి ఒకే నాయకుడు లేడు, ఒకే కార్యాలయం లేదు, ఒకే పార్టీ నిర్మాణం లేదు. ఇది ఒక భావోద్వేగ సమూహం. ఒకే సమస్యతో బాధపడుతున్న లక్షలాది మంది యువత, ఒకే హేళనను తమ గుర్తింపుగా మార్చుకున్నారు. బొద్దింక ఎంత నాశనం చేసినా మళ్లీ కనిపిస్తుంది. అదే రూపకాన్ని యువత తమ రాజకీయ ప్రతిఘటనగా మలుచుకుంది. "కాక్‌రోచ్ ఈజ్ బ్యాక్" అనే నినాదం, నిజానికి, "మా గొంతును మౌనం చేయలేరు" అనే హెచ్చరిక.

ఈ పరిణామం సాంప్రదాయ రాజకీయ పార్టీలకు ఒక పెద్ద పాఠం నేర్పుతోంది. గతంలో ప్రజలతో మాట్లాడటానికి సభలు, పోస్టర్లు, ర్యాలీలు అవసరమయ్యేవి. ఇప్పుడు ఒక మొబైల్ ఫోన్ చాలు. ప్రతి యువకుడు ఒక మీడియా వేదిక. ప్రతి సోషల్ మీడియా ఖాతా ఒక రాజకీయ ప్రచార కేంద్రం. ప్రతి మీమ్ ఒక వ్యతిరేక నినాదం. రాజకీయాలు ఇక పెద్దల ఆట కాదు; స్మార్ట్‌ఫోన్ పట్టుకున్న యువత చేతుల్లోకి మారిపోయాయి.

"కాక్‌రోచ్ జనతా" మరో వాస్తవాన్ని బయటపెట్టింది–వ్యంగ్యం ఇప్పుడు రాజకీయ భాషగా మారింది. ఒకప్పుడు రాజకీయ నాయకుల ప్రసంగాలు ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేవి. ఇప్పుడు 30 సెకన్ల వ్యంగ్య వీడియోలు, ఒక వైరల్ హ్యాష్‌ట్యాగ్ ప్రభుత్వాలను సమాధానం చెప్పేలా చేస్తున్నాయి. వ్యంగ్యం అంటే కేవలం నవ్వు కాదు; అది సమాజం తన బాధను బయటపెట్టే ఒక పద్ధతి. ప్రజలు నవ్వుతున్నప్పుడు కూడా వాళ్లు లోపల ఏడుస్తుండొచ్చు. "కాక్‌రోచ్ జనతా" అదే బాధకు ప్రతిబింబం.

ఇక్కడ మీడియా పాత్ర కూడా ప్రశ్నార్థకమే. ప్రధాన మీడియా యువత సమస్యల కంటే రాజకీయ ప్రచారాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందనే విమర్శలు పెరుగుతున్నాయి. అందుకే యువత ఇప్పుడు టీవీ చర్చల కంటే యూట్యూబ్ లైవ్‌లను, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌ను, స్వతంత్ర కంటెంట్ క్రియేటర్లను నమ్ముతోంది. సమాచార నియంత్రణ కూడా సాంప్రదాయ మీడియా చేతుల్లో నుంచి జారిపోతోంది. ఇదే డిజిటల్ ప్రజాస్వామ్యం.

"కాక్‌రోచ్ జనతా" నిజంగా ఒక రాజకీయ పార్టీగా మారుతుందా? అది ఎన్నికల్లో పోటీ చేస్తుందా? ఇవి ఇప్పుడే చెప్పలేని విషయాలు. కానీ అది ఇప్పటికే ఒక సాంస్కృతిక ఉద్యమంగా మారిపోయింది. అవమానాన్ని ఆత్మగౌరవంగా మార్చుకున్న ఒక తరపు గుర్తింపుగా నిలిచింది. "మా సమస్యలను వినండి, లేకపోతే మా వ్యంగ్యం మీ రాజకీయాలను మింగేస్తుంది" అనే స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. ప్రజాస్వామ్యంలో వ్యంగ్యాన్ని శత్రువుగా చూడకూడదు. వ్యంగ్యం ప్రజల అసంతృప్తికి అద్దం. ప్రజలు నవ్వడం ఆపిన రోజు ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది. ఎందుకంటే వ్యంగ్యం ఉన్నచోటే ప్రశ్న ఉంటుంది. ప్రశ్న ఉన్నచోటే ప్రజాస్వామ్యం బతుకుతుంది. భారత రాజకీయ వ్యవస్థ ఇప్పుడు ఒక కీలక మలుపు వద్ద ఉంది. యువతను వినాలా? లేక వారి బాధలను హేళన చేయాలా? అనే నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఇది. నిరుద్యోగా న్ని సరదాగా తీసుకోవడం, ప్రశ్నించే వారిని అవమానించడం, యువతను చిన్నచూపు చూడడం–ఇవి భవిష్యత్తులో మరింత పెద్ద డిజిటల్ తిరుగుబాట్లకు దారి తీసే ప్రమాదం ఉంది. "కాక్‌రోచ్ జనతా గర్జన" చివరికి ఒక గొప్ప హెచ్చరిక. ఇది కేవలం ఒక మీమ్ కాదు. ఒక తరం మానసిక స్థితి. ఒక నిరుద్యోగి కేక. ఒక మధ్యతరగతి ఆవేదన. ఒక సామాజిక వ్యంగ్య విప్లవం. హేళనలో పుట్టిన కోపం, డిజిటల్ యుగంలో విప్లవంగా మారిన కథ.

యువతను చిన్నచూపు చూడొద్దు. వారి బాధలను అవమానించొద్దు. ఎందుకంటే డిజిటల్ యుగంలో ఒక ఫోన్, ఒక ఆలోచన, ఒక హ్యాష్‌ట్యాగ్ చాలు–ఒక కొత్త రాజకీయ యుగాన్ని ప్రారంభించడా నికి. ఇదే "కాక్‌రోచ్ జనతా" ఇచ్చిన అతిపెద్ద సందేశం.

డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం



## పేట ఐకెపి కార్యాలయం ఎదుట వీవోఏల ఆందోళన



**పెద్దశంకరంపేట, మే 23 (జనం సాక్షి) :** తమకు వేతనాలు పెంచాలని కోరుతూ పెద్ద శంకరంపేట ఐకెపి కార్యాలయం ఎదుట విఓఏలు శనివారం తమ నిరసన వ్యక్తం చేశారు.. ఐకెపి లో పనిచేస్తున్న తమకు సీసీ లుగా పదోన్నతులు కల్పించాలని.. తమకు జీతాలు ప్రభుత్వం వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య భీమాశ్రీ పథకం వర్తింపచేయాలని. ట్యాబులు అందించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విఓఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలనీలో సమస్యలు పరిష్కరించాలి



**అమీన్పూర్, మే 23 (జనం సాక్షి) :** అమీన్పూర్ బీరంగూడ డివిజన్ పరిధిలో ఉన్న కాలనీలో సమస్యలను పరిష్కరించాలని అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ని కోరారు. శనివారం ఆయా కాలనీల ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్పూర్ బీరంగూడ డివిజన్ పరిధిలో ఉన్న కాలనీలో ముఖ్యంగా రోడ్లు, విద్యుత్ దీపాలు, మురుగు కాలువలు, తాగునీటి సమస్యలు ఉన్నాయన్నారు. కాలనీలో ఉన్న సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ సభ్యులు భాస్కర్, ఏఎస్ రావు, విష్ణు, విజయ్, మల్లేశం వంశీ, రవి తదితరులు ఉన్నారు.

# ఫీజుల రీయంబర్స్‌మెంట్ స్కీం ఎత్తివేసే కుట్రలు మానుకోవాలి

**ముషీరాబాద్, మే 23 (జనం సాక్షి) :** ఫీజుల రియంబర్స్మెంట్ స్కీము ఎత్తివేయాలని ప్రభుత్వం చేస్తున్న కుట్రలు మానుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని పలువురు నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు కాచిగూడ మహారాజ్ హోటల్ లో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మాజీ స్పీకర్ మధుసూదన్ చారిలు హాజరై మాట్లాడారు. ఫీజుల రియంబర్స్ మెంట్ స్కీం పెట్టిన తర్వాత తెలుగు రాష్ట్రాలలో పేద వర్గాలు ఉచితంగా ఉన్నత విద్యా, వృత్తివిద్యా కోర్సులు చదువుతుంటే అగ్రకులాల ప్రభుత్వాలు ఓర్వలేక పోతున్నాయని విమర్శించారు. విద్యా అనేది రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జ్ ఒక తీర్పులో విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసుకోవాలని, ప్రభుత్వం మంజూరు చేసిన తర్వాత వాపస్ ఇవ్వాలని తీర్పు చెప్పిందన్నారు. కోర్టు తీర్పు ప్రకారం చాలా కాలేజీలు విద్యార్థులను ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తూ ఫీజులు వసూలు చేస్తున్నాతన్నారు. కోర్టు తీర్పు ప్రభావం వలన శ్రీ ఇందు కాలేజీ యాజమాన్యం ఒత్తిడి వలన ప్రణీత్ అనే బిటెక్ 3సంవత్సరాల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నారు. ఇదే పరిస్థితి అన్ని కాలేజీలలో ఉన్నదన్నారు. కేసు కోర్టులో నడుస్తుండగా, ఇంకొకవైపు ప్రభుత్వం +ూ.చీ. 07ను ఏప్రిల్ 30న జారి చేసిందనీ, ఈ +ూ చూడడానికి బాగానే ఉంది కాని పేద వర్గాల చదువుకోకుండ చేసే కుట్ర ఇందులో ఉందన్నారు. ఈ జీవో ప్రకారం ఫీజులు / స్కాలర్ షిప్ విద్యార్థుల ఖాతాలో వేయాలని యుంది. విద్యార్థుల ఖాతాలో ఫీజులు వేస్తె కాలేజి యాజమాన్యాలు అడ్మిషన్లు ఇవ్వడానికి కాలేజి యాజమాన్యాలు ఎందుకు అంగీకరిస్తారు? వారి ఫిజులు ఎవరు చెల్లిస్తారు? ఇంకొక వైపు కాలేజి యాజమాన్యాలు విద్యార్థుల వద్ద ఫీజులు వాసులు చేయరాదని అదేచించారు. ఇది ఆచరణ సాధ్యామా! ఇది పరస్పర విరుద్ధంగా యుందనీ చెప్పారు. కావున +ూ ను పూర్తిగాఉపసంహరించుకోవాలనీ, గతంలో మాదిరిగానే ఈ స్కీమును అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఫీజులు కట్టే సోమతా ఉంటే ఈ స్కీమును ప్రభుత్వం ఎందుకు పెడుతుంది. పైగా ఈ స్కీము పెట్టిన తర్వాత పేదవారు ఉన్నత విద్య, సాంకేతిక విద్య చదువుకోవడానికి ముందుకు వస్తున్నారనీ, ఈ స్కీము పెట్టిన తర్వాత సమాజంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చిందనీ చెప్పారు.



కానీ అందుకు విరుద్ధంగా హైకోర్టు సింగిల్ జడ్జ ఇలా తీర్పు ఇవ్వడం అన్యాయం దీనితో పేద కులాల వారు చదువు కోవడం ఇబ్బందిగా తయారైందనీ అన్నారు. దీనితో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారనీ అన్నారు. ఈ స్కీము పెట్టిన తర్వాత సమాజంలో చాలా మార్పు వచ్చిందనీ, గత 18 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ స్క్రిము వలన రెండు తెలుగు రాష్ట్రాలలో 2కోట్ల కుటుంబాలు బాగుపడ్డాయనీ చెప్పారు. గ్రామాలలో సర్వే చేస్తే 80 శాతం ఇళ్లలలో మగ పిల్లలు, ఆడపిల్లలు ఉన్నత విద్య చదివిన వారు - చదువుతున్న వారు ఉన్నారు. ఇది సమాజంలో గొప్ప మార్పు తెచ్చిందనీ చెప్పారు. ఈ స్కీం పెట్టిన తర్వాత సమాజంలో విప్లమాత్మకమైన మార్పు వచ్చిందనీ, ఈరోజు రోడ్లు వేసే దగ్గర, ఇండ్లు కట్టే దగ్గర మన లేబర్ వారు దొరకడం లేదనీ, బీహార్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్గడ్, ఒరిస్సా, బీహార్ నుంచి వచ్చిన లేబర్ ను వచ్చి పనిచేస్తున్నారనీ,ఇది కండ్ల ముందు కనిపిస్తున్న సత్యం అని అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఉన్నత విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. లక్షలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా రిటీ విద్యార్థులు రూపాయి ఖర్చు లేకుండా ఇంజినీరింగ్, మెడిసిన్, ఇతర వృత్తి విద్య కోర్సులు పూర్తి చేసి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి, వివిధ రంగాల్లో రాణించడంతో తమ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి కారణమయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పదకంకు ఏటా 2 కోట్లు 50 లక్షలు కేటాయింపు సరిపోతాయి. తెలంగాణలో ఐటీ రంగం అభివృద్ధి చెంద డంలో ఈ పథకం ముఖ్యపాత్ర పోషించిందన్నారు. హైదరాబాద్ నగరం ఐటీ హబ్ గా ఎదిగింది. దాని ఆధారంగా రియల్ ఎస్టేట్ రంగం వేగంగా అభివద్ధి చెందింది. ఈ సంక్షేమ పథకం ద్వారా రూపుదిద్దుకున్న నైపుణ్యం కలిగిన పట్టభద్రుల లభ్యత వల్ల ఇవన్నీ పరోక్షంగా సాధ్యమయ్యాయనీ అన్నారు. ఫలితంగా రాష్ట్ర తలసరి ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందనీ అభివర్ణించారు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకం అటకెక్కిందనీ, నేటికి దాదాపు రూ.10 వేల కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయన్నారు. చిన్న మొత్తాల్లో బకాయిలు ఉన్న డిగ్రీ, జూనియర్ కళాశాలలకు కూడా ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఫలితంగా ప్రస్తుతం ఉన్నత విద్యా వ్యవస్థలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నెల కొందన్నారు. ప్రభుత్వం నుంచి చెల్లింపులు రాకపోవడంతో కళాశాలలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయనీ, అడ్మిషన్లు సమయంలో కాలేజీలతో చదువుతున్నప్పుడు కాని లేదా కోర్సు పూర్తియిన తర్వాత టి సి తీసే సమయంలో విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేయరాదని ప్రభుత్వం జీవో 18 మరియు 50 అలాగే ఇతర అనేక +ూ లతో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఉన్నవనీ, అఖిల భారత సాంకేతిక విజ్ఞాన సంస్థ, అలాగే ఖ+జ ఆదేశాలు యున్నవన్నారు. సుప్రీంకోర్టు - హైకోర్టు ఉత్తర్వులు ఉన్నవనీ చెప్పారు. ఫీజులు కట్టే సోమత లేని వారి కోసం పేదవారు చదువుకోవాలని ఉద్దేశంతో ఈ స్కీము పెట్టడం జరిగిందన్నారు. కోర్టులో విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసుకోవాలని తీర్పు రాగానే, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, పరీక్షా సమయంలో హాల్ టికెట్లు ఇవ్వడం లేదనీ, సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారన్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. కొత్తగా జారి చేసిన జీవో నెం. 07ను ఉపసంహరించుకోవాలనీ, పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు. హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పుపై ఫుల్ బంచ్ కు అప్పీల్ చేయాలనీ డిమాండ్ చేశారు. పెండింగు ఫీజుల బకాయిలు 8 వేల కోట్లు వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్, బిజెపి, బీఎస్పీ, ఆప్, బిజెపి ఓబీసీ మోర్చా, రిపబ్లిక్ పార్టీ నాయకులూ, 34 బి.సి కుల సంఘాలు, 18 బి.సి సంఘాల నాయకులూ అనంతయ్య, రాజేందర్, కడారి శివ కుమార్ యాదవ్, అంజి గౌడ్, వంశీ కృష్ణ, నిఖిల్ పటేల్, రియాజ్, భార్గవ్, సంజీవ్, అశోక్, భరత్, శివ కిరణ్, సాయి కృష్ణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో అక్రమ హోర్డింగ్స్‌పై ఉక్కుపాదం

- వాణిజ్య సంస్థలకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి
- రోడ్లపై చెత్త వేస్తే చర్యలు
- ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి హెచ్చరిక

**బోడుప్పల్, మే 23 (జనంసాక్షి) :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనుమతి లేకుండా హోర్డింగులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మాల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి హెచ్చరించారు. శనివారం బోడుప్పల్ పరిధిలోని కేశవ్ నగర్, హనుమాన్ నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, వెస్ట్ హనుమాన్ నగర్ ప్రాంతాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బోడుప్పల్ డిప్యూటి కమీషనర్ శైలజ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమాన్ నగర్ కాలనీలోని వాణిజ్య సంస్థలను తనిఖీ చేసిన కమిషనర్, ట్రేడ్ లైసెన్సులు లేని దుకాణాలపై ఆరా తీశారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం ప్రతి వ్యాపార సంస్థ తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ పొందాలని, వాటిని ప్రజలకు కనిపించేలా దుకాణాల ముందు ప్రదర్శించాలని అధికారులకు ఆదేశించారు. కేశవ్ నగర్ రోడ్ నెంబర్-3, బృందావన్



కాలనీల్లో ఖాళీ స్థలాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త అక్రమంగా పారవేయడాన్ని గమనించిన కమిషనర్, సంబంధిత ప్లాట్ యజమానులతో మాట్లాడి వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమ డంపింగ్ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బోడుప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్క్, జిమ్ పరికరాలను పరిశీలించిన కమిషనర్, పనిచేయని పరికరాలను మరమ్మతు చేయాలని, అవసరమైతే కొత్త పరికరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. హనుమాన్ నగర్ కాలనీలో కొనసాగుతున్న జనగణన కార్యక్రమాన్ని సమీక్షించిన ఆయన, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లతో మాట్లాడి పనుల పురోగతి, హాజరు, ఫీల్డ్ స్థాయి వివరాలు తెలుసుకున్నారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లు లేదా అందుబాటులో లేని కుటుంబాలను తిరిగి సంప్రదించి ఒక్క ఇంటిని కూడా మిస్ కాకుండా ఖచ్చితమైన డేటా సేకరణ చేపట్టాలని సూచించారు. వెస్ట్ హనుమాన్ నగర్, బృందావన్ కాలనీల్లో విద్యుత్ స్తంభాలు, ప్రజా గోడలపై అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన అక్రమ హోర్డింగ్స్, ప్రకటన బోర్డులను వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజా ప్రదేశాల దుర్వినియోగాన్ని అరికట్టి పరిశుభ్రతను కాపాడాలని స్పష్టం చేశారు. అర్బన్ పార్క్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, మొక్కల నాటకం, మౌలిక సదుపాయాల కల్పన, స్వచ్ఛ భారత్, హరిత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో మెయింటెనెన్స్ ఈఈ రమేష్ బాబు, డీఈలు, ఏఈలు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సెన్సస్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## చేర్యాల పట్టణంలో దొంగల హల్ చల్

- ఒకేరోజు రెండు చోట్ల చోరీకి పాల్పడ్డ దుండగులు



**చేర్యాల, మే 23 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలోని ఎప్పుడూ మెయిన్ రోడ్ రద్దీగా ఉంటూ వాహనాల రాకపోకలతో నిత్యం ప్రజలు,వాహనదారులు తిరుగుతూనే అంటారు. అలాంటి మెయిన్ రోడ్డుకు పక్కనే ఉన్న రెండు ప్రాంతాలలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగలతనానికి పాల్పడ్డారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న ఈ యాంసాని కృష్ణమూర్తి ఇంట్లో ఎవరూ లేనిసమయంలో రూ.90వేలు ఎత్తుకెళ్లారు. పక్కనే ఉన్న ఎస్ మార్ట్, దక్కన్ చాయ్ హోటల్లో వరుసగా చోరీ చేశారు. ఈ చోరిలో ఎంత వరకు సొమ్ములు, డబ్బులు, వస్తువులు పోయాయని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. దొంగతనం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే చేర్యాల సిఐ రమేష్ నాయక్, ఎస్సై అపూర్వ రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి తదుపరి విచారణ చేపట్టారు.

# అల్వాల్ సర్కిల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



**అల్వాల్, మే 23 (జనంసాక్షి) :** రాబోయే ఎన్నికల్లో అల్వాల్ సర్కిల్ పరిధిలోని మొత్తం ఆరు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేలా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి తోట లక్ష్మీకాంతరెడ్డి పిలుపునిచ్చారు. మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు 190 (తుర్కపల్లి), 191 (మచ్చ బొల్లారం) డివిజన్ల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని మాజీ కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ కార్యాలయంలో నిర్వహించారు. బొబ్బిలి సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తొలుత ఇటీవల రెండు డివిజన్లకు నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులను సభకు పరిచయం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని, కలిసికట్టుగా అడుగులు వేస్తూ ఎన్నికల్లో పార్టీ విజయానికి బాటలు వేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్, నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, సీఎల్ యాదగిరి, ఏ-బ్లాక్ అధ్యక్షుడు శేఖర్, లడ్డు రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ గౌడ్, సర్వేష్ యాదవ్, రాజేందర్ యాదవ్, గౌస్ షేక్, బాల్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కొండయ్య, నవీన్, కొండల్ రెడ్డి, బబ్లు, సురేందర్ రెడ్డి, దేవేందర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీవోఏలకు కనీస వేతనం 26 వేలు పెంచాలి

**నవాబుపేట్, మే 23 (జనం సాక్షి) :** నవాబుపేట్ మండల కేంద్రంలోని ఐకెపిలో పనిచేస్తున్న వివో ఏ లకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలి. అర్హత ఉన్న వివో ఏ లకు సీసీలుగా వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని నవాబుపేట్ వివోఏల సంఘం అధ్యక్షురాలు జయమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవాబుపేట్ మండలంలోని వివోఏల సమస్యలు పరిష్కరించాలని కొనసాగుతున్న సమ్మె శనివారం ఆరవ రోజు చేరుకుంది. ఈ నిరాస కొనసాగుతున్న కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వంట వ ర్పు చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం వివో డీలర్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు, ప్రాజెక్టు డైరెక్టర్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా కనీస వేతనం 26 వేలు అర్హులందరికీ సిసిలుగా ప్రమోషన్లు, సాధారణ భీమా ఐదు లక్షలు కల్పించి హెచ్ఆర్సీ వర్తింపజేయాలన్నారు. జీవో నెంబర్ 58 వెంటనే



సవరించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి పని ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వివోఏలు. మండల వివోఏల కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి మేకల జగన్, మండల కోశాధికారి రమాదేవి, వివో ఏలు నాగరాణి,విమల,లక్ష్మీ, లావణ్య, స్వప్న,సుజాత,రాజు, మహేందర్, ఎల్లారెడ్డి, సుమలత, సుగుణ, కవిత,రాజ్యలక్ష్మి, గాయత్రి, విజయ, సుజాత, శోభ, వివిధ గ్రామాల వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే దీక్షకు సిద్ధం

- జిహెచ్ఎంసి ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడతాం
- తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- రెండో రోజు కొనసాగిన సెంట్రింగ్ కార్మికుల మహాధర్నా

**ముషీరాబాద్, మే 23 (జనం సాక్షి) :** సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కార్మికులతో పాటు తానూ ధర్నాకు కూర్చుంటానని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద శనివారం రెండో రోజు కొనసాగిన గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ ధర్నాలో ఎల్బీనగర్, కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, వివేకానంద గౌడ్, జనసేన పార్టీ కూకట్పల్లి ఇన్చార్జి సుధీర్, బిజెపి నాయకులు తాడూరు, శ్రీనివాస్, సిపిఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ హైదరాబాద్ లో అద్దాల మేడలు



కనిపిస్తున్నాయాంటె సెంట్రింగ్ కార్మికుల కృషే నన్నారు. సెంట్రింగ్ కార్మికులు లేకుంటే ఈ అద్దాల మెడలో ఎక్కడవని అన్నారు. తాళ్లు కట్టుకొని గాలిలో వేలాడుతూ ప్రాణాలు ప్రాణంగా పెట్టి పనిచేస్తున్న సెంట్రింగ్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించాలన్నారు. లేనిపక్షంలో రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడంఖాయమన్నారు. గుంపు మేస్త్రి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలు ఆగమవుతున్నారని, అందుకే గుంపు మేస్త్రి హఠావో తెలంగాణ బచావో అని పిలుపునిచ్చారు. హైడ్రా వచ్చిన తర్వాత నోటీసులు లేకుండా ఇండ్లను కూల్చివేస్తున్నారని ఆరోపించారు. దీంతో సెంట్రింగ్ పని చేస్తున్న కార్మికులు మెటీరియల్ విషయంలో ఎంతో నష్టపోతున్నారన్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సెంట్రింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామనీ హామీ ఇచ్చారు. మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా లేరని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వానికి దోచుకోవడమే తప్ప ప్రజల సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. ఇది ప్రజా పాలన కాదు రాక్షస పాలనని మండిపడ్డారు. 15 రోజుల్లో సెంట్రింగ్ కార్మికుల సమస్య సమస్యలు పరిష్కరించకుంటే చలో సెక్రటేరియట్, చలో అసెంబ్లీ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అధికమైన ఎండ, వేడిని సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున పాల్గొన్న సెంట్రింగ్ కార్మికులకు బోరబండ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాక్సూద్ ఉచిత భోజన మంచినీటి సదుపాయాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పి కృష్ణ, చైర్మన్ పరశురాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి చాంద్పాషా, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల ప్రవీణ్, కనకరాజు గౌడ్, మహమ్మద్ అహ్మద్,మహమ్మద్ మక్సూద్, వెంకటేష్, అమీరుద్దీన్, ఫక్రుద్దీన్ లతోపాటుగా వందలాదిమంది సెంట్రింగ్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి



**గద్వాల నడిగడ్డ, మే 23 (జనం సాక్షి) :** ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని టాస్క్ ఫోర్స్ డిఎస్పి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లా పౌరసరఫరల శాఖ అధికారులతో కలిసి గద్వాల మండలం చెనుగోనుపల్లి, నది అగ్రహారం, వెంకంపేట, అనంతపురం,ఎర్రవల్లి మండలం కొండేరు, తిమ్మాపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం పడే సూచనలు ఉన్నందున ఆరబెట్టిన ధాన్యం తేమ శాతంను పరిశీలించి ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సంబంధిత కేంద్రం ఇన్చార్జీలకు సూచించారు. అదేవిధంగా రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేలా ఓపిఎంఎస్ ను ఆన్లైన్లో త్వరగా ఎంటర్ చేయాలని ఆదేశించారు. అలాగే గన్ని సంచులు కొరత లేకుండా చూడాలన్నారు. ఈ పర్యటనలో టాస్కోర్స్ సిఐ పండరి, ఎస్సై వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ డీటీ ప్రశాంత్, తదితరులున్నారు.

జనంసాక్షి www.janamsakshi.org
ఆదివారం 24 మే 2026

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

• అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్

**వనపర్తి బ్యూరో, మే 23 (జనం సాక్షి) :** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఆటంకాలు లేకుండా, అత్యంత వేగంగా పూర్తి చేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ ఆదేశించారు. శనివారం ఆయన వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే వీపనగండ్ల గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిల్వలను, తూకం ప్రక్రియను పరిశీలించి అధికారులకు, రవాణా కాంట్రాక్టర్లకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వర్షం పడే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచి, ధాన్యం రాశులపై కప్పి ఉంచాలని సూచించారు. రైతులకు


ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు

తరలించేందుకు తగినన్ని లారీలను, వాహనాలను వెంటనే ఏర్పాటు చేయాలని వాహన కాంట్రాక్టర్లను గట్టిగా ఆదేశించారు. రవాణాలో ఎలాంటి ఆలస్యాన్ని సహించేది లేదన్నారు. వీపనగండ్ల గోదామును పరిశీలించిన ఆయన, వాహనాల అన్‌లోడింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి తహసీల్దార్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. గోదాముకు వచ్చే వాహనాలకు క్రమపద్ధతిలో టోకెన్లు జారీ చేసి, టోకెన్ నంబర్ల ప్రకారమే అన్‌లోడింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. గోదాముల్లో ధాన్యపు బస్తాల అన్‌లోడింగ్, స్టాకింగ్ పనుల కోసం అవసరమైన సంఖ్యలో హమాలీలను (కార్మికులను) మరియు అవసరమైన ఇతర పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని గోదాము నిర్వాహకులకు స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బక్రీద్‌ను శాంతిగా జరుపుకోవాలి

• ఎస్పీ వినీత్




**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 23 (జనం సాక్షి) :** బక్రీద్ పండుగను నారాయణపేట జిల్లాలో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా టీమ్ బక్రీద్ నారాయణపేట ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పరిశుభ్రత పాటించండి, రోడ్లపై చెత్త వేయవద్దు అనే అవగాహన బ్యానర్లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సామాజిక చైతన్యం కల్పిం చడం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్న టీమ్ బక్రీద్ సేవలను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు అబ్దుల్ సలీం అడ్వకేట్, అమీర?్దీన్ అడ్వకేట్, మహ్మద్ తఖీ చాంద్, సర్ఫరాజ్ హుస్సేన్ అన్సారీతో పాటు టీమ్ బక్రీద్ సభ్యులు మరియు కన్వీనర్లు ఫారూఖ్ అహ్మద్, అనీస్ గద్వాల్, హాఫిజ్ మహ్మద్ తఖీ, నజీర్ షాపూరి తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు అన్నివసతులు కల్పించాలి

• ఉపాధి పనులను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 23 (జనం సాక్షి) :** ఉపాధి కూలీలకు అన్ని వసతులు కల్పించా లనీ జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. నారాయణ పేట జిల్లా ఉట్కూర్ మండల కేంద్ర సమీపంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉట్కూర్ సమీపంలో ఫీడర్ ఛానెల్ పనుల వద్దకు వెళ్లిన కలెక్టర్ అక్కడ ఉపాధి కూలీలతో మాట్లాడారు. వేసవి దృష్ట్యా కూలీలు ఉదయం 5:30 వరకు పనికి రావాలని, ఎండ తీవ్రత పెరిగే లోపు మళ్ళీ తిరిగి ఇంటికి వెళ్లవచ్చని కూలీలకు ఆమె సూచించారు. రోజుకు ఎంత కూలీ పడుతుందని వారిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు కనీస వసతి సదుపాయాలు కల్పించాలని, తాగునీరు తరచూ తీసుకునేలా కూలీలకు చెప్పాలని ఏ పీ వో కు తెలిపారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఉపాధి కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉట్కూర్ పెద్ద గ్రామ పంచాయతీ అని, ఉపాధి హామీ పనికి కనీసం 150 మంది అయినా ఉండా లని ఏ. పీ.వో ను ఆదేశిం చారు. మండలంలోని వల్లంపల్లి, బిజ్వార్, నాగిరెడ్డి పల్లి గ్రామాల్లో ఉపాధి పనులలో కూలీల సంఖ్య చాలా తక్కువ ఉందని, సోమవారం నుంచి కూలీల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓ కు సూచించారు. ఉపాధి హామీ పనులు, కూలీల సంఖ్యా వివరాల రోజువారీ నివేదికను తనకు పంపించాలని కలెక్టర్ డిఆర్డిఏ వెంకట్ రాములు ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ సర్పంచ్ రేణుకా భరత్, ఎంపీవో,ఏ పీ వో తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న, వరి ధాన్యమును గోదాములకు తరలించాలి

• బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావు

**మల్దకల్, మే 23 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ కేంద్రంలో శనివారం తాసిల్దార్ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు బి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో రైతుల మొక్కజొన్న,వరి ధాన్యమును వెంటనే కొనుగోలు చేసి గోదాములకు తరలించాలని వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు పిలుపుమేరకు రాష్ట్రంలో మండలాలలో ఉన్న రైతుల మొక్కజొన్న,వరి కొనుగోలు కేంద్రాలలో గత 50 రోజుల నుండి ఆరుగాలం కష్టపడినటువంటి ధాన్యమును అమ్ముకోవడానికి వచ్చిన రైతుల నుంచి ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయకుండా గోనె సంచులు ఇవ్వకుండా కొనుగోలు చేసినప్పటికీ 20 రోజులకు పైగా లారీలు లేవని కొనుగోలు సెంటర్లలోని ఉంచడం ఈ విధంగా రైతులకు వర్షాకాలం సంభవిస్తున్నది. ఎండలకు వానలకు ధాన్యం తడిసి ముద్దయి పూర్తిగా దెబ్బతింటున్నది. వారి బాధ రైతులగోస ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టదా రైతుల ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ వారి ధాన్యానికి సంబంధించిన డబ్బు నెలలు గడుస్తున్నా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం లేదు. వారు పంటకి అప్పులు తెచ్చుకొని నానా బాధలు పడుతున్నారు. వారికి



వెంటనే రైతుల ఖాతాలో డబ్బు వెంటనే జమ చేయాలని లేని పక్షంలో భవిష్యత్తులో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. వెంటనే రైతుల యొక్క బాధనుతీర్చాలని ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబిజెపి సీనియర్ నాయకుడు పాల్వాయి రాముడు,జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా కౌన్సిలర్ సభ్యుడు రెడ్డప్ప, దామవెంకటేష్,తిమ్మప్ప, అయ్యన్న,కిషోర్,చంటి, గోకారి,టైలర్ లక్ష్మీనారాయణ,తాయన్న, ఈరన్నగౌడ్,ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన పకడ్బందీగా చేపట్టాలి



**పెద్దశంకరంపేట, మే 23 (జనం సాక్షి) :** పెద్ద శంకరంపేట మండలంలో జన గణన పకడ్బందీగా చేపట్టాలని పెద్ద శంకరంపేట తాసిల్దార్ ప్రభువు దాస్ అన్నారు. శనివారం తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో జన గణన చేస్తున్న ఎన్నియుమారేటర్లతో సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. జనగణనా లో ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులకు అడిగి తెలుసుకోవాలన్నారు. ఇంటింటికి తిరుగుతూ జనగణన పారదర్శకంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగణన సూపర్వైజర్లు అశోక్ రెడ్డి కుమార్.. ఎన్ యు మరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రత అందరి బాధ్యత

• ఏసిపి శ్రీనివాస్ కుమార్

• రూ.50 లక్షల విలువ చేసే బంగారం రికవరీ, బాధితులకు అప్పగింత

**అమీన్పూర్, మే 23 (జనం సాక్షి) :** ఇల్లు, కాలనీల్లో దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రామచంద్రపురం ఏసిపి శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు. శనివారం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ బృందావన్ కాలనీలో జరిగిన ఓ దొంగతనం కేసులో రూ. 50 లక్షలు విలువచేసే బంగారం రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీవాసులకు సిసి కెమెరాలు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని హిల్ టాప్ కాలనీలో ఉండే వెంకట్ రమణ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లారు. ఊరు నుంచి వచ్చిన తర్వాత ఇంట్లో చూడగా దొంగతనం జరిగినట్టు గుర్తించారు. వెంటనే అమీన్పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్ ఆధ్వర్యంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ బృందంతో కేసు దర్యాప్తు ప్రారంభించారు. వెంకటరమణ ఇంటి పక్కన ఉండే



సత్యనారాయణ ఇంట్లో సీసీ కెమెరాలు ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేయగా దొంగను గుర్తించారు. ఎల్ బి నగర్లో దొంగను పట్టుకుని బంగారం రికవరీ చేశామన్నారు. పోలీసు వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పెరిగేందుకు న్యాయ వ్యవస్థ తో చర్చించి రికవరీ చేసిన బంగారాన్ని బాధ్యులకు అందజేశామని తెలిపారు. ఈ బంగారం రికవరీలో ముఖ్యపాత్ర సిసి కెమెరాలదేనని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని భద్రత పెంచుకోవాలన్నారు. త్వరలోనే డిసిపి ఆధ్వర్యంలో పరిసర కాలనీలో సీసీ కెమెరాలు పర్యవేక్షణ నిర్వహిస్తామని తెలిపారు. అవగాహన కార్యక్రమంలో అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సై ప్రభాకర్ ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

## కార్మికుల పోరాటాల ఫలితంగానే కనీస వేతనాల పెంపు


• ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్




**జడ్చర్ల, మే 23 (జనంసాక్షి) :** కార్మికులు రాజీ లేకుండా చేసిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను పెంచిందని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ స్పష్టం చేశారు. పుష్కరకాలం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈ వేతనాల పెంపు ప్రకటన చేయడం కార్మిక వర్గ విజయమని పేర్కొన్నారు. శనివారం జడ్చర్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన కాంట్రాక్ట్ కార్మికుల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని రూ. 26 వేలకు పెంచుతూ నూతన జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జడ్చర్ల ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల చెల్లింపుల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, విచారణతో సంబంధం లేకుండా కార్మికులకు రావాల్సిన మూడు నెలల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు భాగీ కృష్ణ యాదవ్, ఆసుపత్రి యూనియన్ నాయకులు కార్మికులు నరసింహ, నవీన్, భాస్కర్, విజయలక్ష్మి, శివలీల, సుక్కమ్మ, భార్గవి, నీరజ, అలివేల, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

• ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్పూర్, మే 23 (జనం సాక్షి) :** పటాన్చెరు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం అమీన్పూర్ డివిజన్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీలు, విలీన గ్రామాలలో రూ.3.66 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ, అమీన్పూర్ డివిజన్ల పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఆయన తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకుల ద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. హాజరైన మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ వాల్యూ అప్డేషన్ వేగవంతం చేయాలి



**గద్వాల నడిగడ్డ, మే 23 (జనం సాక్షి) :** జిల్లా వ్యాప్తంగా ఉన్న రెవెన్యూ గ్రామాలలో మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. హైదరాబాద్ నుండి చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్, రెవెన్యూ శాఖ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మార్కెట్ వాల్యూ అప్డేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భూభారతి ఐజీఆర్ఎస్ పోర్టల్‌లో ఫామ్ 1, 2, 3, 4లకు సంబంధించిన అప్డేషన్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. జీవో నెంబర్ 44 ప్రకారం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి మార్కెట్ వాల్యూ సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. భూ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకత పెంపుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గద్వాలలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి వీసీలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భూభారతి, ఐజీఆర్ఎస్ అప్డేషన్లను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 23 (జనం సాక్షి) :** నారాయణ పేట జిల్లా ఉట్కూర్ మండల కేంద్ర సమీపంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉట్కూర్ సమీపంలో ఫీడర్ ఛానెల్ పనుల వద్దకు వెళ్లిన కలెక్టర్ అక్కడ ఉపాధి కూలీలతో మాట్లాడారు. వేసవి దృష్ట్యా కూలీలు ఉదయం 5:30 వరకు పనికి రావాలని, ఎండ తీవ్రత పెరిగే లోపు మళ్ళీ తిరిగి ఇంటికి వెళ్లవచ్చని కూలీలకు ఆమె సూచించారు. రోజుకు ఎంత కూలీ పడుతుందని వారిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు కనీస వసతి సదుపాయాలు కల్పించాలని, తాగునీరు తరచూ తీసుకునేలా కూలీలకు చెప్పాలని ఏపీవోకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉట్కూర్ పెద్ద గ్రామ పంచాయతీ అని, ఉపాధి హామీ పనికి కనీసం 150 మంది అయినా ఉండాలని ఏ. పీ.వో ను ఆదేశించారు. మండలంలోని వల్లంపల్లి, బిజ్వార్, నాగిరెడ్డి పల్లి గ్రామాల్లో ఉపాధి పనులలో కూలీల సంఖ్య చాలా తక్కువ ఉందని, సోమవారం నుంచి కూలీల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓకు సూచించారు. ఉపాధి హామీ పనులు, కూలీల సంఖ్యా వివరాల రోజువారీ నివేదికను తనకు పంపించాలని కలెక్టర్ డిఆర్డిఏ వెంకట్ రాములు ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ సర్పంచ్ రేణుకా భరత్, ఎంపీవో, ఏపీవో తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపాలి

• జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక

**మక్తల్, మే 23 (జనంసాక్షి) :** రైతులు ఒకే రకమైన వరి, పత్తి పంటలు సాగు చేయకుండా కూరగాయలు, ఆయిల్ ఫామ్ తోటలు, పండ్ల తోటల సాగుపై మొగ్గు చూపాలని, అలాగే ప్రకృతి వ్యవసాయం చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. శనివారం మక్తల్ మండలం లోని జక్లేర్ గ్రామ సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో గ్రామ భారతి సత్య దర్శనం సహకారంతో ప్రకృతి వ్యవసాయం పై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చాలా మంది రైతులు ప్రకృతి వ్యవసాయం




పై ఆసక్తి చూపుతున్నారని, ఇది శుభ సూచకం అన్నారు. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక స్కీమ్ ప్రవేశ పెట్టిందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ప్రభుత్వ పరంగా సహకరిస్తాం అని ఆమె చెప్పారు. మార్కెటింగ్ చాలా ముఖ్యమని, బ్లాక్, బ్రౌన్ రైస్ ప్రొడక్షన్, ఆర్గానిక్ ఫామ్ లను సింగిల్ బ్రాండ్ మీద తీసుకు వెళ్ళేందుకు అందరి సహకారం అవసరం అన్నారు. అలాగే ఎఫ్. పీ. ఓ, ఎస్ హెచ్ జీల ద్వారా మార్కెటింగ్ లింక్ అవసరమని తెలిపారు. ఆర్గానిక్ ట్యాగ్ తో విక్రయించడానికి పెద్ద పెద్ద మార్కెట్ల లింక్ ఉండాలన్నారు. ప్రకృతి వ్యవసాయ శిక్షణ కేంద్రం ఏర్పాటు కు, ఫౌండేషన్ సభ్యులు అడిగిన వాటికి ప్రభుత్వ పరంగా తన వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, ఫౌండేషన్ సభ్యులు సత్య నారాయణ, రైతులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్



**ములుగు బ్యూరో, మే23 (జనంసాక్షి):** మహిళా శిశు సంక్షేమ శాఖలోని ఐసిడిఎస్ పథకంలో ములుగు జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులను భర్తీ చేయడానికి త్వరలోనే నోటిఫికేషన్ వెల్లడిస్తామని శనివారం జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కమిషనరేట్ నుండి అందిన ఆదేశాల ప్రకారం ఈ నియామకాలను చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుమతితో త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తామని జిల్లా సంక్షేమ అధికారిణి తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని, ఇంటర్మీడియట్ పాసై ఉండాలని, షెడ్యూల్డ్ ఏరియా (ఎస్టీ) అయితే గ్రామ పరిధిలో నివాసి అయి ఉండాలి.నాన్ షెడ్యూల్డ్ ఏరియా అయితే గ్రామ పంచాయితీ పరిధిలో నివాసి అయి ఉండాలని, మున్సిపాలిటీ ఏరియా అయితే సంబంధిత వార్డు నివాసి అయి ఉండాలని, అంగన్‌వాడీ హెల్పర్లకు ఖాళీగా ఉన్న చోట ఇంటర్మీడియట్ చదివిన అంగన్‌వాడీ హెల్పర్లు లేనట్లయితే పదవ తరగతి పాసైన వారికి అవకాశం కల్పించబడునని తెలిపారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, కులం,నివాసం,విద్యార్హతల సర్టిఫికెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, వితంతువులు, దివ్యాంగులైన మహిళలు సంబంధిత ధ్రువ పత్రాలతో దరఖాస్తు చేసుకుంటే వెయిటేజీ ఇవ్వబడుతుందని, అర్హులైన మహిళలు త్వరలో రానున్న నోటిఫికేషన్‌ను గమనించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిణి ఆ ప్రకటనలో కోరారు.

## నిర్మల్ స్వప్న హాస్పిటల్‌కు జీ తెలుగు హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డు



**నిర్మల్ బ్యూరో, మే23 (జనంసాక్షి) :** నిర్మల్ పట్టణంలోని స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు ప్రతిష్టాత్మక జీ తెలుగు న్యూస్ హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డ్-2026' లభించింది. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని రాడిసన్ బ్లూ హోటల్‌లో శనివారం నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో హాస్పిటల్ అధినేతలు డాక్టర్ స్వప్న, డాక్టర్ శశికాంత్ లు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. నిర్మల్ జిల్లాలో అత్యాధునిక వైద్య సేవలను అందిస్తూ ఉత్తమ వైద్య ప్రమాణాలు పాటించినందుకు గాను ఈ అవార్డుకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరుకాగా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, వడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న, డాక్టర్ శశికాంత్ లు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం తమ లక్ష్యమని, ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు.

## పద్మ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం



**వరంగల్ ప్రతినిధి, మే 23 (జనంసాక్షి):** భారత ప్రభుత్వం ప్రకటించే ప్రతిష్టాత్మక పద్మ అవార్డులు--2027 కోసం అర్హులైన వ్యక్తుల నుంచి నామినేషన్లు,సిఫార్సులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. 2027 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించబడనున్న పద్మ అవార్డుల కోసం అర్హులైన వ్యక్తుల నుండి నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్‌లో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను ప్రశంసాపత్రాలతో కలిసి జూన్ 30 లోగా సమర్పించాలని సూచించారు. ఈ విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రచారం కల్పించాలని కోరారు.గణతంత్ర దినోత్సవం-2027 సందర్భంగా ప్రకటించనున్న పద్మ అవార్డుల కోసం కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ దరఖాస్తులను కోరిందన్నారు. అర్హత కలిగిన వ్యక్తుల వివరాలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలని తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు సంబంధించిన పూర్తి వివరాలు వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

## మార్కెట్లో పంట పోసి నేటికీ పాతిక రోజులు



**కడెం, మే 23 (జనంసాక్షి) :** ఎక్కడ చూసినా ఎవరిని అడిగినా రైతే రాజు అంటారు. రైతు లేనిదే రాజ్యం లేదంటారు. కానీ ఆ మాట ఉట్టి మాట అని రైతులు అనుకునే విధంగా కడెం మండలంలో చర్చనీయా అంశంగా మారింది. రైతులను ఇటు నాయకులు అటు అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. రైతులు ప్రతి ఒక్కరు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని నాయకులు అటు అధికారులు చెబుతున్నారు. కానీ అంతలోపే నిరాశ చెందుతున్నారు. లింగాపూర్ మార్కెట్లో పంట పోసి నేటికి పాతిక రోజులైనా ఇప్పటికీ ఒక్క లారీ కూడా రాలేదని కింద పోసిన పంట అలాగే ఉందని పైనుండి వరుణ దేవుడు కరుణిస్తే ఎక్కడ దిక్కులేని వాళ్ళం అవుతామని రైతుల ఆందోళనల చెందుతున్నారు. ఇప్పటికీ అధికారులకు ఇటు నాయకులకు పదేపదే కలిసామని కానీ ఎవరు కూడా మమ్ములను పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు.

## నీరుకుళ్ల ఇళ్ల పట్టాల్లో భారీ అవకతవకలు

- **పాత వారి ఇళ్ల స్థలాలపై కొత్త వారి కన్ను**
- **నిబంధనలు గాలికి..**

**ఆత్మకూర్ మే 23 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా ఆత్మ కూర్ మండలం నీరుకుళ్ళ గ్రామంలో నిరుపేదల ఇళ్ల స్థలాల వ్యవహారంలో భారీ అవకతవకలు చేసుకుంటున్నాయి. గతంలో ప్రభుత్వం అన్ని అర్హతలను పరిశీలించి చట్టబద్ధంగా పేదలకు పంపిణీ చేసిన ప్లాట్లలో ప్రస్తుత అధికారులు రాజకీయ నాయకులు కలిసి ఇష్టారాజ్యంగా మార్పులు చేస్తుండడంపై స్థానికంగా ధూమరం రేగుతుంది. పాత లబ్ధిదారుల స్థలాల నుండి కొంత భాగాన్ని అక్రమంగా తొలగించి కొత్త వారికి కట్టబెట్టేందుకు జరుగుతున్న ఈ ప్రయత్నాల వెనుక పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### నిబంధనలు గాలికి..

నిబంధనల ప్రకారం ఒకసారి కేటాయించిన ప్లాట్ సైజును మార్చాలన్నా లేదా తొలగించాలన్న ముందస్తుగా లబ్ధిదారునికి షోకాజు నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవడం తప్పనిసరి. కానీ నోటీసులు ఇవ్వకుండా పాత లబ్ధిదారుల అనుమతి లేకుండా ప్లాట్ల సరిహద్దులను మార్చడం పూర్తిగా చట్ట విరుద్ధం. పాత వారి స్థలాన్ని లాక్కొని కొత్త వారికి ఇవ్వడం ఏరకంగా సమంజసం కాదని బాధితులు గ్రామ ప్రజలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఎమ్మెల్యే ప్రమేయంతోనే అక్రమాలు

స్థానిక ఎమ్మెల్యే అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు లొంగిపోయిన కొందరు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో ఈ అవకతవకలకు పాల్పడుతున్నట్టు తెలుస్తుంది. తమ రాజకీయ అనుచరులను కొత్తవారిని ప్రసన్నం చేయడం కోసం దశబ్దాలుగా ఇల్లస్థలాల కోసం ఎదురు చూస్తున్న నిరుపేదల నోరు కొడుతున్నారని గ్రామస్తులు మండిపడుతు న్నారు. ఈ అక్రమాలపై నోరు విప్పితే ఎక్కడ ఇబ్బందులు వస్తాయోనని పేద ప్రజలు లబ్ధిదారులు భయపడుతున్నారు.

# పుష్కర శోభలో సంగమ క్షేత్రం.. మురిసిన కాళేశ్వరం





**కాళేశ్వరం, మే 24 (జనంసాక్షి) :** సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పుష్కర శోభను సంతరించుకుంది. శనివారం భక్తుల రద్దీ పెరగడంతో కాళేశ్వర క్షేత్రం మురిసింది. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయాన్ని శనివారం నాసిక్‌కు చెందిన మహామండలేశ్వర ఆచార్య సంవిదానంద సరస్వతి మహారాజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సరస్వతి నదిలో పుణ్యస్నానం ఆచరించిన అనంతరం ఆలయానికి చేరుకున్న మహారాజ్‌కు అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. శుభానంద దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులు, భక్తులకు ధార్మిక సందేశం అందిస్తూ ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయం తరపున స్వామివారి శేష వస్త్రాలను మహారాజ్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్ శర్మ, ఆర్జేసీ రామకృష్ణ, ఈవో మహేష్, ఆలయ అధికారులు, వేద పండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తదుపరి ఆయన మహా సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరీంనగర్ జిల్లా జడ్జి శివకుమార్ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం జరగవలసినటువంటి గరికపాటి నరసింహ రావు ప్రవచనం అనివార్య కారణాల వలన రద్దు అయినట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిషన్ భగీరథ విభాగం విస్తృత స్థాయిలో తాగునీరు, పారిశుధ్య సదుపాయాలను ఏర్పాటు చేసింది. పుష్కరాలలో వివిధ ప్రాంతాలకు చెందిన పారిశుద్ధ సిబ్బంది తమ సేవలు అందిస్తున్నారు. నిత్యం షిఫ్టులవారీగా ఘాట్ లు శుభ్ర పరచడం , చెత్త తరలించడం , రోడ్లు శుభ్రపరచడం వంటి సేవలతో పారిశుధ్య సిబ్బంది ప్రశంసలు అందుకుంటున్నారు. మొత్తం 540 తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయబడగా తాత్కాలిక మరియు శాశ్వత మరుగుదొడ్ల పరిశుభ్రత కోసం 115 మంది స్కావెంజర్లు నిరంతరం సేవలందిస్తున్నారు. సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం లో ఏర్పాటు చేసిన ఆహార స్టాళ్ల లో ఆహార భద్రత ప్రమాణాలపై భూపాలపల్లి, ములుగు ఆహార తనిఖీ అధికారులు వరుణ్ రెడ్డి, ధర్మేంద్ర అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

### ఆటో డ్రైవర్ల నిరసన

సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులను పార్కింగ్ ప్రదేశాల నుంచి నది తీరం వద్దకు చేరవేసేందుకు వీలుగా ప్రభుత్వం ఉచిత బస్సుల సౌకర్యం కల్పించింది. దీనితో తమ ఆదాయం దెబ్బతింటుందని ఆటో డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ అధికారులు ఆటో డ్రైవర్లతో మాట్లాడి ఆటోలు నడిచే విధంగా అనుమతి ఇవ్వడంతో ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు.

కాళేశ్వరం విశిష్ట శిల్ప సంపదకు ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా విష్ణుమూర్తి దశావతార శిల్పాలలో మత్స్య, కూర్మ అవతారాల శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. అన్నపూర్ణాదేవి, శైవ ద్వార పాలకులు, మత్స్యయంత్రాన్ని లక్ష్యంగా చేసుకున్న అర్జునుడు, చతుర్ముఖ లింగం వంటి శిల్పాలు కూడా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. ఈ శిల్పాలు రాష్ట్రకూట, వేములవాడ చాళుక్య, కళ్యాణి చాళుక్య మరియు కాకతీయుల కాలాలకు చెందినవిగా భావించబడుతున్నాయి. ఎన్నో ఏండ్ల నాటి శిలా సంపదను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం 1.20 కోట్లతో మ్యూజియంను ఏర్పాటు చేసింది. మ్యూజియంను సందర్శించేందుకు భక్తులు తరలివస్తున్నారు. ఈ మ్యూజియం ఆధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక అంశాలను ప్రతిబింబించే విధంగా ఆకర్షణీయంగా రూపుదిద్దుకుంది. మ్యూజియంలో ఏర్పాటు చేసిన శిలా సంపద భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో సందర్శకులు మ్యూజియాన్ని సందర్శిస్తూ అక్కడి సంవత్సరాలు నాటి శిలా సంపదను వీక్షిస్తున్నారు. ముఖ్యంగా పురాతన విగ్రహాలు, ధార్మిక అంశాలకు సంబంధించిన వివరణలు భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సందర్శకుల సౌకర్యార్థం మ్యూజియం వద్ద తగిన ఏర్పాట్లు చేయబడినట్లు పురావస్తు శాఖ సహాయ సంచాలకులు మాధవి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మ్యూజియాన్ని తిలకించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.మ్యూజియం సందర్శన ద్వారా భక్తులు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు చారిత్రక అవగాహన పొందుతున్నారని ఆమె తెలిపారు.

### భక్తులకు వైద్య సిబ్బంది సేవలు

పుష్కరాలకు విచ్చేస్తున్న భక్తులకు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఘాట్ ల వద్ద , బస్టాండ్ వద్ద , ఆలయం వద్ద , పార్కింగ్ ప్రదేశాల వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ మెడికల్ క్యాంపులలో పలువురు భక్తులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పురోహితులు తమ ఆరోగ్యాన్ని తనిఖీ చేయించుకుని మెడిసిన్స్ పొందుతున్నారు. అంత్య పుష్కరాలలో మూడవ రోజు అయిన శనివారం భక్తుల రద్దీ పెరిగింది. ఎండలు పెరిగినప్పటికీ శని ,ఆదివారాలు కలిసి రావడంతో భక్తులు ఉదయం నుంచే పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో దర్శనం కోసం బారులు తీరారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని , ఆ సమయంలో పుష్కర స్నానాలు ఆచరించవద్దని వైద్యుల సూచించినప్పటికీ భక్తులు నది తీరంలో పుష్కర స్నానం ఆచరించారు.

## ఎల్లారెడ్డిపల్లిలో భారీ అగ్ని ప్రమాదం

- **మొక్కజొన్న పంట నష్టం**
- **మొట్లపల్లిలో ప్రారంభమైన అగ్ని ప్రమాదం..ఎల్లారెడ్డిపల్లికి వ్యాపించింది**
- **రోడ్లపై ఆరబోసిన మొక్కజొన్న పంటకు ప్రమాదవశాత్తు అంటుకున్న మంటలు**
- **సమయస్ఫూర్తితో వ్యవహరించిన పిడిసిల్ల, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల సర్పంచులు**





**మొగుళ్లపల్లి, మే 23 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎల్లారెడ్డిపల్లిలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో.. తీవ్రమైన మొక్కజొన్న పంట నష్టం వాటిల్లింది. మండలంలోని మొట్లపల్లి గ్రామం గ్రామం నుండి ప్రారంభమైన అగ్ని ప్రమాదం.. ఎల్లారెడ్డి పల్లికి వ్యాపించడంతో.. రోడ్లపై ఆరబోసిన మొక్కజొన్న పంటకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని నలుగురు రైతులకు చెందిన మొక్కజొన్న పంట పూర్తిగా కాలీ బూడిదైపోయింది. దీంతో మంటలు ఇతర రైతులకు చెందిన పంటలలో గానీ, గ్రామంలో గానీ వ్యాపించకుండా పిడిసిల్ల గ్రామ సర్పంచ్ నైనకంటి మమత-ప్రభాకర్ రెడ్డి, నల్లా అరుణ-లింగారెడ్డిలు సమయస్ఫూర్తితో వ్యవహరించి, ఆయా గ్రామాల నుండి వాటర్ ట్యాంకర్లను తెప్పించి మంటలను అదుపులోకి తేవడంతో గ్రామస్థులు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు. చేతికొచ్చిన నలుగురి రైతుల పంట అగ్ని దేవుడికి ఆహుతై.. చేజారిపోవడంతో.. రైతన్నలు బోరున విలపించారు. ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వనపర్తి రమేష్ 40 క్వింటాళ్లు, పిడిసిల్ల గ్రామానికి చెందిన నైనకంటి కృష్ణారెడ్డి 15 క్వింటాళ్లు, ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కదుర్ల రాజిరెడ్డి 18 క్వింటాళ్లు, అదే గ్రామానికి చెందిన మేకల రాజు 12 క్వింటాళ్ల మొక్కజొన్న పంటలు పూర్తిగా కాలీ బూడిదైపోవడంతో..రైతులు రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడింది. అదేవిధంగా ఇరు గ్రామాల రైతులకు చెందిన కరెంట్ వైర్లు, పైపులు, మోటార్లు, స్టార్టర్లు మొత్తం కాలీ బూడిదైపోవడంతో..రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు. ఇట్టి సంఘటనపై ప్రభుత్వం ఆదరించి ఆదుకోకపోతే..తమకు పెరుగన్నం బదులు..పురుగుల అన్నం తినాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వారు కన్నీటి పర్యంతంలో విలపించారు. కాగా సంఘటన స్థలాన్ని మొగుళ్ళపల్లి తహసిల్దార్ జాలీ సునీతారెడ్డి, ఎంపీడీవో గౌడిశాల సురేందర్ గౌడ్ లు సందర్శించి..సంఘటన జరిగిన తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆధర్య పడొద్దు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేస్తామని ఈ సందర్భంగా వారు రైతులకు భరోసాను కల్పించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల పరిశీలన

- **ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం, హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ నితికా పంత్**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 23(జనంసాక్షి) :** జూన్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కెరమెరి మండలం కొరారి గ్రామ పంచాయతీ పరిదిలోని కొత్తగూడ గ్రామంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్ యువరాజు మార్మాట్ సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమ స్థలాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రాక దృష్ట్యా ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని కూడా పరిశీలించి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ స్థలాలు, రహదారుల మరమ్మతులు, తాగునీరు, విద్యుత్, బారికేడింగ్, ట్రాఫిక్ మళ్లింపు వంటి అంశాలపై శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ పర్యటనలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ తో పాటు పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో యువతకు ఉపాధి బాట

- **జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు**
- **25 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత**




**ములుగు ప్రతినిధి, మే 23(జనంసాక్షి) :** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లాకు చెందిన 25 మంది యువతీ యువకులకు జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువజన ఒ క్రీడా వారోత్సవాలను పురస్కరించుకొని 6వ రోజున జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ములుగు టాస్క్ సెంటర్‌లో "ఉద్యోగ సాధన -- ప్రతిభకు అవకాశాల అనుసంధానం" అనే అంశంపై శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్ లో ఈనెల 8వ తేదీన వరంగల్ వేదికగా జరిగిన మెగా జాబ్ మేళాలో వివిధ ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలకు ఎంపికైన ములుగు జిల్లా అభ్యర్థులకు ఆర్డర్ కాపీలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతలోని ప్రతిభను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నాయి. తగిన అర్హత, నైపుణ్యాలు కలిగిన స్థానిక యువతీ యువకులకు రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన అవకాశాలు కల్పించడం కోసం ప్రైవేట్ లిమిటెడ్, బహుళజాతి కంపెనీల సహకారంతో త్వరలోనే జిల్లాలో మెగా జాబ్ మేళాను నిర్వహించడానికి యంత్రాంగం సిద్ధంగా ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఒ క్రీడల అధికారి బి రామ్ మోహన్, టాస్క్ మేనేజర్ మురళీకృష్ణ, ఇతర శాఖల అధికారులు, ఉద్యోగాలు సాధించిన యువత తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు




**వరంగల్ ఈస్ట్, మే 23 (జనం సాక్షి) :** ఆదివారం నిర్వహించనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తునట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల నుండి ఐదు వందల మీటర్ల పరిధిలో రేపు ఉదయం 6 గంటల సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 బి. ఎన్. ఎన్. ఎస్ చట్టాన్ని అనుసరించి గుమి కూడడం, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని ఎవరైనా ఈ ఉత్తరం అతిక్రమిస్తే చట్టపర చర్యలు తప్పవని సిపి తెలిపారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి



**పరకాల, మే 23 (జనం సాక్షి):** పరకాల పట్టణం తొమ్మిదవ వార్డు భవాని నగర్ కు చెందిన వెల్దండి వెంకటేశ్వర్లు వడ దెబ్బతో శనివారం రోజున మరణించారు. దినసరి కూలీల పని చేసే వెంకటేశ్వర్లు ఉదయం బయటికి వెళ్లడంతో అస్వస్థకు గురయ్యారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు తెలిపారు.

## నేడు నిర్మల్ జిల్లాలో మంత్రి జూపల్లి పర్యటన



**నిర్మల్ బ్యూరో, మే 23 (జనంసాక్షి):** జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, నిర్మల్ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు నిర్మల్ చేరుకునే మంత్రి, ఖానాపూర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శిలాఫలకాలు ఆవిష్కరించి ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వరి ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ప్రజా సమస్యలు తదితర అంశాలపై అధికారులతో చర్చించనున్నారు. తదుపరి మాజీ మంత్రి పి. నర్సారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24 మే 2026

# సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బీఆర్ఎస్ మద్దతు

● బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**నిజాంపేట్, మే 23 (జనం సాక్షి) :** నగరంలోని ఇందిరాపార్క్ వద్ద గల ధర్నా చౌక్ వద్ద "గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు" ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన "సెంట్రింగ్ పని బంద్" ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హాజరై ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలమని, సెంట్రింగ్ కార్మికులంతా ఒకతాటిపై ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడినప్పుడే వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారమవుతాయన్నారు. భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు కార్మిక శాఖ నుంచి శాశ్వత గుర్తింపు కార్డుతో పాటు 55 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికుడికి 3000 రూపాయల పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలన్నారు. భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడికి ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య సదుపాయం కల్పించాలన్నారు. నిర్మాణ సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు కార్మిక శాఖ నుంచి ప్రభుత్వ వారి చెల్లించి నష్టపరిహారాన్ని 20 లక్షలకు పెంచాల అని తెలిపారు. సంక్షేమ బోర్డు తో సంబంధం లేకుండా సెంట్రింగ్ కార్మికుడు ప్రమాదాల బారిన పడితే పోలీస్ స్టేషన్లో నమోదైన ఎఫైర్ ప్రామాణికంగా చేసుకొని నష్టపరిహారం చెల్లించా. సెంట్రింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని, సెంట్రింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు బిఆర్ఎస్ పార్టీ వారికీ మద్దతుగా నిలిచి సెంట్రింగ్ కార్మికుల సమస్యల పై పోరాడేందుకు టిఆర్ఎస్ పార్టీ వారికి మద్దతుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.కృష్ణ, చైర్మన్ ఎస్ పరశురాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి. చాంద్ పాషా, జై దుర్గ భవాని సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుంట వేణుగోపాల్, షాపూర్ నగర్ జోన్ అధ్యక్షులు మక్బుల్, దుండిగల్ జోన్ అధ్యక్షులు సదానందం, ఉపాధ్యక్షులు సిహెచ్. సత్తిబాబు, కుంటి వీరేష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి ఎం.వీరేష్, శివశంకర్, శ్రీనివాస్, వివిధ వివిధ సంఘాల కార్యవర్గ సభ్యులు బి.యాదగిరి, పి.వీరేష్, వి.రాకేష్, ఈశ్వర్, కృష్ణ, మహంకాళి రావు, సత్యనారాయణ, ముని, సంజీవులు వెంకటేశ్వరరావు, ఇంద్రసేనారెడ్డి, నరసింహారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం



**మిర్యాలగూడ, మే 23 (జనంసాక్షి) :** రైతులు పండించిన ప్రతి గింజను ఐ కే పి కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నాడు మాడ్గులపల్లి మండలం లోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన (ఐకేపీ) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వసతులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరియు తూకాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. నియోజకవర్గంలోని రైతులు పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా సరే తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, తూకాల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డివో రమణారెడ్డి , ఐకేపీ ఏపీఎం, సీసీలు, వీఓఏలు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలను కాల్చొద్దు

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం కార్పొరేషన్, మే 23 (జనం సాక్షి) :** పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు, ఆస్తులు, విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని ఖమ్మం జిల్లాలో పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతున్నాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పంట అవశేషాలను కాల్చినపుడు హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు. రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్ర ఉత్తమ ఒకేషనల్ ట్రైనర్‌గా అశోక్ కుమార్ ఎన్నిక

● ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు



**దేవరకొండ, మే 23 (జనం సాక్షి) :** విద్యార్థులకు చక్కని సూచనలు, సలహాలతో ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శకులై, వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతూన్న కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒకేషనల్ ట్రైనర్ కే.అశోక్ కుమార్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ వోకేషనల్ ట్రైలర్ అవార్డు పొందారు. శనివారం 5వ సమర్త భారత్ కాన్క్లవే లో ఉత్తమ వోకేషనల్ ట్రైలర్ - తెలంగాణ యాన్యువల్ కాన్ఫరెన్స్ 2025-26 లో అవార్డు పొందడం పాఠశాలకు గర్వకారణం. విద్యార్థులకు రోబో టెక్నాలజీ, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏఐ), స్కిల్ ఎడ్యుకేషన్ ఇన్నోవాషన్ వంటి ఆధునిక సాంకేతిక విద్యలను అందిస్తూ వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తునందుకు గాను వారి సేవలను గుర్తించి ఈ బహుకరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతకు స్టేట్ వొకేషన్స్ కోఆర్డినేటర్ బి.సాంబ శివ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వర్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఇస్లామియ విలువల కొరకే సమ్మర్ క్యాంప్



**దేవరకొండ, మే 23 (జనం సాక్షి) :** పవిత్ర గ్రంథం ఖురాన్ ను ప్రతి ముస్లిం కుటుంబం ప్రేమించాలని, ఖురాన్ చదవడం నేర్చుకోవడం ద్వారా ప్రతి వ్యక్తి ఇహ పరలోక సౌఫల్యం పొందుతారని ఎదుటివారిని ఆదర్శంగా నిలబడతారని తెలంగాణ జమితుల్ ఉలేమా జనరల్ సెక్రటరీ మౌలానా అక్బర్ ఖాన్ సాబ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో మదర్సా మస్బా ఉల్ ఉలూం ఆధ్వర్యంలో మదర్సా నజీం సాదీక్ అలీ, వైస్ ప్రిన్సిపల్ హబీబ్ మౌలానా, మస్జిద్ ఏ అక్సా ఖాతీబ్ మౌలానా అక్రమ్ సమక్షంలో నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చేసిన మౌలానా అక్బర్ ఖాన్ సాబ్, ముఫ్తి రిజ్వాన్ అతిథులుగా పాల్గొని హిత బోధన చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులు అందరికీ ప్రశంసా పత్రం మరియు షీల్డ్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లాం పుణ్యకార్యాలకు మారుపేరని, ఎల్లప్పుడూ పొరుగు వారికి సహాయ పడాలని, ఇస్లాం మతంలో ఉన్న ఐదు సిద్ధాంతాలను కచ్చితంగా పాటించాలని అన్నారు. ఇస్లాం క్రమశిక్షణతో కూడిన నైతిక విలువలతో కూడిన జీవన విధానాలను నేర్పుతోందని, మానవునిలో దైవ భీతి ఆధ్యాత్మిక చింతనతో మనిషిలో సకల సమానతనులు దూరమైపోయి మానసిక రుగ్మతలకు స్వస్తి పలికి ప్రశాంతమైనటువంటి జీవితం కొనసాగించవచ్చని అన్నారు. చిన్నారులకు ఇస్లామిక్ విద్యపై ఖురాన్ పఠనం పై సమ్మర్ క్యాంపులో విశిష్టతులైన ఇస్లామిక్ పండితులచే నేర్పించామన్నారు. వేసవి సెలవుల్లో ఇంగ్లీష్ మీడియం చదివే విద్యార్థులు చిన్నారులు సమయం వృథా చేయకుండా ఇస్లామిక్ విద్యను ఖురాన్ చదువును నేర్చుకోవడం అభినందనీయమని అన్నారు. మాజీద్ మౌలానా, అలీమోద్దీన్ మౌలానా, హాపేజ్ ఒమేర్, ముబషీర్, సైఫ్, విద్యార్థుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువత లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలి



**గద్వాల నడిగడ్డ, మే 23 (జనం సాక్షి) :** యువత తమ లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలని, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న యూత్ వీక్ సెలబ్రేషన్స్ లో చివరి రోజు శనివారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏ దేశానికైనా యువతే గొప్ప సంపదని, దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. స్వామి వివేకానంద ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువత దేశానికి అవసరమని పేర్కొన్నట్లు తెలిపారు. కొంతమంది యువత ఇటీవల డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలై తమ జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రంగంలో రాణించాలన్న పట్టుదల అవసరమని, అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ఈ యూత్ వీక్ సెలబ్రేషన్స్ ద్వారా యువత స్ఫూర్తి పొంది తమ భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా టూరిజం శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన గోడ పత్రికలను విడుదల చేశారు. అనంతరం యూత్ వీక్ లో భాగంగా నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులను అందజేశారు. అలాగే ఫోటోగ్రఫీ పోటీల్లో విజేతలుగా నిలిచిన అయ్యప్ప, రాఘవేంద్ర, విక్రమ్ లకు వరుసగా రూ. 5000, రూ. 3000, రూ. 2000 నగదు బహుమతులను, ప్రశంశాపత్రాలను అందజేశారు. ఇటీవల వివిధ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను, స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికైన చిన్నారులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, డిపిఆర్ఓ ఆరిఫుద్దిన్, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే



**టేకులపల్లి, మే 23 (జనంసాక్షి) :** టేకులపల్లి మండలంలో పలు గ్రామాలను అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇల్లుల ప్రారంభోత్స వాలు, పలు గ్రామాలలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనుల పరిశీలనతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం విస్తృతంగా పర్యటించారు. తడికలపూడి గ్రామ పంచాయతీ పరిధిలోగల లక్ష్మీపురం సమీపంలో 83 లక్షల వ్యయంతో నిర్మించిన వంతెనను, అదే గ్రామంలో 50 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డును ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులు మీదుగా ప్రారంభించారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బొమ్మనపల్లి లో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. కిష్టారం, లచ్చగూడెం గ్రామాలలో పూర్తి చేసుకున్న ఇందిరమ్మలను ప్రారంభించారు. మద్రాస్ తండా, పెట్రాన్చిలక తదితర గ్రామాలను విస్తృతంగా పర్యటించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై అలకుంట రాజేందర్ ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కినేని శ్యామ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాదరావు, స్థానిక సర్పంచ్ లు, కాంగ్రెస్ నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, దోర్నాల మోహన్రావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరం

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం కార్పొరేషన్, మే 23 (జనం సాక్షి) :** ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా "ఉద్యోగ సాధన - కనెక్టింగ్ టాలెంట్ విత్ ఆపర్చునిటీస్" కార్యక్రమం జాబ్ మేళా క్రింద ఎంపికైన 618 మంది అభ్యర్థులకు జాబ్‌మేళా ప్రొవిజనల్ ఆఫర్ లెటర్లు అందజేశారు. అలాగే సీఎం కప్-2026 రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన 72 మంది యువ క్రీడాకారులను సన్మానించారు. మొత్తం 433 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి గతంలో సాధారణంగా కుటుంబాల్లో క్రీడలకు అంతగా ప్రోత్సాహం ఉండేది కాదని, ప్రస్తుతం సానియా మీర్జా, తిలక్ వర్మ వంటి యువత క్రీడల్లో రాణిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ప్రస్తుతం క్రికెట్ మాత్రమే కాకుండా అనేక క్రీడల్లో యువత ప్రతిభ కనబరుస్తోందని, ఇటీవల ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అథ్లెటిక్స్ విభాగంలో కూడా పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతోందని, ప్రముఖ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా సుమారు 50 వేల కోట్ల సంపద సంపాదించి నప్పటికీ ఆరోగ్య సమస్యలతో చిన్న వయసులోనే మరణించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తాను అన్ని చోట్ల పెట్టుబడులు పెట్టానని, కానీ ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టలేదని ఆయన చెప్పిన మాటలను గుర్తు చేశారు. సంపద కంటే ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా క్రీడలు అందిస్తాయని అన్నారు. ఖమ్మం జిల్లా క్రీడల్లో ఎప్పుడూ ముందంజ లో ఉంటుందని, ఇక్కడ మంచి మౌళిక వసతులు ఉన్నాయని, కోచ్‌లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. క్రీడల్లో విజయాలు సాధించాలంటే శరీరాన్ని దేవాలయంలా భావించి సరైన పోషకాహారం తీసుకోవాలని గాయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టితే దీర్ఘకాలం క్రీడల్లో కొనసాగవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరిలోనూ ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, కొందరికి మేధస్సు, కొందరికి సంగీతం, నృత్యం, మరికొందరికి క్రీడల్లో ప్రతిభ ఉంటుందని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని యువతకు సూచించారు. ఉద్యోగాలు సాధించిన యువతకు ఇది మొదటి అడుగు మాత్రమేనని, కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి కష్టపడి పనిచేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చిన్న స్థాయి ఉద్యోగంతో ప్రారంభించి ప్రస్తుతం మంచి స్థాయికి ఎదిగిన యువత ఉదాహరణలు తమకు తెలిసి ఉన్నాయని, కృషి, పట్టుదలతో మంచి భవిష్యత్తు సాధించవచ్చని యువతకు ప్రోత్సాహం ఇచ్చారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి జాబ్‌మేళాలో ఎంపికైన యువతకు అభినందనలు తెలిపారు. జాబ్‌మేళాలో 618 మంది ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. సీఎం కప్ రాష్ట్ర స్థాయి పతక విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి విజయం జీవితంలో ఒక మైలురాయిగా నిలవాలని, అది భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. యువత అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి, కోచ్‌లు, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు, పాల్గొన్నారు.

# పేదలకు ఆరోగ్య భరోసా..'సీఎంఆర్ఎఫ్'

● ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
● ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేత



**ఖమ్మం కార్పొరేషన్, మే 23 (జనం సాక్షి) :** కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో అత్యవసర వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల తన క్యాంప్ కార్యాలయంలో ఉభయ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన 150 మంది లబ్ధిదారులకు తన సిఫారసుతో మంజూరైన రూ.44 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ, లబ్ధిదారుల దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించి, అండగా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులంతా ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఆటో డ్రైవర్లు, కార్మికులకు అండగా ఉంటాం

అనంతరం వివిధ ఆటో అడ్డాలకు చెందిన వందమంది ఆటో డ్రైవర్లకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నిరంతరం శ్రమిస్తూ రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో కార్మికులందరికీ తమ ప్రభుత్వం, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, రంజిత్ నాయక్, సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, మాజీ ఎంపీపీ గోసు మధు, డీసీసీ సెక్రెటరీ రాంపుడి రోశయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మా రోశయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎస్డి. గౌస్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, చల్లా రామకృష్ణా రెడ్డి, కేకేసీ జిల్లా అధ్యక్షులు విప్లవ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మణ్, మల్లెల నాగేశ్వరరావు, కాటేపల్లి కిరణ్, ఉమర్, ఎండి. గౌస్, మాజీద్, చెరుకుమల్లి రవి, దిరిశెల శ్రీనివాసరావు, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఏలూరి శ్రీనివాసరావు, ఉభయ జిల్లాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**ఖమ్మం, మే 23 (జనంసాక్షి) :** పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని, కలెక్టరేట్ లోని ధర్నా చౌక్ లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న 10వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థులపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి సరికాదు అని అన్నారు. రాకేష్ దత్తా నిరాహార దీక్షకు ముఖ్య అతిథిగా పాల్గొన్నా జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ డా. ర్యాగా అరుణ్ కార్యక్రమంలో మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడటం విడనాడాలి అని, విద్యార్థుల ఆగ్రహానికి, ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు గోంగూర వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ జీఓ నెంబర్ 7 రద్దు చేయాలని విజ్ఞప్తిచేసారు. ఫీజు బకాయిలని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహాదీక్ష కొనగిస్తున్నట్లు తెలిపారు. ఈ దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో మోత్కూరు నారాయణ రావు, బక్క జడ్సన్, వేముల రామకృష్ణ తదితరులు సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ టౌన్ ప్రెసిడెంట్ గోనె శ్రీ శ్రీ, ఎం.డి.ఠాగూర్, జయంత్ యాదవ్, హరి యాదవ్ చింతల రోహిత్ , భాషబోయిన ఉపేందర్, కే.ప్రవీణ్ , ఏం. మనోజ్ , ఎస్.శేఖర్, సైదులు , అనిల్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.




# ఏఐకి సిద్ధం కాకపోవడం అంటే..

## మహమ్మారిని విస్మరించినట్లే: ఆంథ్రోపిక్ కో-ఫౌండర్

**న్యూఢిల్లీ:**శరవేగంగా విస్తరిస్తోన్న కృత్రిమ మేధ విషయంలో అప్రమత్తం గా లేకపోతే.. భవిష్యత్తులో తీవ్ర సంక్షో భాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరి కన్ కంపెనీ ఆంత్రోపిక్ సహ వ్యవస్థా పకుడు జాక్ క్లార్క్ హెచ్చరించారు. ఏఐ పురోగతిని ఇంకా చాలామంది అర్థం చేసుకోలేకపోతున్నారన్నారు. ఏఐకి సిద్ధం కాకపో వడం అంటే.. కొవిడ్-19 వంటి మహమ్మారిని ఎదుర్కోవడానికి సన్నద్ధంగా లేకపోవడం వంటిదే అవుతుందని చెప్పారు. మనుషులను మించిన సామర్థ్యం ఉండే ఈ సాంకేతికత నుంచి ముప్పు ఎదుర్కోక తప్పదని హెచ్చరికలు చేశారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఆయన ఇచ్చిన ఉపన్యాసం తాజాగా వైరల్ అవుతోంది. "మానవ మనుగడకు దీనితో ఉన్న ముప్పు తొలగిపోలేదు. మనం చూస్తూ ఉండిపోయి, కృత్రిమ మేధ తన సామర్థ్యాలను పెంచుకోవ డానికి మనం అనుమతిస్తూ ఉంటే..



చివరకు మనం ప్రతిస్పందించాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ సాంకేతిక అభివృద్ధిని కాస్త నెమ్మదింపజేయగలితేనే.. మానవాళికి మంచిది. అయితే ఈ టెక్నాలజీ విషయంలో ఒకరిమీద మరొకరు/ఒక దేశంపై మరో దేశం పైచేయి సాధించేందుకు తీవ్రంగా పోటీ పడుతున్నందున ఆ ఆలోచన అసాధ్యమే అవుతోంది" అని క్లార్క్ విద్యార్థులతో మాట్లాడారు. అంతకుముందు ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ ఇదేవిధంగా స్పందించారు. 'ది అడాల్‌సెన్స్ ఆఫ్ టెక్నాలజీ' పేరుతో రాసిన సుదీర్ఘ వ్యాసంలో ఏఐ భవిష్యత్తు, పొంచి ఉన్న ముప్పు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డారియో సమగ్ర విశ్లేషణ చేశారు. మనం ఇప్పుడు అత్యంత శక్తిమంతమైన సాంకేతికతను చేజిక్కించుకునే దశలో ఉన్నామని, ఇది మానవజాతికి ఒక అగ్నిపరీక్ష వంటిదని, మన సామాజిక, రాజకీయ వ్యవస్థలకు ఈ శక్తిని నిర్వహించే పరిపక్వత ఉందో, లేదో తెలియని సందిగ్ధత నెలకొందని ఆయన వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

# మరో ఏడాదీ ఇదే పరిస్థితి?

- పెట్టుబడుల ఉపసంహరణకు సిప్ సహకారం!
- విదేశీ మదుపర్లు సులభంగా అమ్మేసుకున్నారు
- రెండేళ్లలో రూ.7.49 లక్షల కోట్లు తరలిపోయాయ్
- అత్యల్ప మూలధన పెట్టుబడుల వల్లే రూపాయి పతనం: జెఫ్రీస్



**న్యూఢిల్లీ:**అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకపు విలువ ఇటీవల భారీగా పతనం కావడానికి, క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్)లో వస్తున్న భారీ దేశీయ పెట్టుబడులూ పరోక్షంగా దోహద పడ్డాయని అమెరికాకు చెందిన ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ జెఫ్రీస్ తాజా నివేదికలో వెల్లడించింది. ఖరీదైన మార్కెట్ నుంచి లాభాలను నగదుగా మార్చుకుని బయటపడాలనుకునే విదేశీ మదుపరులకు, దేశీయ పెట్టుబడులు సులభమైన నిష్క్రమణ మార్గాన్ని అందించాయని విశ్లేషించింది. కృత్రిమ మేధ ఆధారిత ట్రేడింగ్ తగ్గడం, హర్మూజ్ జలసంధిలో రాకపోకలు ప్రారంభమై, మార్కెట్ వాల్యుయేషన్లలో దిద్దుబాటు జరిగితే.. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ తగ్గొచ్చని నివేదిక పేర్కొంది. కరెంట్ ఖాతా లోటు (సీఏడీ) వల్ల రూపాయిపై ఒత్తిడి పడలేదని, అత్యల్ప మూలధన పెట్టుబడులే దీనికి ప్రధాన కారణమని స్పష్టం చేసింది. గత రెండేళ్లలో భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి ఏకంగా 7800 కోట్ల డాలర్ల (సుమారు రూ.7.49 లక్షల కోట్ల) మేర విదేశీ మూలధనం తరలిపోయిందని నివేదిక వెల్లడించింది. భారతీయ మ్యూచువల్ ఫండ్ల సంఘం (యాంఫీ) నివేదిక ప్రకారం 2026 మార్చిలో ఈక్విటీ పథకాల్లోకి రికార్డు స్థాయిలో రూ.38,503 కోట్లు, ఏప్రిల్‌లో రూ.38,410 కోట్ల నికర పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు 2024 అక్టోబరులో అత్యధికంగా రూ.37,840 కోట్ల నికర పెట్టుబడులు నమోదయ్యాయి. సిప్‌ల ద్వారా మ్యూచువల్ ఫండ్లలోకి భారీగా నిధులు రావడం, ఈక్విటీ పెట్టుబడులకు ఉన్న పన్ను ప్రయోజనాలు, ఈపీఎఫ్ఓ, ఎన్‌పీఎస్ ద్వారా ఈక్విటీల్లోకి కేటాయింపులు పెరగడం వంటివి, విదేశీ అమ్మకాల ప్రభావాన్ని తట్టుకునేలా చేస్తున్నాయని నివేదిక వెల్లడించింది. ఈ పరిణామాల వల్ల గత రెండేళ్లుగా చెల్లింపుల స్థితి ప్రతికూలంగా ఉందని, రాబోయే ఏడాదీ ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది.

**విలువ క్షీణిస్తున్నా..**

2026 క్యాలెండర్ సంవత్సరంలో ఇప్పటి వరకు అమెరికా డాలరుతో పోలిస్తే భారత రూపాయి విలువ 7% క్షీణించి 96 స్థాయి వద్ద కదలాడుతోంది. వర్ధమాన దేశాల కరెన్సీలలో అత్యంత పేలవ పనితీరున్న వాటిలో రూపాయి ఒకటిగా నిలిచింది. అయినా, మార్కెట్లో ఆశలు సజీవంగానే ఉన్నాయి. గతంలో రూపాయి విలువ 12 నెలల వ్యవధిలో 10% కంటే ఎక్కువ క్షీణించిన 4 సందర్భాలను జెఫ్రీస్ విశ్లేషించగా, ఆ తర్వాతి 12 నెలల్లో మూడుసార్లు విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు (ఎఫ్‌పీఐ) అనూహ్యంగా పుంజుకున్నట్లు గుర్తించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏఐ (కృత్రిమమేధ)లోకి వస్తున్న పెట్టుబడులు నెమ్మదిస్తే, ఈసారీ భారత మార్కెట్లలోకి విదేశీ పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని వివరించింది. చరిత్రను పరిశీలిస్తే రూపాయి బలహీనమైనప్పుడు భారత ఎగుమతులు పెద్దగా పెరగలేదని నివేదిక పేర్కొంది.

**ఈ గణాంకాలు చూస్తే**

జెఫ్రీస్ అంచనాల ప్రకారం, 2024 ఏప్రిల్ నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు నికరంగా 4400 కోట్ల డాలర్ల (సుమారు రూ.4.22 లక్షల కోట్ల) విలువైన భారతీయ షేర్లను విక్రయించారు. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో క్యాపిటల్ అకౌంట్ మిగులు ఎన్నడూ లేని విధంగా 0.5 శాతానికి పడిపోయింది (గత పదేళ్లలో ఇది సగటున 2.6 శాతంగా ఉండేది). గత మూడేళ్లలో (2024-26) భారత కరెంట్ అకౌంట్ లోటు జీడీపీలో 0.8% (రికార్డు స్థాయిలో అత్యల్పం) మాత్రమే నమోదైంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలోనూ ఇది 2% కంటే తక్కువగానే ఉంటుందని పేర్కొంది. జూన్ నుంచి ముడిచమురు ధర బ్యారెల్‌కు సగటున 90 డాలర్ల వద్ద ఉండొచ్చని, బంగారం దిగుమతులు 10% తగ్గుతాయన్న అంచనాలతో ఈ నివేదిక రూపొందించినట్లు జెఫ్రీస్ వెల్లడించింది.

# హోండా సిటీ కొత్త వేరియంట్

### ధర రూ.12- 21 లక్షలు

**న్యూఢిల్లీ:**హోండా కార్స్ ఇండియా తమ సెడాన్ 'సిటీ' మోడల్‌లో నవీకరించిన వెర్షన్‌ను శుక్రవారం విడుదల చేసింది. సిటీ ఫేస్‌లిఫ్ట్ 2026 ప్రారంభ ధర రూ.12 లక్షలు కాగా, టాప్ ఎండ్ వెర్షన్ ధర రూ.21 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించారు. మధ్య స్థాయి సెడాన్ విభాగంలో హ్యుందాయ్ వెర్నా, స్కోడా స్లావియా, ఫోక్స్‌వ్యాగన్ వర్ట్యూస్‌లతో ఈ కారు పోటీపడనుంది. పెద్ద ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, ప్రీమియం లైటింగ్, క్యాబిన్ థీమ్, కొలిజన్ మిటిగేషన్ బ్రేకింగ్ వ్యవస్థ, ఆటోమేటిక్ హెడ్‌లైట్లు, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ వాచ్ వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. వీటితో పాటు 360 డిగ్రీ కెమేరా సెటప్, రెయిన్ సెన్సింగ్ వైపర్లు, 6 ఎయిబ్యాగ్‌లను అందించారు. బ్లాక్ పెయింట్ ఆప్షన్‌తో కలిపి మొత్తం 6 రంగుల్లో (ఎరుపు, తెలుపు, బ్లూ, సిల్వర్, గ్రే) ఈ కారు లభిస్తుంది. 1.5 లీటర్ ఐ-వీటెక్ పెట్రోల్ వేరియంట్ లీటరుకు 17.97 కి.మీ, హైబ్రిడ్ వెర్షన్ లీటరుకు 27.26 కి.మీ మైలేజీ ఇస్తాయని కంపెనీ తెలిపింది. 2030 నాటికి 10 కొత్త మోడళ్లు: 2030 నాటికి భారత విపణిలోకి 10 కొత్త మోడళ్లు తీసుకొచ్చేందుకు జపాన్ వాహన దిగ్గజం హోండా సన్నాహాలు చేస్తోంది. ఇందులో విద్యుత్ కారు, కాంపాక్ట్ ఎస్‌యూవీ ఉంటాయని కంపెనీ అధ్యక్షుడు, సీఈఓ తకాషి నకజిమా తెలిపారు. భారత్‌లో హోండా ప్రీమియం ఎస్‌యూవీ జడ్ఆర్-వీను శుక్రవారం ప్రదర్శించిన సందర్భంగా మాట్లాడారు.



**గుడ్ల ధరలు**

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.25 | ₹ 5.27 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్



| ₹ 1,19,950 | ₹ 1,59,930 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్



₹ 2,90,000

# మారుతీ ఫ్లెక్స్ ఫ్యూయల్ వ్యాగన్‌ఆర్

### దేశంలో ఈ తరహా తొలి కారు ఇదే

**న్యూఢిల్లీ:**మనదేశంలో తొలిసారిగా ఫ్లెక్స్ ఫ్యూయల్ కారును మారుతీ సుజుకీ ఇండియా వచ్చే నెలలో ఆవిష్కరించనుంది. ఈ కారును పెట్రోలు/స్వచ్ఛమైన బయోఇథనాల్ లేదా రెండింటిని కలిపి (బ్లెండింగ్) ఒకే ఇంధన ట్యాంకుతో వినియోగించొచ్చు. సాధారణంగా ఇ 85తో అంటే ఇథనాల్ 85%, పెట్రోలు



15% కలిపి ఉండే ఇంధనంతో ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు నడుస్తుంటాయి. బ్రెజిల్ వంటి దేశాల్లో పూర్తిగా 100% ఇథనాల్ (ఇ100)తో నడిచే ఫ్లెక్స్ ఫ్యూయల్ కార్లున్నాయి. మారుతీ సుజుకీ తీసుకొస్తున్న ఫ్లెక్స్ ఫ్యూయల్ వ్యాగన్‌ఆర్ ఇ85పై నడుస్తుంది. అయితే ఇ100నూ వినియోగించవచ్చా లేదా అన్నది ఇంకా తెలియరాలేదు. ఇథనాల్ శాతం ఎంత ఎక్కువ ఉంటే, కారు ధర అంత ఎక్కువగా ఉంటుంది. ధర ఎంత ఉండొచ్చంటే..: పెట్రోలుతో నడిచే వ్యాగన్‌ఆర్ ధర ప్రస్తుతం రూ.5.57 - 7.93 లక్షల శ్రేణిలో ఉంది. సీఎన్‌జీ వేరియంట్ ధర రూ.6.61-7.37 లక్షలు. ఫ్లెక్స్ ఫ్యూయల్ వ్యాగన్‌ఆర్ ధర ప్రస్తుత వేరియంట్ల కంటే 20% అధికంగా ఉండొచ్చని అంచనా. 1.2 లీటర్ ఇంజిన్‌తో వస్తున్న ఈ కారు విక్రయాలు పెరిగే కొద్దీ, సీఎన్‌జీ మోడళ్లకు సమానంగా ధర ఉండొచ్చని కంపెనీ అధికారి ఒకరు పేర్కొన్నారు. టాటా నుంచి కూడా: ఈ ఏడాది చివర్లో లేదా 2027 మొదట్లో ఫ్లెక్స్ ఫ్యూయల్ కారును తీసుకొస్తున్నట్లు టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ ఎండీ, సీఈఓ శైలేశ్ చంద్ర గత వారం ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ఇకనైనా భారత్‌కు వచ్చేయండి

### 'గ్రీన్‌కార్డు' వ్యవహారంపై శ్రీధర్ వెంబు

**న్యూఢిల్లీ:**అమెరికాలో శాశ్వత నివాస హక్కు కోరే తాత్కాలిక వలస దారులు ఇకపై దరఖాస్తులు సమర్పించడానికి స్వదేశాని కి వెళ్లాల్సిఉంటుందని అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ (యూఎస్‌సీఐఎస్) స్పష్టం చేసింది. దీనిపై తాజా గా జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు స్పందించారు. యూఎస్‌లో తాత్కాలిక వీసాలపై ఉంటున్న భారతీయులు ఇకనైనా స్వదేశానికి తిరిగి రావాలని సూచించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు.'అమెరికాలో వీసాలపై ఉన్న భారతీయులకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నా. దయచేసి స్వదేశానికి తిరిగి రండి. వెనక్కి రావడం అనే నిర్ణయం మీకు కష్టంగా అనిపించినా.. ఆత్మగౌరవమే మీ మార్గాన్ని నిర్దేశించాలి' అని సూచించారు. ఈ సందర్భంగా



భారత్‌కు గర్వకారణంగా నిలుద్దాం అని పిలుపునిచ్చారు. కాగా.. అమెరికాలోని భారతీయులు స్వదేశానికి తిరిగి రావాలంటూ శ్రీధర్ వెంబు కోరడం ఇదేం మొదటిసారి కాదు. భారత్‌కు మీ ప్రతిభ అవసరం అంటూ గత నెలలో కూడా ఆయన ఈ మేరకు పిలుపునిచ్చారు. గ్రీన్‌కార్డు ప్రక్రియలో ట్రంప్ యంత్రాంగం తీసుకొచ్చిన ఈ కొత్త మార్పుపై పలువురు ప్రముఖుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లింక్డ్‌ఇన్ సహ వ్యవస్థాపకుడు రీడ్ హామన్ ఈ వ్యవహారంపై స్పందిస్తూ.. 'ఇప్పుడు ఏఐ పరిశోధకులు, ఉద్యోగులు, విద్యార్థులు దేశాన్ని విడిచివెళ్లాలా?. గ్రీన్‌కార్డ్ ప్రక్రియ పూర్తయ్యేవరకు వేచి ఉండాలా?. ఇది టెక్, వ్యాపార సంస్థలతో సహా మొత్తం అమెరికాకే హానికరమైన చర్య' అని అన్నారు. గతంలో గూగుల్‌లో కీలక బృందానికి నాయకత్వం వహించిన ఏఐ నిపుణుడు ఆండ్రూ ఎన్గ్.. ఈ కొత్త నిబంధనను తప్పుబట్టారు. దీని కారణంగా అమెరికాలో వైద్యులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తల సంఖ్య తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఏఐలో అమెరికా పోటీతత్వాన్ని కూడా దెబ్బతీస్తుందని హెచ్చరించారు.

# అమానవీయ చర్యలను సహించబోం

గతిన దర్యాప్తు పూర్తి చేసి, నిందితులకు కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. టీవీకే ఎమ్మెల్యే ఎన్ఎం కుమార్ ఆసుపత్రి వద్ద బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నారి హత్య ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 రోజుల్లోనే రాష్ట్రంలో నేరాల గ్రాఫ్ పెరిగిందని డీఎంకే విమర్శలు గుప్పించింది. ఈ ఘటన రాష్ట్రంలోని శాంతిభద్రతలపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తోందని ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ అన్నారు. బాధ్యులైనవారిని వీలైనంత త్వరగా న్యాయస్థానం ముందు నిలబెట్టి.. కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కోయంబత్తూర్‌లో 10 ఏళ్ల బాలిక గురువారం సాయంత్రం దుకాణానికి వెళ్లి అదృశ్యమైంది. తల్లిదండ్రులు పలు చోట్ల వెతికినా ఆచూకీ లభ్యంకాలేదు. శుక్రవారం ఓ చెరువులో బాలిక మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఓ వ్యక్తి బాలికను బైక్‌పై ఎక్కించుకొని వెళ్లినట్లు విచారణలో తేలడంతో అతడితో పాటు మరో అనుమానితుడిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

# చైనాలో ఘోర విషాదం

బీజింగ్(జనంసాక్షి):చైనాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. లియుషెన్యూ బొగ్గు గనిలో జరిగిన పేలుడు ఘటనలో మృతుల సంఖ్య భారీగా పెరిగింది. ఈ ప్రమాదంలో తొలుత మృతుల సంఖ్య తక్కువేనని వార్తలు రాగా.. తాజాగా ఆ సంఖ్య 82కి చేరింది. మరో 9 మంది ఆచూకీ గల్లంతైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు అక్కడి అధికారిక మీడియా ఈ వివరాలను వెల్లడించింది. షాన్సీ ప్రావిన్స్‌లోని టోంగౌజ్ గ్రూప్‌నకు చెందిన లియుషెన్యూ బొగ్గు గనిలో శుక్రవారం రాత్రి 7:30 గంటలకు గ్యాస్ లీకై పేలుడు సంభవించింది. ప్రమాద సమయంలో గనిలో 247 మంది కార్మికులు విధుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని.. సహాయక చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో కొందరిని రక్షించినట్లు సమాచారం. ఈ ఘటనలో ఎనిమిది మంది మరణించగా.. 38 మంది గల్లంతయ్యారని శనివారం తెల్లవారుజామున అక్కడి వార్తా సంస్థ పేర్కొంది. అయితే తాజాగా మృతుల సంఖ్య పెరిగిపోయినట్లు అక్కడి మీడియా పేర్కొనడం గమనార్హం. గనిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదానికి గల కారణాలపై కూడా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌స్పందించారు. గనిలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

### ఆ చిన్నారులందరూ

# ఏమవుతున్నారు?

చేసింది. పోలీసుల వద్ద ఉన్న క్రిమినల్ ట్రాకింగ్ డేటాబేస్, చైల్డ్ వెల్ఫేర్ అథారిటీల వద్ద ఉన్న 'విశాల్ వాసిల్య' డేటాబేస్ మధ్య సమన్వయం లేకపోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఐదు కీలక ఆదేశాలను జారీ చేసింది. దేశంలోని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న చిన్నారుల డేటాబేస్‌లన్నింటినీ అనుసంధానం చేయాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖను కోర్టు ఆదేశించింది. దీనివల్ల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు , జిల్లా బాలల రక్షణ విభాగాలు చైల్డ్ కేర్ హోమ్‌ల మధ్య సమాచారం రియల్ టైమ్‌లో షేర్ అవుతుంది. చాలా జిల్లాల్లో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కోర్టు ఆగ్ర హం వ్యక్తం చేసింది. దేశంలోని అన్ని తగిన అధికా రాలు, మౌలిక సదుపాయాలతో 4 వారాల్లోగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏదైనా చైల్డ్ మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే.. అధికారులు ప్రాథమికంగా దానిని కిడ్నాప్ లేదా అపహరణగా భావించి దర్యాప్తు ప్రారంభించాలి. దీనివల్ల ప్రొసీజర్ ఆలస్యం కాకుండా దర్యాప్తులో సీరియస్‌నెస్ వస్తుందని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆ కేసులో హ్యూమన్ ట్రాఫికింగ్ అనుమానాలు ఉంటే.. నిబంధనల ప్రకారం 4 నెలలు వేచి చూడకుండా వెంటనే కేసును బదిలీ చేయాలని స్పష్టం చేసింది. రక్షించిన లేదా రికవరీ చేసిన చిన్నారులను సాధారణంగా 24 గంటల్లోగా వారి కుటుంబాలకు అప్పగించాలి. ఒకవేళ ఆ నిర్దిష్ట చైల్డ్ ట్రాఫికింగ్ లేదా దోపిడీ వెనుక కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లు అనుమానం వస్తే తప్ప, మిగిలిన సమయాల్లో తక్షణమే తల్లిదండ్రుల వద్దకు చేర్చాలి. కుటుంబ సభ్యులపై అనుమానం ఉంటే ఆ బాధ్యతను చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు చూసుకోవాలి. రక్షించిన ప్రతి బిడ్డకు ఒకే గుర్తింపు ఉండేలా చూసుకోవడం, భవిష్యత్తులో వారి ఆచూకీని సులభంగా పర్యవేక్షించడం కోసం అవసరమైన అధికారిక రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ ప్రక్రియలను వేగవంతం చేయాలని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లను కోర్టు ఆదేశించింది. తద్వారా ఐడెంటిటీ డూప్లికేషన్‌ను నిరోధించవచ్చని పేర్కొంది. 2011 సెప్టెంబరులో చెన్నైలోని విరుగంబాక్కం పరిధిలో 'కవిత' అనే చిన్నారి అదృశ్యమైంది. స్థానిక పోలీసులు, సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేసినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు ఈ కేసును ఆచూకీ లభించనిది గా పేర్కొంటూ క్లోజర్ రిపోర్ట్ ఇచ్చారు. దీనిపై తండ్రి జి. గణేష్ దాఖలు చేసిన పిటిషన్‌ను 2025 మార్చిలో మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. చిన్నారి 2011 లో మిస్ అయింది కావున, 2013 లో వచ్చిన హోం శాఖ యాంటీ-ట్రాఫికింగ్ గైడ్‌లైన్స్ దీనికి వర్తించవని హైకోర్టు పేర్కొంది.ఈ తీర్పును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. 'చిన్నారి ఆచూకీ లభించనంత కాలం, చైల్డ్ ప్రొటెక్షన్ గైడ్‌లైన్స్, యాంటీ-ట్రాఫికింగ్ ప్రొటోకాల్స్ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించి, దేశవ్యాప్తంగా ఉన్న మిస్సింగ్ చిన్నారుల సమస్యపై ఈ సమగ్ర ఆదేశాలు జారీ చేసింది. ఇక, ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టుకు వాయిదా వేసింది. ఆ సమయంలోగా అన్ని రాష్ట్రాలు, అధికారులు దీనిపై నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

# గ్రీన్‌కార్డ్ నిబంధనలు అందరికీ వర్తించవు

స్వదేశానికి వెళ్లి దరఖాస్తు చేసుకోమని సూచిస్తాం' అని కహ్లర్ తెలిపారు. అయితే.. ఆ దరఖాస్తులు తమ దేశానికి ఏరకంగా ప్రయోజనం చేకూరుస్తాయి, వాటిని ఎలా నిర్ణయిస్తారనే వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. కొత్త నిబంధనల్లోని లోపాలను ఉపయోగించుకుంటూ ఈ వ్యవస్థను దుర్వినియోగం చేసే అవకాశాలు తగ్గిపోతాయని ఆయన స్పష్టం చేశారు.

# 38 నెలల్లో అద్భుతం

### హైస్పీడ్ రైల్వే స్టేషన్ నిర్మించిన చైనా రోబోలు..

**న్యూఢిల్లీ:**సముద్రంలో కిలోమీటర్ల కొద్దీ వంతెనలు నిర్మించినా.. కొండ కోనల్లో ఎత్తైన వారధులను కట్టినా.. అతి తక్కువ కాలంలో అత్యద్భుతంగా తీర్చిదిద్దడం చైనాకు వెన్నతో పెట్టిన విద్య. ఇప్పుడదే కోవలో ప్రపంచంలోనే అతి పెద్ద రైల్వే స్టేషన్లలో ఒకటైన చాంగ్‌కింగ్ ఈస్ట్ హైస్పీడ్ రైల్వే హబ్‌ను తీర్చిదిద్దింది. కేవలం 38 నెలల్లోనే ఈ ప్రాజెక్టును సాకారం చేసి చరిత్ర సృష్టించింది. భారీ స్థాయిలో రోబోలను వినియోగించి ఆ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. 2022 మే నెలలో చాంగ్‌కింగ్‌లోని నాన్స్ జిల్లాలో ఈ రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించారు. 2025 జూన్‌లో స్టేషన్‌ను ప్రారంభించారు. దీనికి సంబంధించిన 6 నిమిషాల వీడియోను ఇటీవలే ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్.. తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. 'భవిష్యత్తుకు స్వాగతం. చైనా ఇప్పుడు ప్రపంచంలోనే విస్తృతమైన హైస్పీడ్ రైల్వే నెట్‌వర్క్‌ను నిర్వహిస్తోంది' అని పేర్కొన్నారు. ఈ వీడియోను 5 కోట్ల మందికిపైగా చూశారు. సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో మాదిరిగా ఉందని కొందరు వ్యాఖ్యానించారు. ఈ రైల్వే స్టేషన్ 12.2 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. - హైస్పీడ్ రైళ్లతోపాటు మెట్రో రైళ్లు, బస్సులు, ట్యాక్సీలు, సుదూర ప్రయాణ రవాణా సౌకర్యాలకు ఇది నిలయంగా ఉంది. - 15 ప్లాట్‌ఫాంలు.. 29 ట్రాక్‌లున్నాయి. - గంటకు 16,000 మందికి సేవలందించగలదు.- ఏడాదికి 10 కోట్ల మంది దీని ద్వారా ప్రయాణించడానికి ఏర్పాట్లున్నాయి. - దీని ఉక్కు, గాజు నిర్మాణశైలివల్ల సహజంగా వెలుగు ఉంటుంది. - క్లిష్టమైన ప్రదేశంలో, 40 డిగ్రీల సెల్సియస్ ఉన్న అత్యధిక వేడి పరిస్థితుల్లో ఈ రైల్వే హబ్‌ను నిర్మించాల్సి వచ్చింది. దీంతో అత్యాధునిక రోబో సైన్యాన్ని రంగంలోకి దించారు. - లేజర్ గైడెడ్ నాలుగు చక్రాల స్క్రీడ్ రోబోలను వినియోగించారు. - లైడార్, ఏఐ, 5జీ టెక్నాలజీని ఉపయోగించి కాంక్రీట్ లెవెలింగ్‌లో మిల్లీమీటరు స్థాయి వరకూ కచ్చితత్వం సాధించారు. - మనుషుల కంటే మూడు రెట్ల వేగంతో ఈ రోబోలు పని చేశాయి. కార్మిక వ్యయాన్ని 40శాతం తగ్గించాయి. - 800 కేజీల గ్లాస్ ప్యానెళ్లను కచ్చితత్వంతో అమర్చడానికి రోబోలను వినియోగించారు. దీనివల్ల 90శాతం ప్రమాద రిస్కు తగ్గింది. - బహుళ దిశల వెల్డింగ్ రోబోలు, 24 గంటల పెట్రోలింగ్ రోబోలు ఉత్పాదకతను మరింత పెంచాయి.





కామారెడ్డి మున్సిపాలిటీ వ్యవహారాలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి నడిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించడాన్ని ఆమె అప్రజాస్వామిక చర్యగా అభివర్ణించారు. ఎన్నికైన చైర్‌పర్సన్‌కు కనీస సమాచారం ఇవ్వకుండా, అధికారులపై ఒత్తిడి తెచ్చి సమావేశం ఏర్పాటు చేయడం తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-2019తో పాటు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.

- చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి తీవ్ర ఆగ్రహం
- కామారెడ్డి మున్సిపాలిటీని ఎమ్మెల్యే తన ఎక్స్టెన్షన్ కౌంటర్‌గా మార్చుకున్నారు
- ఏ చట్టం ఏ నిబంధన ప్రకారం చైర్పర్సన్‌కి కౌన్సిలర్లకి సంబంధం లేకుండా సమావేశం ఏర్పాటు చేస్తున్నారో చెప్పాలి
- ఎమ్మెల్యే తీసుకునే నిర్ణయాలు... ఇచ్చే ఆదేశాలు ఏమాత్రం చెల్లవు

# మున్సిపాలిటీకి ముమ్మాటికి చైర్పర్సనే అధిపతి

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి మున్సిపల్ పాలనా?

**కామారెడ్డి ప్రతినిధి, మే 23 (జనంసాక్షి) :** కామారెడ్డి మున్సిపాలిటీని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి నడిపించేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి తీవ్రంగా మండిపడ్డారు. మున్సిపల్ అధికారులందరితో మే 23న క్యాంప్ ఆఫీస్‌లో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి కార్యాలయం నుండి కమిషనర్‌కు లేఖ రావడం, అధికారులపై ఒత్తిడి చేసి సమావేశం నిర్వహించడంపై ఆమె స్పందించారు. ఈ చర్యను అప్రజాస్వామికమని, తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-2019 రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఈ సమావేశం గురించి ఎన్నికైన చైర్ పర్సన్‌కు కనీస సమాచారం లేకపోవడాన్ని చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి తప్పుపట్టారు. "మున్సిపాలిటీలు రాజకీయ నాయకుల సొంత ఆస్తులు కావని 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం ప్రజల చేత ఎన్నికైన చైర్‌పర్సనే మున్సిపాలిటీకి అధిపతి అన్నారు. చట్టప్రకారం ఎమ్మెల్యే కేవలం ఒక ఎక్స్-అఫీషియో సభ్యుడు మాత్రమే, వారికి ఎలాంటి కార్యనిర్వాహక అధికారాలు ఉండవు" అని ఆమె స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మున్సిపాలిటీకి ఇచ్చే ఆదేశాలు ఏ మాత్రం చెల్లవు అని ఏ నిర్ణయమైనా మున్సిపల్ కౌన్సిల్ తీసుకోవాల్సిందే అని గుర్తు చేశారు. "కామారెడ్డి మున్సిపాలిటీని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎక్స్టెన్షన్ కౌంటర్‌గా మార్చలేరని ప్రజాస్వామ్య సంస్థలు రాజకీయ బెదిరింపుల కింద పనిచేయవు," అని ఆమె హెచ్చరించారు. అధికార యంత్రాంగంపై ఒత్తిడి తీసుకువచ్చి బెదిరింపులకు దిగి...ప్రజల చేత ఎన్నికైన చైర్పర్సన్...కౌన్సిలర్లను పక్కనపెట్టి ఎమ్మెల్యే తన సొంత కార్యాలయంలో సమావేశం నిర్వహించడం తగదన్నారు. మున్సిపాలిటీ అధికారాలను తుంగలో తొక్కుతూ సమాంతర పరిపాలనను సృష్టిస్తూ, అధికారులపై ఒత్తిడి తెస్తూ స్థానిక సంస్థల స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తోందని ఉమారాణి ఆరోపించారు. ఏ అధికారంతో ఎమ్మెల్యే మున్సిపల్ యంత్రాంగాన్ని తన ఆఫీస్‌కు పిలిపించుకుంటున్నారని ఆమె ప్రశ్నించారు.

ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని మున్సిపాలిటీల గౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ అప్రజాస్వామిక ధోరణి ఇలాగే కొనసాగితే ప్రభుత్వ పరమైన మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. తనకు సమాచారం ఇవ్వకుండా ఈ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్క అధికారి నుంచి వివరణ కోరుతామని తెలిపారు.

# గ్రామ అభివృద్ధిపై పునరాలోచన

## దక్షిణ బస్తర్‌లో 1700 మంది పిల్లల కోసం ఎన్‌ఎండీసీ వేసవి శిబిరం



**హైదరాబాద్ మే 23 (జనంసాక్షి) :** గిరిజనవర్గాల పిల్లల అభివృద్ధి కోసం రూపొందించిన ఒక ప్రత్యేకమైన క్షేత్రస్థాయి చొరవలో భాగంగా, ఎన్ఎండీసీ దంతేవాడ జిల్లాలోని 17 గ్రామాలలో 20 మే నుండి 15 జూన్ 2026 వరకు వేసవి శిబిరాలను ప్రారంభించింది. ఈ చొరవ ద్వారా సుమారు 1700 మంది పిల్లలు తమ వేసవి సెలవుల్లో అనుభవపూర్వక అభ్యాసం, సృజనాత్మకత, క్రీడలలో పాల్గొంటారని అంచనా. చాలా గ్రామాలలో కార్యకలాపాలు ప్రారంభం కాగా, బ్యాచ్ సంఖ్యను పెంచేందుకు సమీకరణ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం, ప్రతి గ్రామంలో ఎన్ఎండీసీ వేసవి శిబిరానికి రోజువారీ హాజరు 30 నుండి 40 మంది పిల్లలు ఉంటున్నారు. ఈ పిల్లలు మూడు నుండి నాలుగు గంటల పాటు పఠనం, చేతిపనులు, మరియు సంగీత వర్క్‌షాప్‌లలో పాల్గొని తమ జ్ఞానాన్ని పెంపొందించుకుంటారు. అనంతరం ఫ్రిస్బీ, కబడ్డీ, మరియు ఖో-ఖో వంటి ఉత్సాహభరితమైన ఆటలు ఆడి, ఆరోగ్యకరమైన అల్పాహారంతో ఆ రోజును ముగిస్తారు. విద్యా, సామాజిక అభివృద్ధి రంగంలో పనిచేస్తున్న వోస్కా (డబ్ల్యూఓఎస్ సీఏ) అనే సంస్థ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ వేసవి శిబిరాలు, బస్తర్‌లోని తదుపరి తరం అభివృద్ధి చెందడానికి సురక్షితమైన, ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. క్రమబద్ధమైన సృజనాత్మక అభ్యాస అవకాశాలు పరిమితంగా ఉన్న గ్రామీణ సమాజాలలో, క్షేత్రస్థాయిలోని సామర్థ్యాలు, ఆకాంక్షలలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఎన్ఎండీసీ ఈ అంతరాన్ని పూడుస్తోంది. గ్రామ అభివృద్ధి పట్ల తన విస్తృత నిబద్ధతలో భాగంగా, ఈ కార్యక్రమం వెనుకబడిన వర్గాల పిల్లలలో సామాజిక, పార్శ్వ నైపుణ్యాలను పెంపొందించి, వారు ఆత్మవిశ్వాసం గల

# మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం మాది

- తుర్కయంజాల్, తొర్రూర్ డివిజన్లలో రూ.8.9 కోట్ల సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- అభివృద్ధి పనులకు అడ్డుపడితే బీఆర్ఎస్ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు



**ఇబ్రహీంపట్నం, మే 23(జనం సాక్షి)**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా ప్రజలను మాటలతో మభ్యపెట్టే సంస్కృతి కాంగ్రెస్‌ది కాదని, చేతలతో అభివృద్ధి చేసి చూపించేదే తమ ప్రభుత్వమని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా శ్రమిస్తున్నట్లు ఆయన తెలిపారు.

శనివారం నియోజకవర్గ పరిధిలోని తొర్రూర్, తుర్కయంజాల్ డివిజన్లలోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి విస్తృతంగా పర్యటించారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రూ.8.9 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తొర్రూర్ డివిజన్ పరిధిలోని మునగనూర్, ఇంజాపూర్, బ్రాహ్మణపల్లి మరియు తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని రాగన్నగూడ, కమ్మగూడ, యంజాల్ కాలనీలలో రోడ్ల సమస్య తీవ్రంగా ఉండేది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవతో హెచ్ఎండీఏ ద్వారా రూ.8.9 కోట్లు మంజూరు చేయించి, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయించాం.

సమస్యలకు శాశ్వత పరిష్కారం: ప్రతి ఊరిలో మౌలిక సదుపాయాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలతో పాటు, నియోజకవర్గంలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను పెద్దఎత్తున అందిస్తున్నాం. రాజకీయాలకు అతీతంగా నిధులు కేటాయిస్తున్నాం కాబట్టి, ప్రజాప్రతినిధులంతా నియోజకవర్గ వికాసానికి కలిసి రావాలి. ప్రభుత్వ పనులకు అడ్డుపడితే ఊరుకోం: రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలిక లక్ష్యంతో చేపడుతున్న ప్రజా ఉపయోగకర కార్యక్రమాలకు బీఆర్ఎస్ నేతలు అడ్డుతగులుతున్నారు. ఇదే ధోరణి కొనసాగిస్తే రాబోయే రోజుల్లో ఆ పార్టీ నేతలకు ప్రజలు గతానికి మించిన రీతిలో బుద్ధి చెబుతారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కురుమ మంగమ్మ, కొషికే ఐలయ్య, ధనరాజ్ గౌడ్ వివిధ శాఖల అధికారులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చూడ చూడ ధరలు పెరిగే

- ఇందిరమ్మ ఇళ్లకు ధరల గ్రహణం బట్టే
- సర్కారు లక్ష్యం సాగిల్లబట్టే?



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 23 (జనం సాక్షి)తెలంగాణలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మెటీరియల్ ధరలు భారీగా పెరగడం వల్ల పనుల పురోగతి మందగించి లబ్ధిదారులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరలు 40 నుంచి 50 శాతం వరకు పెరగడమే దీనికి ప్రధాన కారణం.

దీనివల్ల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఎంతవరకు ఫలితం ఇస్తాయో చూడాలి. గద్వాల జిల్లాలో మొదటి విడతలో 6,778 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 5,910 పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో కేవలం 619 ఇళ్లు మాత్రమే పూర్తి కాగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. 868 ఇళ్లు ప్రారంభమే కాలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ధరల భారం పెరగడంతోనే ఈ పరిస్థితి ఉందని లబ్ధిదారులు అంటున్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తామని జిల్లా అధికారులు అంటున్నారు. ధరల పెరుగుదలతో లబ్ధిదారుల ఇబ్బందులునిర్మాణ సామాగ్రి భగ్గుమంది . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమైనప్పటి నుండి ఇసుక, మొరం, కంకర, ఇటుకలు, మార్బుల్స్ మరియు స్టీల్ వంటి ప్రతి వస్తువు ధరలు విపరీతంగా పెరిగాయి. సగం కట్టాక నిలిచిన పోతున్న పనులు ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం రూ. 5 లక్షలకు పెరిగిన, ధరలకు సరిపోకపోవడంతో చాలా చోట్ల ఇండ్ల నిర్మాణాలు బేస్మెంట్ లేదా పిల్లర్ల స్థాయిలోనే ఆగిపోతున్నాయి. అదనపు అప్పుల భారంతో సకాలంలో ఇల్లు పూర్తి చేయకపోతే బిల్లులు రావనే ఆందోళనతో లబ్ధిదారులు బయట ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చి మరీ ఇళ్లు నిర్మించుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం తీసుకుంటున్న రాయితీ చర్యలు ఈ ధరాఘాతం నుండి లబ్ధిదారులను ఆదుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం కొన్ని ముందడుగులు వేసింది. తక్కువ ధరకే సిమెంట్ మరియు స్టీల్ ను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రాయితీ ధరలపై సిమెంట్‌ను బస్తా రూ. 260 కి, అలాగే స్టీల్‌ను టన్ను రూ. 47,000 కే అందించేలా ప్రభుత్వం సిమెంట్, స్టీల్ కంపెనీల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. రుణ సదుపాయంతో పెరిగిన ఖర్చుల నేపథ్యంలో లబ్ధిదారులకు ఊరటనిచ్చేందుకు మహిళా సంఘాల మెప్మా మరియు సెర్ప్ ద్వారా రూ. 1 లక్ష వరకు అదనపు రుణాన్ని కూడా ఇప్పించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ధరల ప్రభావం ఇలా ఉంటే, మరోవైపు తెలంగాణ ప్రభుత్వం జూన్ 2 నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఈ విడతలో అర్హులైన పట్టణ పేదలకు ఉపాధి ప్రాంతాలకు సమీపంలోనే ఇళ్లను నిర్మించనున్నారు.

# ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి) :** వరి మొక్కజొన్న దాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు శనివారం నాడు షాద్‌నగర్ మార్కెట్ యార్డును బీజేపీ నాయకులు సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ అందె బాబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి ఇస్నాత్ శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మార్కెట్ యార్డును సందర్శించిన నాయకులు రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ యార్డు సెక్రటరీతో సమావేశమై కొనుగోలు ప్రక్రియలో ఉన్న లోపలపైన చర్చించారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేల ఆర్థిక సాయం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వరికి ప్రకటించిన రూ.500 బోనస్‌ను వెంటనే బిల్లులతో పాటు చెల్లించి రైతులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాల్లోని ఐకేపీ సెంటర్లలో మౌలిక వసతులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకుని రైతులకు అండగా నిలవాలని సూచించారు. మార్కెట్ యార్డులకు వచ్చే రైతులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో పిట్టల సురేష్, మల్చలం మురళి, శ్రీనివాస్ చారి, ఎంకనోళ్ల వెంకటేష్, రఘు, శివశంకర్, నరేష్, నవీన్, కార్తీక్, సాయి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు..

# నీటి సరఫరా మరింత మెరుగుపరిచేందుకు చర్యలు

- రూ.88.60 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికలు
- సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు మేయర్ ఆదేశం
- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో పాల్గొన్న మేయర్ మహంకాళి స్వామి

**గోదావరిఖని, మే 23 (జనంసాక్షి) :** నగరంలో నీటి సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు రూ.88.60 కోట్ల అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (యూఐడీఎఫ్) నిధులతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. శనివారం పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్, మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖల అధికారులతో పాటు సంబంధిత కాంట్రాక్టర్‌తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటి సరఫరా అభివృద్ధి పనుల్లో భాగంగా కొత్తగా నిర్మించనున్న ఎనిమిది ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్లకు తగిన స్థలాలను గుర్తించాలని మున్సిపల్ ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన భూములు గుర్తించిన పక్షంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారంతో ఆయా సంస్థల ఉన్నతాధికారులతో సంప్రదించి స్థలాల కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇప్పటివరకు పూర్తిస్థాయిలో లేదా పాక్షికంగా మాత్రమే నీటి సరఫరా అందుతున్న ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా పీకే, రామయ్య కాలనీ ప్రాంతాల్లో ఎల్ఎస్ఆర్ నిర్మాణం జరిగితే లింగాపూర్, మేడిపల్లి తదితర ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్‌లో భాగంగా 76 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్ నెట్‌వర్క్ నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని లీకేజీలు లేకుండా నాణ్యమైన డీఐ పైప్‌లైన్లను ఉపయోగించాలని, తద్వారా వ్యవస్థ ఎక్కువకాలం మన్నికగా ఉండేలా చూడాలని మేయర్ సూచించారు. పనులను త్వరగా ప్రారంభించి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో రామగుండం నగరపాలక సంస్థ ఎస్ఈ గురువీర, పబ్లిక్ హెల్త్ డీఈ నరసింహస్వామి, మున్సిపల్ డీఈ జగదీశ్వర్, ఏఈలు మీర్, మనోజ్, మౌనిక, కోయ కన్స్ట్రక్షన్స్ ప్రతినిధి రావత్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల సరఫరాపై పోలీసుల నిఘా

## 3.69 కోట్ల డ్రగ్స్ పట్టివేత

**శేరిలింగంపల్లి, మే 23 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంపై ఈ మధ్యకాలంలో ఎస్ఓటి విభాగం అధికారులు, ఎన్డిపిఎస్, ఇతర విభాగాల పోలీసు అధికారులు ప్రత్యేక నిఘాలు ఏర్పాటు చేస్తుండడంతో ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుండి శనివారం వరకు భారీ మొత్తంలో మాదకద్రవ్యాలను సీజ్ చేయడం జరిగిందని సైబరాబాద్ ఎస్.ఓ.టి విభాగం డిసిపి శోభన్ కుమార్ తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల రవాణాపై, వినియోగంపై గట్టి నిఘాను పెంచడం జరిగిందని, ప్రత్యేక బృందాలను మఫ్టీ లో దించి ఎక్కడికి అక్కడ డేగ కన్నుతో తాము పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని, కొనుముందు కూడా తమ చర్యలు మరింత కట్టుదిట్టంగా ఉంటాయని డిసిపి తెలియజేశారు. గత 53 రోజులుగా ఎన్డిపిఎస్ చట్టం కింద విస్తృతంగా తనిఖీలను చేపట్టి మాదకద్రవ్య ముఠాలను ఎక్కడికి అక్కడ అదుపులోకి తీసుకొని ఆ లింకులను పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని డిసిపి శోభన్ కుమార్ మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన దాడుల్లో మొత్తం 61 కేసులను నమోదు చేసి 1504 మంది నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు వారి వద్ద నుండి ఇప్పటివరకు 3 కోట్ల 69 లక్షల 21 వేల రూపాయల విలువచేసే వివిధ రకాల మాదకద్రవ్యాలను స్వాధీనపరచుకోవడం జరిగిందని ఆయన వివరించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల సరఫరాను పూర్తిగా అడ్డుకోవడంతోపాటు నియంత్రించడం ద్వారా డ్రగ్ సరఫరా కార్యకలాపాలకు పూర్తిగా పెట్టాలని అధికారులమంతా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామని, మాదకద్రవ్యాల సరఫరాకు సంబంధించి క్రయవిక్రయాలపై ప్రజలకు ఏదైనా అనుమానాలు ఉన్నా, స్పష్టమైన సమాచారం ఉన్నా శేరిలింగంపల్లి జోన్ పరిధికి సంబంధించి 8712680370 మరియు కూకట్పల్లి జోన్ కు సంబంధించి 8712663348 అలాగే కుత్బుల్లాపూర్ జోన్ కు సంబంధించి 8712663660 అధికారులకు సమాచారం అందివ్వాలని డిసిపి కోరారు.

# నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలి

- బ్యాంకర్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచన
- ఆర్థిక సంవత్సరానికి వార్షిక రుణ ప్రణాళిక ప్రారంభోత్సవం




**హైదరాబాద్, మే 23 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్ బీసీ), మార్చి 2026తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంకుల పనితీరును సమీక్షించేందుకు తన 49వ త్రైమాసిక సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది. అలాగే, 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళికను హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో ప్రారంభించింది. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్ ఐఏఎస్, ప్రధాన కార్యదర్శి (ఆర్థిక శాఖ) సందీప్ కుమార్ సుల్తానియా ఐఏఎస్, కార్యదర్శి (ఆర్థిక, ప్రణాళిక శాఖ) డాక్టర్ గౌరవ్ ఉప్పల్ ఐఏఎస్, ప్రాంతీయ సంచాలకుడు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చిన్మోయ్ కుమార్, నాబార్డు జీఎం ఆర్. గణపతి, ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం నీలేష్ ద్వివేది, ఎస్బీఐ, కన్వీనర్, ఎస్ఎల్ బీసీ జీఎం సతీష్ కుమార్, తెలంగాణ ప్రభుత్వం, భారత ప్రభుత్వ సంబంధిత శాఖల సీనియర్ అధికారులు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకులు వివిధ వ్యవసాయ, ఎంఎస్ఎంఈ సమాఖ్యల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, వివిధ లక్ష్యాలను సాధించడంలో బ్యాంకుల కృషిని అభినందిస్తూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యాలను కూడా సాధించడం కొనసాగించాలని బ్యాంకులను కోరారు.

# మే 25 నుంచి 30 వరకు మహిళా సంక్షేమ వారోత్సవాలు

- అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రత్యేక కార్యక్రమాలు
- 'జల్ సంచయ్-జల్ భాగీదారి' అమలుపై అధికారులకు దిశానిర్దేశం

**మహబూబ్ నగర్ ప్రతినిధి మే 23(జనం సాక్షి ):**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 25 నుంచి 30 వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారోత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామ పంచాయతీ స్థాయిలో మే 25న నిర్వహించే గ్రామ సంఘాల సమావేశాలకు సర్పంచులు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తదితర ప్రజాప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార స్టాళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మే 26న సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామ స్థాయి స్వయం సహాయక సంఘాల సభ్యులను సన్మానించాలని తెలిపారు. వికలాంగులు, వృద్ధ మహిళలు, కిశోర బాలికల కోసం ప్రత్యేక సంఘాలను నమోదు



చేయాలని, కిశోర బాలికల సంఘాలకు బ్యాంకు ఖాతాల ప్రారంభంలో బ్యాంకు అధికారులు చొరవ చూపాలని సూచించారు. అదే రోజు కిశోర బాలికల కోసం "స్నేహ చిల్డ్రన్స్ పార్లమెంట్" కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా, మండల సమాఖ్యల కోసం రుణమేళాలు నిర్వహించి బ్యాంకు లింకేజీలు కల్పించనున్నట్లు చెప్పారు. మే 28న కొత్త గ్రామ సంఘ భవనాలు, ఆహార ధాన్య నిల్వ భవనాలకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పూర్తయిన భవనాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

భూత్పూర్, చిన్నచింతకుంట, దేవరకద్ర, మహబూబ్‌నగర్ మండలాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మిగిలిన సంఘ సభ్యులకు చీరల పంపిణీతో పాటు మహిళా సమాఖ్యలకు కేటాయించిన కొత్త బస్సులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. మే 29న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపారవేత్తల కోసం ఇంక్యుబేటర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మే 30న అంగన్‌వాడీ పాఠశాలల్లో నమోదు కార్యక్రమం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

మహిళా సంక్షేమ వారోత్సవాల్లో ఆరోగ్య, విద్య, సంక్షేమ, సెర్ప్, ఏపీఎంలు తదితర అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'జల్ సంచయ్-జల్ భాగీదారి' కార్యక్రమం అమలుపై కూడా సమీక్ష నిర్వహించారు. పెర్కొలేషన్ ట్యాంకులు, మ్యాజిక్ సోక్ పిట్స్, కమ్యూనిటీ సోక్ పిట్స్, ఫిల్టర్ ఛానెల్స్ వంటి నీటి సంరక్షణ నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలు, వివరాలను మే 31లోగా జీజీడీ 2.0 యాప్‌లో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

గత రెండు సంవత్సరాల్లో చేపట్టిన నీటి సంరక్షణ పనులను అటవీ, వ్యవసాయ, భూగర్భ జలాలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, సాగునీటి, ఉద్యానవన, మిషన్ భగీరథ తదితర శాఖలు గుర్తించి నమోదు చేయాలని సూచించారు. ఈ వివరాల ఆధారంగా ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అవార్డులు

# మెడికల్ బోర్డు పేరుతో కార్మికుల మోసం

- పాత ఫోటోలతో ప్రచారం చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న గుర్తింపు సంఘం
- 23న జరిగేది రెగ్యులర్ మెడికల్ బోర్డు కాదని టిబీజీకేఎస్ స్పష్టం : టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం పేరుతో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు తప్పుడు ప్రచారాలు చేస్తూ కార్మికులను మోసం చేస్తున్నాయని టీబీజీకేస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి ఆరోపించారు. మంత్రులు, సీఎండి, ఉన్నతాధికారులను కలిసామని చెబుతూ పాత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసి త్వరలోనే సమస్యలు పరిష్కారమవుతాయని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.
23వ తేదీన నిర్వహించనున్న మెడికల్ బోర్డు విషయంలో కూడా "నేనే పెట్టించాను" అంటూ గుర్తింపు సంఘాలు గొప్పలు చెప్పుకుంటున్నాయని, కానీ అది రెగ్యులర్ మెడికల్ బోర్డు కాదని స్పష్టం చేశారు. గత మూడున్నర సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న 32 మందికి సంబంధించిన ప్రత్యేక బోర్డు మాత్రమేనని తెలిపారు. రెండు సంవత్సరాల కిందట దరఖాస్తు చేసుకున్న కార్మికులందరినీ పిలిచే విధంగా రెగ్యులర్ మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులు కోరుకుంటున్నారని, అయితే దీనిని రెగ్యులర్ బోర్డు అంటూ ప్రచారం చేయడం కార్మికులను మభ్యపెట్టడమేనని రాజిరెడ్డి పేర్కొన్నారు.

**కొత్త బావుల పేరుతో అసత్య ప్రచారం**
కొత్త బావుల పేరిట ప్రభుత్వం, గుర్తింపు సంఘాలు కలిసి కార్మికులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఇవన్నీ కొత్త గనులు కాదని, పాత




మైన్స్ ఎక్స్‌టెన్షన్ పర్మిషన్లేనని తెలిపారు. కొన్ని గనులకు ఇప్పటికే గతంలోనే అనుమతులు వచ్చాయని, వాటినే ఇప్పుడు కొత్త ప్రాజెక్టులుగా చూపిస్తూ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

**మారుపేర్ల సమస్యపై జాప్యం**
మారుపేర్ల సమస్యను కూడా ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారని, "లీగల్ ఒపీనియన్" పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. పదో తరగతి పాస్ కాని డిపెండెంట్లపై విజిలెన్స్ పేరిట వేధింపులకు గురిచేసే సర్క్యులర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.
ఈ పత్రికా సమావేశంలో టిబీజీకేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, అయిలి శ్రీనివాస్, జావేద్ పాషా, చెల్పూరి సతీష్, చల్లా రవీందర్ రెడ్డి, బేతి చంద్రయ్య, అబ్దుల్ గని, దూట శేషగిరి, జనగామ మల్లేష్, అడ్డగట్ల గోపి, పుల్కాక శంకర్, రామ్ రెడ్డి, నూతి రాజకుమార్, మహేష్, కొప్పుల శ్రీనివాస్, కళాధర్ రెడ్డి, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం



- ఖాసీంపేట ఐకెపి ముందు రైతులతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా

**గన్నేరువరం, మే 23 (జనంసాక్షి):** ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శనివారం గన్నేరువరం మండలంలోని ఖాసీంపేట గ్రామంలో ఐకెపి సెంటర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ముందు రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ప్రస్తుతం 14 లారీలు, 7 డీసీఎం వ్యాన్ లో ధాన్యం బస్తాలు మాత్రమే తరలించారు. ఇంకా ఎనిమిది లారీల ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేసి తరలిస్తారని రైతులు వాపోయారు. ఇప్పటివరకు 5,500 క్వింటాళ్లు తరలించినప్పటికీ 600 క్వింటాళ్లు తూకం వేసి నిల్వ ఉంచారు. ఇంకా 3 వేల క్వింటాళ్ల కాంట వేసేది ఉందన్నారు.. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలమైందని, సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులతో సరైన సమీక్ష నిర్వహించకపోవడం మూలంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుందని, రాబోయే కొద్ది రోజుల్లో రోహిణి కార్తె ప్రారంభం అయ్యి వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని, ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు సగం కూడా కాలేదని నోటి కందిన పంట వర్షార్పణమయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో అధిక తూకంతో పాటు, గన్ని బ్యాగులు లేకపోవడం, లారీల కొరతతో సతమతమవుతున్నారని అన్నారు. పది రోజుల్లో ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో దాన్యం కొనుగోలు సక్రమంగా జరి గే విధంగా మండల అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.
రైతులను ఇబ్బంది పెట్టిన నాయకులు అధికారులకు పుట్టగతులు ఉండవని, రాబోయే రోజుల్లో బాధిత రైతులు అధికార పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పుల్లెల లక్ష్మణ్, న్యాత సుధాకర్, గొల్లపల్లి రవి, కొట్టే భూమయ్య, బూర శ్రీనివాస్, సంధవేణి తిరుపతి, మీసాల ప్రభాకర్, జిల తిరుపతి, మునగంటి సంతోష్,బండి తిరులతి,బద్దం వెంకటరెడ్డి, బొజ్జ అనిల్, మునగంటి శేఖర్,గుర్రం రమణారెడ్డి, సాయిని తిరుపతి, పాలేపు అనిల్, బొజ్జ మహి,బొజ్జ పార్శారం, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.

# విధుల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలి

- కరీంనగర్ ఏఆర్ ఏసీపీ ప్రతాప్
- పీఎస్ఓలు, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ సిబ్బందికి కీలక దిశానిర్దేశం
- క్రమశిక్షణ, అప్రమత్తతే విజయానికి మూలమని స్పష్టం
- కరీంనగర్ కమీషనరేట్‌లో ఏఆర్ సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం

**కరీంనగర్ బ్యూరో, మే 23 (జనంసాక్షి) :**

ప్రజాప్రతినిధులు, వీఐపీల భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న పీఎస్ఓలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అత్యున్నత ప్రమాణాలతో విధులు నిర్వహించాలని కరీంనగర్ ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఆదేశించారు. శనివారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని తన కార్యాలయంలో ఏఆర్ సిబ్బందితో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.
విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రామాణిక విధానాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. చిన్న పొరపాటు కూడా తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ అప్రమత్తత, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని స్పష్టం చేశారు.
పీఎస్ఓలు వీఐపీల భద్రతను ప్రథమ కర్తవ్యంగా భావించాలని, ఆయుధాల నిర్వహణలో నైపుణ్యం పెంపొందించుకోవడంతో పాటు రూట్ చెకింగ్, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు. వీఐపీల ప్రయాణ ప్రణాళికలకు సంబంధించిన సమాచారం గోప్యతను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం, మానసిక దృఢత్వం, సమయస్ఫూర్తితో వ్యవహరించాలని చెప్పారు. ఈ విభాగంలో చిన్న నిర్లక్ష్యమే తీవ్ర ప్రమాదాలకు దారితీసే అవకాశమున్న ందున ప్రతి చర్యలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డాగ్ స్క్వాడ్ హ్యాండ్లర్లు తమ శునకాల పట్ల ప్రేమ, ఓపికతో వ్యవహరిస్తూ వాటి ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. "హ్యాండ్లర్ మెదడు-కుక్క ముక్కు సమన్వయంతోనే ఆపరేషన్లు విజయవంతమవుతాయి" అని పేర్కొన్నారు. వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణే విజయానికి మూలమని, ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (అడ్మిన్) రజినీకాంత్, ఆర్ఎస్ఐలు నీలవేణి రాజు, కార్తీక్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం

- గాలివాన బాధితులకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి భరోసా
- తక్షణ సహాయంగా నిత్యావసర సరుకుల పంపిణీ
- ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ల హామీ
- మంచిప్ప, బైరాపూర్‌లో నష్టాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే
- సీఎం సహాయనిధి రూ.2.5 లక్షల ఎల్ఓసీ అందజేత

**నిజామాబాద్ రూరల్, మే 23 (జనంసాక్షి) :**
ఈ నెల 19న ఆకస్మికంగా కురిసిన గాలివాన బీభత్సంతో మోపాల్ మండలంలోని మంచిప్ప, బైరాపూర్ గ్రామాల్లో నష్టపోయిన కుటుంబాలకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి భరోసానిచ్చారు. శనివారం ఆయా గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే, దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని, ఎవరూ అధైర్యపడవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. మంచిప్పలో 16, బైరాపూర్‌లో 16 కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఇళ్లు కోల్పోయిన బాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేయగా, వారికి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే త్వరలోనే ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ సందర్భంగా విద్యుత్, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులతో మాట్లాడి నష్టం వివరాలు సేకరించారు. నష్టాన్ని అంచనా వేసి బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గాలివాన సంభవించిన వెంటనే అధికారులతో పాటు స్థానిక సర్పంచ్‌లతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా ఏపీ పర్యటనలో ఉండటం వల్ల వెంటనే రాలేకపోయానని పేర్కొన్నారు.
మంచిప్ప గ్రామంలో 16 ఇళ్లు దెబ్బతినగా, అందులో 12 పాక్షికంగా, నాలుగు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు



ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే మంచిప్పలో 53 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అందులో 48 ఇళ్ల గ్రౌండింగ్ పూర్తయిందన్నారు. బైరాపూర్‌లో 21 మందికి ఇళ్లు మంజూరు చేయగా, 13 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే రోజుల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, రాష్ట్ర గీత కార్మిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోపాల్ సాయరెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి, పార్టీ నాయకులు ప్రతాప్ సింగ్, మంచిప్ప సర్పంచ్ గంగామణి-రాజేష్, బైరాపూర్ సర్పంచ్ కేతావత్ శాంత-వసంత్, ఎమ్మార్వో, హౌసింగ్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.
ఇదే సందర్భంగా మోపాల్ మండలం చింతల్ తండాకు చెందిన క్యాతం సన్నీ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, శస్త్రచికిత్స కోసం అవసరమైన రూ.2.5 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. అత్యవసర సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సహాయంపై బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రామోజీపేటలో అగ్నిప్రమాదం

**మామిడి తోట దగ్ధం**

**ఇల్లంతకుంట మే 23 (జనంసాక్షి) :**
ఇల్లంతకుంట మండలం చిక్కుడువాని పల్లె గ్రామంలో ప్రమాదవశాత్తు శనివారం పెద్ద అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. చిక్కుడువాని పల్లె గ్రామ శివారులోని ఓ మామిడి తోట సమీపంలో ఉన్న విద్యుత్ హై టెన్షన్ వైర్లు ఒక్కదాని పై ఒకటి గాలి దుమారంతో తాకడంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో ఆ మంటలు కాస్త పక్కనే ఉన్న మామిడి తోటలకు వ్యాప్తి చెందడంతో, కోతకు వచ్చిన మామిడికాయలు, మామిడి చెట్లు పూర్తిగా ఖాళీ బూడిద అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ చింత మడక కళ్యాణ్, ఉపసర్పంచ్ చిక్కుడు సత్యం, గ్రామస్తులు వెంటనే మామిడి తోట వద్దకు చేరుకొని మంటలు ఆర్పారు. ఇప్పటికే చాలావరకు చెట్లు, మామిడికాయలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీస్ కానిస్టేబుల్ రాధారపు సురేష్, జిపిఓ రాజు, యూత్ సభ్యులు పూర్తిగా ట్యాంకర్ ను తీసుకొచ్చి మంటలు ఆర్పి అదుపులోకి తీసుకొచ్చారు. సుమారుగా నాలుగు టన్నుల మేర మామిడి పంట నష్ట పోయినట్టుగా రైతు, సర్పంచ్ మామిడి కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- ఉద్యోగ సాధన మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు
- రామగుండం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష
- పలు కీలక అంశాలపై అధికారులతో సమీక్ష

**పెద్దపల్లి, మే 23 (జనంసాక్షి) :**
జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని, ఆరోగ్యంతో పాటు ఆలోచనా శక్తిపైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. భావితరాలు మత్తు పదార్థాల పట్ల ఆకర్షితులు కాకుండా మంచి-చెడుపై సరైన అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యాసంస్థల పరిసరాల్లో డ్రగ్స్ సరఫరా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచడంతో పాటు, వాటి రవాణా, సాగు, విక్రయాలు, వినియోగం నివారణకు పోలీస్, ఎక్సైజ్, విద్య, వైద్య, రెవెన్యూ, అటవీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి వారికి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించాలని వైద్య శాఖ




అధికారులకు సూచించగా, అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీసీపీ రామ్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ప్రమోద్‌కుమార్, ఏసీపీలు కృష్ణ, రమేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆరో రోజు "ఉద్యోగ సాధన మేళా" విజయవంతంగా ముగిసింది. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టాస్క్, జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. యువతి, యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం యువ పార్లమెంట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక మెమెంటోలు అందజేసి అభినందించారు. మెగా జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎ.సురేష్, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి ఎం.రాజశేఖర్, జీఎం డీఐసీ కీర్తికాంత్, టాస్క్ డీఈటీ అధికారి కౌసల్య, ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.
రామగుండం నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి పాల్గొన్న ఆయన, మెడికల్ కళాశాల నిర్మాణం, మున్సిపల్ రోడ్ల అభివృద్ధి, రెవెన్యూ శాఖ పనులు, డ్రైనేజీ నిర్మాణాలు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల పనులు, 2బీహెచ్‌కే గృహ నిర్మాణాల పురోగతిని సమీక్షించారు. పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా అమలు జరగాలని సూచించారు. పనుల అమలులో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు సురేష్, బి. గంగయ్య, సీపీవో రవీందర్, ఈఈ పీఆర్, ఆర్అండ్‌బీ ఈఈ భావ్‌సింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఎస్సీ, ఎస్టీ బాధితులకు సకాలంలో
# న్యాయం అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- అట్రాసిటీ కేసుల పరిహారం నిర్దేశిత గడువులోగా అందించాలి
- సివిల్ రైట్స్ డేకు తహసీల్దార్, ఎస్సైలు తప్పనిసరిగా హాజరు కావాలి
- ఎండింగ్ కేసుల్లో సాక్ష్యాధారాల సమర్పణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**పెద్దపల్లి, మే 23 (జనంసాక్షి) :** ఎస్సీ, ఎస్టీ బాధితులకు చట్టప్రకారం సకాలంలో న్యాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సూచించారు.శనివారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సమగ్రంగా సమీక్షించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసే పరిహారాన్ని మార్గదర్శకాల ప్రకారం నిర్దేశిత గడువులోగా విడుదల చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. పరిహారానికి సంబంధించిన ఫైళ్లను ఆలస్యం చేయకుండా వెంటనే క్లియర్ చేయాలని సూచించారు.కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు ప్రతి సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి తహసీల్దార్, ఎస్సైలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కార్పొరేట్ కళాశాలల వంటి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యావకాశాలను పొందాలని కలెక్టర్ తెలిపారు.పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుల్లో నిబంధనల ప్రకారం అవసరమైన సాక్ష్యాధారాలను కోర్టులకు సమర్పించి బాధితులకు చట్టబద్ధమైన న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, పెద్దపల్లి మరియు రామగుండం డీసీపీ, ఏసీపీలు, పెద్దపల్లి మరియు మంథని ఆర్డీవోలు, డీఎస్సీడీవో రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, ఆర్ అండ్ బీ ఈఈ, ఏడి మైన్స్, జిల్లా ఉపాధి అధికారి, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి రాజగోపాల్, డీవీఎంసీ సభ్యులు కవ్వంపల్లి సతీష్, దావు రమేష్, జాది ప్రభాకర్, పార్సా విజయ్ కుమార్, ఎరుగురాల భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కౌమార బాలికల ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**మెప్మా ఆధ్వర్యంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహణ**

**కరీంనగర్ అర్బన్ మే 23 (జనంసాక్షి) :** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కింద కరీంనగర్ నగరంలోని 2వ డివిజన్ తీగలగుట్టపల్లిలోని బస్తీ దావాఖానాలో కౌమార బాలికల హెల్త్ క్లీనింగ్ క్యాంపును నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ ఆరోగ్య శిబిరంలో కిశోర బాలికలకు అవసరమైన హెచ్‌బి, ఎనీమియా, హైట్, వెయిట్, సీబీపీ తదితర వైద్య పరీక్షలు



నిర్వహించడంతో పాటు అవసరమైన క్యాన్సర్ నివారణ ఇంజెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... బాలికల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న విద్యా అవకాశాలను తీగలగుట్టపల్లి ప్రాంతానికి చెందిన కౌమార దశ పిల్లలు వినియోగించుకోవడం విశేషంగా నిలిచింది అన్నారు. బాలికల ఆరోగ్యం, విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ స్వరూపారాణి, సీఓ సునీత, ఆర్ పి లు, డివిజన్ ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- ప్రజా ప్రభుత్వ లక్ష్యాలపై క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 23 (జనం సాక్షి);**
ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, సమన్వయంతో ఈ మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలపై మహిళా, శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, మెప్మా శాఖల అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా వారోత్సవాల సందర్భంగా రోజూ వారీగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మే 25 వ తేదీన పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా



పోషకాహార వంటకాల ప్రదర్శన ఏర్పాటు చేసి, సే నో టూ జంక్ ఫుడ్ పై అవగాహన, వంటల పోటీలతో పాటు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డులలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించాలని అన్నారు.మే 26 వ తేదీన బాల్య వివాహాల నిర్మూలన తెలంగాణ లక్ష్యంగా బాల్య వివాహం - బతుకు ఆగం పేరుతో బాల్య వివాహాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పోస్టర్లు, పాంప్లెట్లు, గోడలపై చిత్రలేఖనం, తదితర ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే గ్రామాలను గుర్తించి, మత పెద్దలు, కళ్యాణ మండపాల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి,1098, 181 సేవలపై విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులకు సూచించారు.అలాగే నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారికి పాస్ బుక్ లు అందజేసి, సన్మానం చేయాలని ఆదేశించారు.మే 27వ తేదీన మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు, షీ టీమ్స్ సమన్వయం, కార్యాలయాల్లో నిబంధనల అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళా సంఘాల సభ్యులకు లోన్ మేళా నిర్వహించాలని అన్నారు.మే 29 వ తేదీన జిల్లాలో నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, వీఓ భవనాలు, మెప్మా ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో క్యాంటీన్ ప్రారంభించాలని సూచించారు.ఈ నెల 30వ తారీఖున అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో అంగన్వాడి బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలకు పంపించడానికి విద్యారంభ్ సర్టిఫికెట్లు అందజేయాలని అలాగే సూచించారు. అలాగే కొత్తగా అంగన్వాడీ కేంద్రాలకు కొత్త పిల్లల్ని చేర్చుకోవడం, పిల్లల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే జిల్లా స్థాయిలో జిల్లా సమాఖ్య సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఇట్టి సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ పాల్గొన్నారు.

# హెచ్ఐఎల్‌టీపీపై విధి విధానాల ప్రకటన

- హిల్ట్ పాలసీపై అధికారికంగా విధివిధానాలను ఆన్‌లైన్‌లో విడుదల చేసిన పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎం.డి శశాంక



**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని పాత పరిశ్రమల భూములను మల్టీ-యూజ్ జోన్లుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హెచ్ఐఎల్‌టీపీ) విధివిధానాలను అధికారికంగా ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. శనివారం సెక్రటేరియట్ లో మంత్రి శ్రీధర్ బాబు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి లాంఛనంగా ఆన్లైన్ లో ఈమేరకు పాలసీ విధి విధానాలను విడుదల చేశారు. ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న సుమారు 9,292 ఎకరాల పరిశ్రమల భూమి మార్పిడి లక్ష్యంగా ఈ పాలసీని రూపొందించారు. భవిష్యత్తులో పరిశ్రమలకు సంబంధించిన ఈ భూములను నివాస ప్రాజెక్టులు, ఐటీ పార్కులు, వాణిజ్య సముదాయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు ఏర్పాటు చేసేందుకు వెసులుబాటు కలుగుతుంది. శనివారం మంత్రి శ్రీధర్ బాబు, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీజీఐఐసీ ఎండీ శశాంకలు ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న పరిశ్రమల యజమానులతో సమావేశమయ్యారు. హెచ్ఐఎల్‌టీపీ విధి విధానాల అమలు విషయంలో వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి విధివిధానాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే సలహాల కోసం టోల్ ఫ్రీ నంబర్‌ను సైతం ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# ఏపీకి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

- రాహుల్ ప్రధాని అయితేనే ఏపీకి లబ్ధి
- రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలో బీజేపీ
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**హైదరాబాద్, మే 24 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే ఏపీకి ప్రత్యేక హోదా వస్తుందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసమైనా రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని ఏపీ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆలోచన చేయాలని.. ఓటు ఎవరికో వేసి దేవుడిని ఏదో అడిగితే ఎవరూ ఏం చేయలేరని అన్నారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీకి ప్రత్యేక హోదా సహా పలు అంశాలపై స్పందించారు. 'భక్తి అంటే నాది.. నేను రియల్ ఎస్టేట్‌లో సంపాదించిన డబ్బులతో సీతారాముల కల్యాణం చేస్తాను. తెలంగాణలో ఒక్క బీజేపీ నేత అయినా నాలాగా చేస్తారా?. రాములవారి కల్యాణం చేసి నేనెప్పుడైనా ఓట్లు అడిగానా? ఛత్రపతి శివాజీకి లేని మతం మీకెందుకు?. శివాజీ దగ్గర ముస్లింలు మంత్రులుగా పనిచేశారు. బీజేపీ నేతలు చదువుకోవాలి. ఆ పార్టీ వాళ్లు మాట్లాడితే హిందువులు అంటారు. రాజ్యాంగాన్ని తీసేసే కుట్ర బీజేపీ చేస్తోంది. రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ పాటుపడు తున్నారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. దేశ ప్రజలకు కవచం లాంటిది రాజ్యాంగం. కవచకుండలాలు ఉన్నంతకాలం కర్ణుడిని ఎవరూ చంపలేకపోయారు. అవి దానం చేశాక కర్ణుడి ప్రాణాలు పోయాయి. ఎన్నికల కమిషన్ ద్వారా ఓటు చోరీ చేసి కమలం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఓట్లను దొంగిలించి ఎంపీ సీట్లు గెలిచింది. దేవుడి పేరుతో, మతం పేరుతో, దొంగ ఓట్లతో ఆ పార్టీ గెలుస్తోంది. దేశ ప్రజలు ఇప్పటికే ప్రమాదంలో ఉన్నారు. రాజ్యాంగాన్ని తీసేస్తే మరింత ప్రమాదంలో పడతారు. దేశం 67 ఏళ్ల పాలనలో రూ.54 లక్షల కోట్ల అప్పు చేస్తే.. బీజేపీ అధికారంలోకి వచ్చాక రూ.1,047 లక్షల కోట్ల అప్పులు చేసింది. రాహుల్ కుటుంబం అధికారం కోసం ఏనాడూ తాపత్రయపడలేదు. ఆయనది ఆస్తులు, ప్రాణత్యాగం చేసిన కుటుంబం. ప్రధాని పదవిని రాహుల్ త్యాగం చేశారు. అధికారం చేపట్టిన తర్వాత మోదీ చేసిన మంచి ఒక్కటి చెప్పండి' అని మండిపడ్డారు.

# సెంట్రింగ్ కార్మికుల సమ్మెకు మద్దతు

- వారి సమస్యలు పరిష్కరించాలి
- తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, మే23 (జనంసాక్షి) :** సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. సెంట్రింగ్ కార్మికులకు తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. శనివారం ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ గుత్తేదారుల అసోసియేషన్ మహాధర్నాకు కవిత మద్దతు ప్రకటించారు. ఈ ధర్నాకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జనసేన రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్ మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రెండు రోజుల్లో సెంట్రింగ్ కార్మికుల నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించాలని కవిత డిమాండ్ చేశారు. వారి సమస్యలు పరిష్కరించకపోతే రెండు రోజుల తర్వాత తానే స్వయంగా ధర్నాలో కూర్చుంటానని స్పష్టం చేశారు. సెంట్రింగ్ కార్మికుల డిమాండ్లు గొంతెమ్మ కోరికలు కావని.. న్యాయమైనవేనని చెప్పుకొచ్చారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని మాటిచ్చారు. రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే కచ్చితంగా విద్య, వైద్యం అందిస్తామని కవిత స్పష్టం చేశారు.

# మాసాబ్ ట్యాంక్‌లో దారుణ ఘటన

- న్యాయవాదిని కారుతో ఢీకొట్టి చంపిన దుండుగులు
- కారు నంబర్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు



**హైదరాబాద్, మే 23 (జనంసాక్షి) :** హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ ప్రాంతంలో న్యాయవాది ఖాజా మొహియుద్దీన్‌పై ప్రత్యర్థులు దాడికి తెగబడ్డారు. శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వచ్చిన న్యాయవాదిని దుండగులు కారుతో బలంగా ఢీకొట్టారు. పక్కా ప్లాన్‌తో న్యాయవాది కోసం వేచి చూస్తున్న దుండగులు.. ఖాజా మొహియుద్దీన్ బయటకు వచ్చిన వెంటనే అత్యంత వేగంగా వచ్చి ఢీకొట్టి పరారయ్యారు. కారు ఢీకొట్టిన వెంటనే న్యాయవాది గాల్లోకి ఎగిరి కిందపడ్డారు. దీంతో ఆయనకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే గమనించిన కుటుంబసభ్యులు.. మొహియుద్దీన్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ఆయన అప్పటికే మృతి చెందారు. న్యాయవాదిపై హత్యాయత్నం దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. న్యాయవాదిపై దాడి సమాచారం తెలుసుకున్న తోటి న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాజా మొహియుద్దీన్‌ను కారుతో ఢీకొట్టిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇది న్యాయవ్యవస్థపైనే దాడి అని వారు అభివర్ణించారు. ఈ ఘటనపై నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. న్యాయవాదిపై దాడికి గల కారణాలు, ఆయనపై ఎవరు దాడి చేశారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కారు నంబర్ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఇకపోతే మాసబ్ ట్యాంక్ వద్ద కారు ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ కన్నుమూశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ న్యాయవాది తుదిశ్వాస విడిచారు. న్యాయవాది తన కారు వద్దకు వచ్చి వెనక సీట్లో బ్యాగు పెట్టి.. డ్రైవింగ్ సీట్‌లో కూర్చోబోతున్న సమయంలో ఒక్కసారిగా దుండగులు కారుతో అతి వేగంగా దూసుకొచ్చి బలంగా ఢీకొట్టారు. క్షణాల్లోనే ఈ ఘటన చోటు చేసుకుంది. న్యాయవాదికి తీవ్రమైన గాయాలవడంతో వెంటనే కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే న్యాయవాది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. చివరకు చికిత్స పొందుతూ మొయినుద్దీన్ ప్రాణాలు కోల్పోయారు. సీసీటీవీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు.. కారు నంబర్ ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

## రైతుల అగచాట్లు పట్టని ప్రభుత్వం: వేముల

**నిజామాబాద్, మే 23 (జనంసాక్షి) :** పంట కొనుగోలులో దారుణంగా విఫలమైన ప్రభుత్వం అన్నదాతల ఆత్మహత్యలపై తప్పుడు లెక్కలు చెప్తున్నదని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి మండిపడ్డారు. ధాన్యం ఎక్కడా సక్రమంగా కొనగడం లేదన్నారు. నిజామాబాద్‌కు వస్తే రైతులు పడుతున్న అగచాట్లను చూపిస్తానని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో చనిపోయిన రైతులు పది మందిపైనే ఉన్నారని, కానీ ఒక్కరూ చనిపోలేదని మంత్రి అనడం సిగ్గుచేటని నిప్పులు చెరిగారు. 'పంటలు కొనక పోవడంతో గగ్గోలు పెడుతూ రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు కూడా రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతులు ప్రాణాలు కోల్పోయినా నిస్సిగ్గుగా అబద్దాలు చెప్తున్నారని విరుచుకుపడ్డారు. అవసరమైతే ప్రభుత్వానికి రైతుల మరణాల వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. మండుటెండల్లో రైతులు పంటలు అమ్ము కొనేందుకు పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాల్లోవివరాలు సేకరించాకనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని స్పష్టంచేశారు. పంట కొనుగోలు సంక్షోభం, అన్నదాతలు ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులను తెలుసుకుని మాట్లాడాలన్నారు. పంట కొనుగోలు సంక్షోభంపై చర్చించాలని, చర్యలకు ఆదేశించాలని అన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై రైతుల ధర్నా

- శాంతియుత ధర్నా చేస్తున్నా అరెస్ట్ చేస్తే ఎలా?
- ప్రభుత్వంపై మండిపడ్డ గజ్వేల్ బీఆర్ఎస్ నేత వంటేరు



**మెదక్, మే23 (జనంసాక్షి) :** రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తే పోలీసులు బలవంతంగా అరెస్టు చేస్తున్నారని గజ్వేల్ బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి వంటేరు ప్రతాపరెడ్డి ఆరోపించారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామ శివారులో 44వ జాతీయ రహదారిపై ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ధర్నా నిర్వహించారు. వారికి మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు నిరసన తెలిపే హక్కు లేదా అని ప్రశ్నించారు. పోలీసులు దౌర్జన్యంగా రైతులను అరెస్టు చేసి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు లేకపోవడంతో పాటు గన్నీ బస్తాలు, లారీలు లేకపోవడంతో వడ్లు కల్లాల్లోనే ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రైతుల ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు రైతుల ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు దౌర్జన్యంగా ధర్నా చేయకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఫ్యూచర్ సిటీ కాంగ్రెస్ నేతల అవినీతి సౌధాలు

- ఎర్రోళ్ల శ్రీనివాస్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఫ్యూచర్ సిటీ పేరు మీద కాంగ్రెస్ నేతలు తమ అవినీతి సౌధాలను పటిష్టం చేసుకునే ప్రయత్నంలో ఉన్నారని మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. హరీశ్‌రావు వ్యాఖ్యలు దానికి గండికొడుతున్నాయన్న భయంతో ఉలిక్కి పడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఫార్మాసిటీ ఏర్పాటుకు సమీకరించిన భూములను అధికారం అప్పగిస్తే రద్దు చేసి రైతులకు అప్పగిస్తామని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. అధికారం చేతికి చిక్కాక ఫ్యూచర్ సిటీ పేరుతో ఫార్మా భూములను కొల్లగొట్టే ప్రయత్నాల్లో పడ్డారని అన్నారు. కాంగ్రెస్ నేతల దోపిడి కోసమే ఫ్యూచర్ సిటీ అని విమర్శించారు. ఫార్మా సిటీ కోసం సమీకరించిన భూములు ఫ్యూచర్ సిటీ ఏర్పాటు కోసం వాడుకోవడం చెల్లదు గనక హరీష్ రావు గారు దానిని రద్దు చేస్తాం అని ప్రకటించారని తెలిపారు. అధికారం పోతే మళ్లీ రాదు అని అడ్డికి పావుశేరు కింద అడ్డగోలుగా తెలంగాణను అమ్ముకుంటున్నారు .. అందిన కాడికి దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఫార్మా సిటీ ఏర్పాటు కోసం తీసుకున్న భూములు ఇతర అవసరాల నిమిత్తం వాడుకోవద్దు అన్న ప్రాథమిక సూత్రం తెలియని పొంగులేటి ఈ రాష్ట్ర మంత్రి కావడం దౌర్భాగ్యమని ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అనుమతులు లేకుండా మైనింగ్ చేసి అడ్డగోలుగా దోచిన చరిత్ర పొంగులేటిది .. అసైన్డ్ భూములను కబ్జా చేసిన చరిత్ర పొంగులేటిది అని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో గురించి మంత్రి పొంగులేటి మాట్లాడటం హాస్యాస్పదం అని విమర్శించారు. హైదరాబాద్ మెట్రోను నిలబెట్టింది బీఆర్ఎస్ .. నిండా ముంచి అప్పులు తెలంగాణ మీద రుద్దింది కాంగ్రెస్ అని అన్నారు. ఆలూ లేదు చూలు లేదు .. కొడుకు పేరు సోమలింగం అని ఫ్యూచర్ లేని సిటీకి మెట్రో రైలు అని కాంగ్రెస్ ఊదరగొడుతుందని విమర్శించారు. రాఘవ కన్ స్ట్రక్షన్ నాది కాదు .. నాకు సంబంధం లేదు అన్న పొంగులేటికి వేల కోట్ల కాంట్రాక్టులు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్రాన్ని కేకు ముక్కల్లా కోసి పంచుకుంటున్నారని ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. మూసీని బాగుచేస్తాం, లగచర్లలో ఇండస్ట్రీ పెడతాం అని చెప్పడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని విమర్శించారు. కాంగ్రెస్ కు మళ్లీ అధికారం దక్కుతుందని పొంగులేటి పగటి కలలు కంటున్నాడని అన్నారు. కాంగ్రెస్ కు ఇదే ఆఖరి అవకాశం అని తెలిసే దోపిడీకి తెగబడ్డారని అన్నారు.

# ట్విశాశర్మ మృతిలో వీడని మిస్టరీ

- ఆత్మహత్యకు ముందు సెలూన్‌ను సందర్శించినట్లు గుర్తింపు

**ముంబై, మే23 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన మాజీ మిస్ పుణె, ఎంబీఏ గ్రాడ్యుయేట్ ట్విషా శర్మ మృతి కేసుకు సంబంధించి పలు కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆమె ఇంట్లో ఉరివేసుకుని కనిపించడానికి కొన్ని గంటల ముందే ఓ సెలూన్ షాప్‌ను సందర్శించింది. సంబంధిత సీసీటీవీ ఫుటేజీ బయటకు వచ్చింది. సుమారు 3 గంటలసేపు సెలూన్‌లో ఉన్న ట్విషా.. హెడ్ మసాజ్, పెడిక్యూర్ చేయించుకున్నట్టు కనిపిస్తోంది. ట్విషా.. మే 12న మధ్యాహ్నం 3:12 గంటల ప్రాంతంలో సెలూన్‌లోకి వెళ్లి, సాయంత్రం 6:15 గంటలకు బయటకు వెళ్లారని సెలూన్ షాప్ యజమాని కిరణ్ పారిహర్ తెలిపారు. ఆ తర్వాతి రోజు ట్విషా అత్త గిరిబాలా సింగ్ ఆమె వివరాలపై పదే పదే ఆరా తీశారన్నారు. 'ట్విషా శర్మ.. మా సెలూన్‌కు తరచుగా వస్తుంటారు. గతంలోనూ ఆమె నాలుగైదుసార్లు వచ్చారు. అయితే.. ఈసారి సుమారు 9 నెలల విరామం తర్వాత వచ్చారు. మరుసటి రోజు ఉదయం గిరిబాల సింగ్.. ట్విషా సెలూన్‌కు వచ్చినప్పటి సీసీటీవీ ఫుటేజీ కావాలని ఫోన్ చేశారు' అని కిరణ్ చెప్పారు.



# ప్రధాని మోడీతో రామ్మోహన్ కుటుంబం భేటీ

## జీవితాంతం గుర్తుండి పోయే మధుర క్షణం అంటూ పోస్ట్

**న్యూఢిల్లీ, మే24 (జనంసాక్షి) :** కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం కుటుంబంతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తల్లి ప్రధాన మంత్రికి మొక్కను బహుకరించారు. కుటుంబంతో కలిసి ప్రధాని మోదీని కలవటంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో.. 'ఈ రోజు మా కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే ఓ భావోద్వేగ క్షణం. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కుటుంబ సమేతంగా కలిసే అదృష్టం కలగడం ఎంతో ఆనందంగా, గర్వంగా భావిస్తున్నాను'.. ఆయన అసాధారణ వ్యక్తిత్వం, ఆప్యాయత మా కుటుంబంలోని మూడు తరాలను ఒకేలా ఆకట్టుకుంది. ప్రజల హృదయాల్లో ఆయన ఎందుకు అపారమైన ఆదరణ పొందారో ఆ క్షణంలో మరింత స్పష్టంగా తెలిసింది. ప్రత్యేకంగా.. 'ఏక్ పేడ్ మా కే నామ్' అనే మహత్తర ఆలోచనకు ప్రేరణగా నా తల్లి ప్రధానమంత్రికి మొక్కను బహుకరించడం మా కుటుంబానికి ఎంతో మధురమైన, గర్వకారణమైన క్షణంగా నిలిచిపోతుంది. ఆయన చూపిన ప్రేమ, ఆప్యాయత, ఆశీస్సులకు మేమెప్పటికీ కృతజ్ఞులమే. మాతో గడిపిన అమూల్యమైన సమయానికి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు' అని అన్నారు.

# బెంగుళూరులో కాక్రోచ్ జనతా పార్టీ

- నేడు మానవహారం అంటూ వెలసిన పోస్టర్లు
- అలాంటిదేమీ లేదంటూ పోలీసుల కొట్టివేత

**బెంగళూరు, మే23 (జనంసాక్షి) :** సోషల్ మీడియాలో సంచలనం సృష్టించిన 'బొద్దింకల జనతా పార్టీ' పేరుతో మే 24న బెంగళూరులో మానవహారం నిర్వహించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'బొద్దింకల జనతా పార్టీ కర్ణాటక' పేరుతో విడుదలైన పోస్టర్‌లో టౌన్ హాల్ సమీపంలో శాంతియుత మానవహారం చేపడతామని పేర్కొన్నారు. 'బొద్దింకల శక్తి ఆన్‌లైన్‌లోనే కాదు, వీధుల్లో కూడా ఉంది' అని పోస్టర్‌లో పేర్కొనడం చర్చనీయాంశమైంది. అయితే ఈ కార్యక్రమానికి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని బెంగళూరు పోలీసులు స్పష్టం చేశారు. మానవహారం నిర్వహించేందుకు ఏ వ్యక్తి, సంస్థ లేదా రాజకీయ పార్టీ నుంచి ఇప్పటివరకు దరఖాస్తు రాలేదని తెలిపారు. టౌన్ హాల్ పరిసరాల్లో అనుమతి లేకుండా గుమికూడవద్దని, సోషల్ మీడియాలో ఈ కార్యక్రమానికి సంబంధించిన సందేశాలను షేర్ చేయవద్దని హెచ్చరించారు. నిరుద్యోగ యువతను బొద్దింకలతో పోలుస్తూ ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలపై వ్యంగ్యంగా స్పందిస్తూ 'బొద్దింకల జనతా పార్టీ' పేరుతో సోషల్ మీడియాలో ప్రచారం ప్రారంభమైంది. ఈ పేరుతో ప్రారంభమైన ఎక్స్ ఖాతా కొద్ది రోజుల్లోనే వైరల్‌గా మారింది. అనంతరం ఆ ఖాతా నిలిపివేయబడినప్పటికీ, ఇన్‌స్టాగ్రామ్‌లో సీజేపీకి భారీ స్థాయిలో ఆదరణ లభించింది. కొద్ది రోజుల్లోనే సీజేపీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా 1.85 కోట్ల ఫాలోవర్లను సంపాదించి, ప్రధాన రాజకీయ పార్టీల అధికారిక పేజీలను అధిగమించింది. పుణెకు చెందిన అభిజీత్ దీప్కే అనే యువకుడు ఈ ఖాతాను ప్రారంభించారు. ఖాతా నిలిపివేసిన తరువాత తనకు ప్రాణహాని బెదిరింపులు వస్తున్నాయని ఆయన తెలిపారు.

# కుమారుడు ట్రంప్ జూనియర్ వివాహం

## ప్రస్తుత పరిస్థితుల్లో హాజరు కాలేనన్న ట్రంప్



**వాషింగ్టన్, మే23 (జనంసాక్షి) :** ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగనున్న తన పెద్ద కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ వివాహానికి తాను హాజరుకాక పోవచ్చని పేర్కొన్నారు. ఆ వేడుకకు హాజరైనా.. హాజరుకాకపోయినా తప్పుడు వార్తలతో తనను చంపేస్తారని చమత్కరించారు. అందుకే వివాహానికి హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని.. అయితే ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, భద్రతాపరమైన ఆందోళనల నేపథ్యంలో అది కష్టంగా మారే అవకాశం ఉందని తెలిపారు. 48 ఏళ్ల డొనాల్డ్ ట్రంప్ జూనియర్ ఈ వారాంతంలో తన ప్రియురాలు బెట్టినా ఆండర్సన్‌ను వివాహం చేసుకోనున్నారు. ఈ వేడుక బహమాస్‌లో జరగనుంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ వివాహానికి సన్నిహితులను మాత్రమే ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ట్రంప్ జూనియర్ 2005లో వెనెసాను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత వీరి మధ్య విభేదాలు రావడంతో 13 ఏళ్ల తమ వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతూ 2018లో విడాకులు తీసుకున్నారు. వీరికి ఐదుగురు సంతానం. 2020లో ట్రంప్ జూనియర్‌కు ఫాక్స్‌న్యూస్ మాజీ హోస్ట్ కింబర్లీతో నిశ్చితార్థం జరగ్గా.. తర్వాత దానిని రద్దు చేసుకున్నారు. అనంతరం మోడల్, సామాజికవేత్త అయిన బెట్టినా ఆండర్సన్‌తో ట్రంప్ జూనియర్ గతేడాది ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370